Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No.14 | సంచిక : 148 Issue No.148 | బుధవారం Wednesday | అక్టోబరు 22, 2025 22 October 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 18 Pages 18 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

భీమవరం డి.ఎస్.పి జయసూర్య వ్యవహార శైలిపై

## పవన్ సీరియస్

» భీమవరం ఎస్పీతో చర్చించిన ఉప ముఖ్యమంత్రి



ప్రజాభూమి ప్రధాన ప్రతినిధి అమరావతి : పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిఎస్పి జయ సూర్య వ్యవహారాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. జయసూర్య వ్యవహార శైలిపై పవన్ కళ్యాణ్ కు పలు ఫిర్యాదులు అందాయి. భీమవరం డిఎస్పి పరిధిలో పేకాట శిబిరాలు పెరిగిపోయాయని, సివిల్ వివాదాల్లో జయ సూర్య ఎక్కువగా జోక్యం చేసుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చాయి.

2 - పేజీలో..

# నేరగాళ్లు రూటు మార్చారు




» పోలీసులు సఫరెటుగా ఆలోచించాలి » సోషియల్ మీడియా నియంత్రణ చేయాలి » లేదంటే అతి పెద్ద ప్రమాదం తప్పదు » వ్యక్తిత్వ హణనానికి కూడా వెనుకాడటం లేదు » పోలీస్ కు ఇదొక సవాల్ లాంటింది » రాజకీయ నేరగాళ్లు అధికమవుతున్నారు » కట్టడి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి » శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యం » పెట్టుబడులకు రక్షణ ఉందన్న నమ్మకంతోనే గూగుల్ వచ్చింది » పోలీసుల గౌరవం పెంచుతాం...వారి కుటుంబాల సంక్షేమం భాధ్యత మాదే » పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రధానప్రతినిధి,అమరావతి : శాంతిభద్రతలు ఉంటేనే అభివృద్ధి సాధ్యం. అప్పుడే సంక్షేమం అందరికీ అందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు .పోలీస్ అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ గ్రౌండ్ లో నిర్వహించిన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రతా దళాల గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ...

"సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం, నేరాలు పోలీసులకు అతి పెద్ద ఛాలెంజ్. ఇష్టానుసారంగా పోస్టులు పెట్టి.. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో పెట్టే అసభ్యకర పోస్టుల విషయంలో చాలా మంది కుమిలిపోతున్నారు.

2 లో..

సంక్షోభ సమయాల్లోనూ

## భారత్ స్థిరంగా ఉంది

ప్రధాని మోడీ



ప్రజాభూమి ప్రతినిధి, న్యూఢిల్లీ : దీపావళి సందర్భంగా ప్రధాని మోడీ మంగళవారం దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. ఈ దీపావళి తనకెంతో ప్రత్యేకమైనదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖలో భారతీయులు స్వదేశీని స్వీకరించాలని, దేశం పట్ల పౌరులు తమ విధులను నిర్వర్తించమని కోరారు. మనం అన్ని భాషలను గౌరవిద్దాం. పరిశుభ్రతను కాపాడుకుందాం. మన ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇద్దాం. మనం తీసుకునే ఆహారంలో వంట నూనె వాడాకాన్ని 10 శాతం తగ్గిద్దాం. యోగాను ఆదరిద్దాం ఈ ప్రయత్నాలన్నీ మనల్ని వికసిత్ భారత్‌వైపు నడిపిస్తాయి. అని ఆయన లేఖలో రాసుకొచ్చారు. జిఎస్‌టి తగ్గిస్తూ తమ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. నవరాత్రి మొదటి రోజున జిఎస్‌టి తగ్గింపు అమల్లోకి వచ్చింది.

2 - పేజీలో..


మహిళాభ్యుదయానికే

## పెద్దపీట..

మహిళలు రాణిస్తేనే మనుగడ...

- ఏ అవకాశాన్ని వదులుకోవద్దు..
- డ్వాక్రా, మెప్మా ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించాలి
- ఉత్పత్తుల వారీగా రాష్ట్రంలో క్లస్టర్లు ఏర్పాటు చేయండి
- స్టార్‌బక్స్ తరహాలో అరకు, మిల్లెట్ ఔట్‌లెట్లు
- డ్వాక్రా, మెప్మా విభాగాలను ఒకే గొడుగు కింద తెచ్చే అంశాన్ని పరిశీలించండి
- సెర్ప్-మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- మెప్మా-మన మిత్ర యాప్ ప్రారంభించిన సీఎం

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్ని రంగాల్లో అవకాశాలు ఉంటే..



- ఎస్.కోట, సీతంపేట, భీమవరం, పీలేరు...ఇతర చోట్ల
- గడిచిన ఆర్థిక సంవత్సరంలో కిడ్నీ రోగుల ఉచిత డయాలసిస్‌కు పెట్టిన ఖర్చు రూ. 164 కోట్లు
- మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

రాష్ట్రంలో కొత్తగా

## 7 డయాలసిస్ కేంద్రాలు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : కిడ్నీ రోగులకు ఉపశమనం కలిగించేలా రాష్ట్రంలో అదనంగా 7 కొత్త డయాలసిస్ (రక్త శుద్ధి) కేంద్రాలను ఏర్పాటుచేయనున్నట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మేరకు మంగళవారంనాడు జారీ చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. విజయనగరం జిల్లా ఎస్.కోట, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం, చిత్తూరు జిల్లా పీలేరు ఏరియా ఆసుపత్రుల్లో, పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట, ఎస్పీఎస్ఆర్ జిల్లా వెంకటగిరి, బాపట్ల జిల్లా అద్దంకి, నంద్యాల జిల్లా సున్నిపెంట సీహెచ్‌సీ అనువత్రుల్లో ఈ డయాలసిస్ కేంద్రాలు కొత్తగా రానున్నాయని చెప్పారు.

- మిగతా 2లో..

## తాడిపత్రి ఏఎస్పీపై జేసీ ఫైర్..

» యూపీకి తిప్పి పంపిస్తానంటూ తీవ్ర వ్యాఖ్యలు » తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్‌పై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు » ఏఎస్పీకి చదువు తప్ప బుద్ధి, జ్ఞానం లేవని వివాదాస్పద వ్యాఖ్య » ఘర్షణలు జరిగితే ఏఎస్పీ భయపడి పారిపోతారని ఎద్దేవా



తాడిపత్రి ప్రజా భూమి ప్రతినిధి : స్థానిక ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఎస్పీకి చదువు మాత్రమే ఉందని, బుద్ధి, జ్ఞానం ఏమాత్రం లేవని సంచలన వ్యాఖ్యలు చేశారు. పదివేల మందితో సంతకాలు సేకరించి ఆయన్ను తిరిగి ఉత్తరప్రదేశ్‌కు పంపిం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా వారికి నివాళులర్పించిన అనంతరం జేసీ ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రోహిత్ కుమార్ తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

## అల్పపీడనం నేటి నుండి 3 రోజులు వానలు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : నైరుతి రుతుపవనాలు వెళ్లినప్పటికీ ఈశాన్య రుతుపవనాల రాకతో దేశవ్యాప్తంగా వానలు కురుస్తున్నాయి. వీటికితోడు ఆగ్నేయ బంగాళాఖాతం లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నేడు అల్పపీడనంగా మారనుంది. దీని కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో వానలు దంచికొడుతున్నాయి.

- మిగతా 2లో..

# నాయుడుపేట - కోట రోడ్డుని బాగు చేసి పుణ్యం కట్టుకోండి సారూ..

అమ్మోవాన..!.. ఆ రోడ్డు ప్రయాణం నరకం

- ఆదమరిచి ఆ రోడ్డు పై ప్రయాణిస్తే ..ఇక అంతే సంగతి
- ప్రభుత్వాలు మారిన రోడ్డు దుస్థితి మారదే..
- కూటమి ప్రభుత్వంలో కూడ కోట-నాయుడుపేట రోడ్డు బాగుపడేనా!
- వర్షం వచ్చిందంటే చాలు రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలు
- రోడ్లు బురద మయం వాహనదారులే కాదు నడిచివెళ్లే వారికి సైతం ఇబ్బందే
- సియం చంద్రబాబు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ చొరవ చూపాలి- నాయుడుపేట -కోట రోడ్డు బాగుచేసి పుణ్యం కట్టుకోండి



ఆ రహదారిని ఆనుకొని సూళ్లూరుపేట, గుడూరు నియోజకవర్గాల సంబంధించిన పదుల సంఖ్యలో గ్రామాలు ఉన్నాయి. కానీ వర్షం వచ్చిందంటే చాలు రహదారిపై ఏర్పడిన పెద్దపెద్ద గుంతలతో వాహనదారులే కాదు నడిచివెళ్లే వారికి సైతం ఇబ్బందే. అలాని ఇదేదో మారుమూల పల్లె అనుకుంటే పొరపాటే. నాయుడుపేట నుండి కోట పట్టణంకు వెళ్లే రహదారే.. వానొస్తుం దంటే చాలు అక్కడి ప్రజలు అమ్మో వాన అంటూ రాకపోకలకు పడుతున్న ఇక్కట్లపై "ప్రజాభూమి" కథనం

(ప్రసన్న ,ప్రజాభూమిప్రతినిధి నాయుడుపేటరూరల్ )

తిరుపతి జిల్లాలో అభివృద్ధి చెందుతూ వ్యాపార కేంద్రాలకు నిలయమైన నాయుడుపేట - కోట వయా విద్యానగర్ మీదుగా పోతున్న రహదారితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత ఏడాది కాలంగా పరిస్థితి మరింత విషమించిందని ప్రజలు వాపోతున్నారు.వర్షాకాలం వచ్చిందంటే రహదారిపై ఏర్పడిన పెద్ద గుంతల్లో నీరు చేరి చిన్నపాటి కాలువలను తలపిస్తున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ కోట-నాయుడుపేట రహదారిని ఆనుకొని రెండు నియోజకవర్గాలకు చెందిన పదుల సంఖ్యలో గ్రామాలు ఉన్నాయి రోడ్డును ప్రజలు ఎక్కువగా వినియోగి స్తుండడం

2 - పేజీలో..

ప్రజాభూమి

బుధవారం, అక్టోబర్ 22, 2025



# సంపాదకీయం

## గూగుల్ లాంటి సంస్థలను స్వాగతించాల్సిందే !




హైదరాబాద్ అభివృద్ధి, సైబరాబాద్ సృష్టి ఈ రెండు ఇవాళ తెలంగాణ గతినే మార్చాయి. ఐటి అభివృద్ధితో హైదరాబాద్ ముఖచిత్రమే మారిపోయింది. రియల్ రంగంలో కొత్త పోకడలు వచ్చాయి. ఉమ్మడి ఎపిలో చంద్రబాబు పాలన ఎలా ఉన్నా, ఆయన ఏం చేసాడనే విమర్శలకు పోకుండా పరిశీలిస్తే... ఐటిని విస్తరించ డం కోసం తీసుకున్న నిర్ణయాలు ఇవాళ హైదరాబాద్‌ను అగ్రభాగాన నిలబెట్టాయి. హైటెక్ సిటీ రాకతో సైబరాబాద్ అనూహ్యంగా విస్తరించడం, అనేక దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటు కావడంతో లక్షల్లో ఉద్యోగాలు వచ్చాయి. ప్రత్యక్షంగా, పరోక్షంగా మరికొన్ని లక్షల మంది హైదరాబాద్‌లో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడి 70శాతం ఆదాయంతోనే తెలంగాణ మనగులుగుతందనడంలో సందేహం లేదు. రియల్ ఎస్టేట్ అనూహ్యంగా విస్తరించింది. ఇది కాదనలేని సత్యం. ఇప్పుడు అమరావతి నిర్మాణం, విశాఖను ఐటి హబ్‌గా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. ఎందుకంటే విడివడ్డ తెలుగు రాష్ట్రం అభివృద్ధి చెందడం తెలుగువారికి గర్వకారణంగా చూడాలి. అమరావతి, విశాఖలు అభివృద్ధి చెందితే అక్కడి స్థానికులకు కూడా లక్షల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. దీనిని రాజకీయాలకు అతీతంగా అందరం స్వాగతించాల్సిందే. వైకాపా ఐదేళ్ల పాలనలో అమరావతినే కాదు, రాజధానిని తుంగలో తొక్కింది. మూడు రాజధానులంటూ అసలు రాజధాని లేకుండా చేశారు. ఇవాళ అదే వైకాప అమరావతిని, గూగుల్ రాకను వ్యతిరేకిస్తోంది. విశాఖలో అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ రావడం ఎంతో పురోగిమిస్తుందని, గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పారు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. రాష్టానికి పెట్టుబడు లు వస్తే చంద్రబాబుకు లేదా ఐటీ మంత్రి లోకేశ్‌కు వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉంటుందా లేదా అన్నది ముఖ్యం కాదు. ఎందుకంటే పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ ఐటిరంగ విస్తరణెలి ఇందుకు నిదర్శనం. గూగుల్ సంస్థ రాకను మెచ్చుకోవాల్సిన వైకాపా నేతలు అదేపనిగా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ గేమ్‌చేంజర్ అనే చెప్పవచ్చు. హైదరాబాద్ తో పోటీపడేలా విశాఖకు అవకాశాలు ఉన్నాయి. సంక్షేమం పేరిట ప్రభుత్వం అదేపనిగా ఉచిత పథకాలు ప్రవేశ పెట్టడం సరికాదు. ఇలాంటి సంస్థలను ప్రోత్సహించాలి. ఇలా వచ్చేవారికి తోడ్పాటును అందించాలి. చంద్రబాబుపై నమ్మకంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరిన్న సంస్థలు రావచ్చు. ఇప్పటికే టిసిఎస్ కూడా తన క్యాంపస్ ప్రారంభించడానికి అంగీకరించింది. ఇదే ఒరవడి కొనసాగితే పెట్టుబడుల వెల్లువపెరుగుతుంది. అయితే జగన్ బృందం గూగుల్ సహా అనేక కంపెనీల రాకపై విమర్శలు చేస్తున్నది. పెట్టుబడులు రావడం, అభివృద్ధి జరగడం అన్నది ఎవరైనా స్వాగతించాల్సిందే. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి సంస్థల రాక అన్నది చూడలేదు. అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్, కల్తీ మద్యం, ఊరూపేరు లేని బ్రాండ్లతో విచ్చలవిడి నకిలీ వ్యాపారం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలకు మాఫియా కారణం. దానివెనక రాజకీయ నేతలే ఉంటారు. ఇప్పుడు ఎపిలో పట్టుబడ్డ కల్తీకి రాజకీయ నేతలే అండగా ఉన్నారు. అందుకే కల్తీ సారా, కల్తీ మద్యం తాగి అడపాదడపా అనేకులు మరణిస్తూనే ఉంటారు. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్, ఆయన అనుచరులు గతంలో వారి పాలనలో కల్తీ మద్యం సరఫరా అన్నది ప్రభుత్వ పరంగానే చేశారు. జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు. మరణించిన విషయం గుర్తించాలి. ములకలచెరువులో కల్తీ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు బయటికి వచ్చేలా కఠినంగా వ్యవహరించాలి. మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంతో పాటు విపక్ష పార్టీగా వైకాపా అభివృద్ధిని కూడా స్వాగతించాలి. కానీ గూగుల్ లాంటి సంస్తల రాకను తప్పుపట్టడమో, విమర్శించడమో సరికాదు. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడాలంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలి. అనేక సంస్థలు రావాలి. గూగుల్ రావాలి, టిసిఎస్ ఇతర సంస్థలు రావాలి. ఎపిలో పెట్లుబడులు లక్ష్యంగా చేపట్టిన సిఐఐ సదస్సును విజయవంతం చేయాలి. అనేక సంస్థలు వచ్చి తమ కార్యలాపాలు సాగించేలా ప్రోత్సహించాలి. అందుకు అందరూ అభినందించాలి. అప్పడే ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి భరోసా కలుగుతుంది. అంతేకానీ వారిలో అపనమ్మకం కలిగేలా ఎవరు విమర్శలు చేసినా క్షంతవ్యం కాదు. అమెరికాలో తెలుగువారికి ఎసరు పెడుతున్న ట్రంప్ చర్యలతో ఇప్పడక్కడ అనిశ్చితి నెలకొంది. మనవారికి ఇక్కడే ఉద్యోగాలు రావాలంటే గూగుల్ తదితర సంస్థలు రావాలి. అవి పోటీపడి తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడితే మనం అమెరికా తదితరదేశాలకు వెళ్లాల్సిన ఆగత్యం ఉండదు.

# నేరగాళ్లు రూటు మార్చారు

శాంతి భద్రతలకంటే నాకు ఏదీ ముఖ్యం కాదు. ఆడబిడ్డలపై అరాచకం చేస్తే.. అదే చివరి రోజు అనిపించేలా పోలీసులు కఠినంగా ఉండాలి. ప్రజలకు పోలీసులు అండగా ఉండాలి.. ప్రభుత్వం పోలీసులకు అండగా ఉంటుంది.” అని సీఎం స్పష్టం చేశారు.

సమాజంలో అశాంతి సృష్టించి...లబ్ధి పొందడం కోసం రాజకీయ ముసుగులో కొత్త నేరగాళ్లు తయారయ్యారు . వీళ్లు అసలు క్రిమినల్స్ కంటే ప్రమాదం. మతాలు, కులాల మధ్య చిచ్చు పెడుతున్నారు. సమాజంలో అశాంతిని సృష్టించడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నారు. ఫేక్ ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు. ఇలాంటి వాటి విషయంలో పోలీసులు మరింత అలెర్ట్ గా ఉండాలి. పాస్టర్ ప్రవీణ్ మరణాన్ని మతాల మధ్య చిచ్చు రేపే ప్రయత్నం చేశారు. దీనికి రాజకీయాన్ని జోడించే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో సీసీ కెమెరాలతో వాస్తవాలు బయట పెట్టగలిగాం. జీడీ నెల్లూరు మండలంలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి వేరే వారిపై నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూశారు. సీసీ టీవీలు ఉండటంతో నేరస్తులు దొరికారు. లేదంటే జాతీయ స్థాయిలో ఈ అంశాన్ని రచ్చ చేసేవారు. కల్తీ మద్యంపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దోషులు ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోవాలని చెప్పాం. రాష్ట్రంలో ఎవరు చనిపోయినా మద్యంతోనే అని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసహనం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలపై విశ్వాసంతోనే గూగుల్ లాంటి దిగ్గజ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్ కు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.

శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడులు సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. వాటిని సంరక్షించటంలో పోలీసు శాఖ కీలకపాత్ర పోషించాలని సూచించారు. . పోలీసు సంస్మరణ దినం ఫ్లాగ్ ధరించి.. ఫ్లాగ్ ఫండ్ కు విరాళం ఇచ్చారు. పోలీసుల గౌరవం పెంచటంతో పాటు వారి కుటుంబాల సంక్షేమం చూసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఏపీ పోలీస్ అంటే ఓ బ్రాండ్ అని.. దానికి మరింత వన్నె తెచ్చేలా పని చేయాలని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసులను ఉద్దేశించి ప్రసంగించిన సీఎం ”దేశంలో శాంతిభద్రతల కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. 1959 అక్టోబర్ 21న చైనాపై వీరోచిత పోరాటంలో సీఆర్పీఎఫ్ కు చెందిన 10 మంది జవాన్లు అమరులయ్యారు. వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏటా అక్టోబర్ 21న, పోలీస్ అమర వీరుల దినాన్ని నిర్వహించు కుంటున్నాం. వారి త్యాగాలను, బలి దానాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి పొందుతున్నాం. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో 192 మంది పోలీసులు అమరులయ్యారు. వీరికి నివాళులు అర్పిస్తున్నాను. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పోలీసులు అంటే నాకెప్పుడూ గౌరవం. పోలీసులు చేసేది ఉద్యోగం కాదు..నిస్వార్థ సేవ.” అని అన్నారు.అలాగే “ ఉపాధి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. అప్పుడే కుటుంబంలో, సమాజంలో సుఖ శాంతులు ఉంటాయి. ఇవన్నీ ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్న అంశాలు. సమాజంలో అలజడి ఉంటే పెట్టుబడులు రావు. అందుకే నేను ఎప్పుడూ లా అండ్ ఆర్డర్ పై ఖచ్చితంగా ఉంటాను. తమ పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయనే నమ్మకంతో పరిశ్రమలు, కంపెనీలు వస్తాయి. అదే నమ్మకంతో విశాఖలో గూగుల్ పెట్టుబడులు పెట్టింది. విశాఖలో గూగుల్ పెడుతున్న పెట్టుబడులు దేశంలోనే అతి పెద్ద పెట్టుబడి. 15 బిలియన్ డాలర్లతో ఏఐ డేటా హబ్ విశాఖలో ఏర్పాటు చేస్తున్నారు. పెట్టుబడులు వచ్చినప్పుడే అభివృద్ధి జరుగుతుంది. అప్పుడే ఏపీ అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుంది. ఏపీ పోలీసులు అంటే ఒక బ్రాండ్. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజంను అణిచి వేయడంలో ఏపీ పోలీసులు ఎంతో పేరు తెచ్చుకున్నారు. పోలీస్ వ్యవస్థ అప్రమత్తంగా ఉండాలి. సిద్దాంతం పేరుతో, ఆధిపత్యం కోసం, డబ్బుల కోసం నేరాలు చేసే వారు ఉన్నారు. ఇలాంటి నేరాలకు అడ్డుకట్ట పడాలి. నేరాల తీరు మారుతోంది. క్రిమినల్స్ అప్ డేట్ అవుతున్నారు. వారి ఆట కట్టించాలంటే పోలీసు శాఖ కూడా అప్డేట్ అయి ఉండాలి. అందుకే సాంకేతికంగా పోలీసు శాఖను బలోపేతం చేస్తున్నాం. సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లు, ఫోన్ సిగ్నల్స్, గూగుల్ టేకవుట్... ఇలా టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో ప్రతీ 50 మీటర్లకి ఒక సీసీ కెమేరా ఏర్పాటు చేస్తున్నాం. ఇది పోలీస్ యంత్రాంగానికి మూడో కన్నులా పనిచేస్తుంది. ఎవరు ఎక్కడ ఏ తప్పు చేసినా రికార్డెడ్‌గా పట్టుకునే వీలు కలుగుతుంది. టెక్నాలజీకి అనుగుణంగా శిక్షణ, అధునాతన పోలీస్ స్టేషన్లు, ఈగల్ , శక్తి బృందాల ఏర్పాటుతో రాష్ట్ర పోలీస్ వ్యవస్థ ఆదర్శంగా నిలిచింది. డ్రోన్లతో గంజాయి పంటను గుర్తించి ధ్వంస చేస్తున్నారు. స్మగ్లింగ్‌ను అరికడుతున్నారు. అడవుల్లో డ్రోన్లు ఎగరేసి ఎర్ర చందనం దొంగలను కట్టడి చేస్తున్నారు. ఈ విషయంలో పోలీసు శాఖకు అభినందనలు. డబ్బుల కోసం రౌడీయిజం చేసే ముఠాలుగా మారుతున్న వారిని కట్టడి చేయాలి. తప్పు చేసే వారికి పోలీస్ అంటే భయం ఉండాలి. అప్పుడే నేరాలు తగ్గుతాయి.” అని ముఖ్యమంత్రి అన్నారు.

“ఆధునికీకరణలో టెక్నాలజీలో పోలీస్ శాఖ ముందుండాలి. నూతన పాలసీలు తీసుకొచ్చాం. గ్రేహౌండ్స్ ను చాలా పటిష్టంగా తయారు చేశాం. రౌడీయిజం చేయాలనుకున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తించాం. సైబర్ నేరాలకు పాల్పడాలంటే భయపడాలి. నేరాల కట్టడి విషయంలో కఠినంగా వ్యవహరించాలి. శాంతి భద్రతల విషయంలో నేను ఏనాడూ రాజీపడలేదు. అందుకే నా పై నక్సలైట్లు క్లైమోర్ మైన్లతో దాడి చేశారు. మనం చేసే పనులే శాశ్వతం. మంచి పనులు చేస్తున్న పోలీస్ శాఖను అభినందిస్తున్నా. పోలీసుల వైద్య సేవలకు 16 నెలల్లో రూ.33 కోట్లు విడుదల చేశాం. మరణించిన 171 మంది పోలీసులకు బీమా కింద రూ.23 కోట్లు అందించాం. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుకూలంగా ఉన్నాం. ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ రెండు విడతల్లో చెల్లిస్తాం. 6,100 కానిస్టేబుల్ నియామకాలను పూర్తి చేశాం. శాఖాపరమైన పదోన్నతులు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యం కావాలి. దీనికి శాంతి భద్రతలు చాలా ముఖ్యం. విపత్తులు, కరోనా లాంటి మహమ్మారి వంటివి వచ్చినా... ముందుండి ప్రజల కోసం పోలీసులు మొదటి అడుగులు వేశారు. పోలీసులు తమ విధుల కోసం కుటుంబాన్ని సుఖ సంతోషాలను త్యాగం చేస్తున్న పోలీస్ కుటుంబాలకు నమస్కారాలు.”అని ముఖ్యమంత్రి వెల్లడించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని సీఎం సందర్శించారు. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి వంగలపూడి అనిత, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నాయుడుపేట-కోట రోడ్డుని బాగు చేసి పుణ్యం కట్టుకోండి సారూ

వల్ల బాగా గుంతలు పడి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాకపోకలు జరుపడానికి నానా ఇబ్బందులు పడుతు న్నామని స్థానిక కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలాసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు ఈ విషయమై విన్నవిం చుకున్నా ఫలితం కనిపించలేదని ఆరోపిస్తున్నారు.

**ఆరంభించారు అంతలోనే వదిలేశారు**

ఈ మొత్తం రహదారిని అభివృద్ధి చేసేందుకు గతంలో 3 కోట్ల రూపాయలు మంజూరు చేసినప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదని వాపోయారు. స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవతీసుకుని పనులు ప్రారంభించారు. కానీ మధ్యలోనే వదిలేశారు. దానితో మళ్లీ కథ మొదటివచ్చింది. రోడ్డు ప్రక్కన ఉన్న గ్రామాల వద్ద సిమెంట్ రోడ్లు వేయాలి.. వీలైతే 28కిలోమీటర్లు ఉన్న కోట-నాయుడుపేట రోడ్డు ను డబుల్ సిమెంట్ రోడ్డు వేస్తే భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బంది రాదు.. కారణం లేకపోలేదు ఈ మార్గం ప్రక్కన



పల్లెలు ఉండటమే కారణం వ్యవసాయం కోసం గెజిలతో ట్రాక్టర్ లు రోడ్డు పైకీ రావడంతో తారు రోడ్లు ధ్వంసంఅవుతున్నాయి.అందువలన సిమెంట్ రోడ్లు అయితే ఎటువంటి సమస్య లు రావని ప్రజలు అంటున్నారు.లి

**ఆదమరిచి ఆ రోడ్డు పై ప్రయాణిస్తే ..ఇక అంతే సంగతి :** కోట -నాయుడుపేట మధ్య ఉన్న రోడ్డు అద్వానకరంగా మారింది. ఎక్కడికక్కడ గుంతలు పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు అతివేగంగా లేదా ఆదమరిచి వస్తే ఇక అంతే సంగతులు. పరలోకానికి ప్రయాణం చేయాల్సిందే. చీకట్లో వచ్చే ప్రయాణీకుల పరిస్థితి మరి దారుణంగా ఉంటుంది. సుమారు 40గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డుమార్గాన్నిఉపయోగిస్తున్నారు. ముఖ్యంగా విద్యానగర్, గుడలి బ్రిడ్జ్, మెట్టు గ్రామాల్లో రోడ్లు బురద మయంగా మారారు. ప్రభుత్వాలు మారిన రోడ్డు దుస్థితి మారడం లేదు. సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలు కలిసిన ఈ రోడ్డు బాగుకోసం గూడూరు, సూళ్లూరుపేట శాసన సభ్యులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. అదే విధంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు, డిప్యూటీ సియం కోనేదల పవన్ కళ్యాణ్ చొరవ చూపి వెంటనే నాయుడుపేట - కోట రోడ్డు మార్గాన్ని మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## మహిళాభ్యుదయానికే పెద్దపీట..

అన్ని రంగాలను ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు అన్ని రకాల చేయూత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సెర్ప్, మెప్మా విభాగాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసే అంశంపైనా సీఎం చర్చించారు. డ్వాక్రా, మెప్మా సంఘాలు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...”రాష్ట్రంలోని మహిళలను శక్తిని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలి. డ్వాక్రా సంఘాల ఏర్పాటు తర్వాత వాళ్లల్లో చాలా చైతన్యం వచ్చిందని.. వారిలో ఉన్న ప్రతిభ వెలికి తీసేలా అధికారులు కసరత్తు చేయాలని సూచించారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేస్తే... ప్రస్తుతం ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం సాధిస్తున్న వర్గంగా తెలుగువారు ఉన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసే రోజుల్లో చాలా మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. నిరక్షరాస్యులుగా ఉన్న మహిళల్లో చైతన్యం తెచ్చి అద్భుతాలు సృష్టించాం. ఇప్పుడు మహిళ సంఘాలు రూ.20,739కోట్లను పొదుపు చేయగలుగుతున్నారు..దీనికి రెండింతలు బ్యాంక్ లింకేజీ ద్వారా తీసుకోగలుగుతున్నారు. ఈ స్థాయిలో ఆర్థిక లావాదేవీలు చేయగలిగే సంస్థలు తక్కువ. పైగా మహిళలు తీసుకున్న బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించడంలో ముందుంటారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించడంలో డ్వాక్రా మహిళలకు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. సుమారు 99 శాతం మందికి పైగా మహిళలు తాము తీసుకున్న బ్యాంకు రుణాలను చెల్లిస్తున్నారు. కేవలం 0.02 శాతం మంది మహిళల మాత్రమే వెనక్కి తగ్గుతున్నారు. ఇంతటి పెద్ద నెట్ వర్క్ ఎక్కడా ఉండదు. దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి. ప్రస్తుతం వీళ్లు చేస్తున్న పొదుపునకు మించిన స్థాయిలో మరింతగా పొదుపు చేయించడం.. వారిని వ్యాపారులుగా.. పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం వైపు నుంచి పూర్తి సహకారం అందించాలి. ఇదే సమయంలో డ్వాక్రా, మెప్మా మహిళల్లో ఉన్న టాలెంట్ గుర్తించాలి. డ్వాక్రా సంఘాలు పొదుపు చేసే మొత్తాలను..వాళ్లు బ్యాంకులోన్ల ద్వారా తీసుకునే రుణాలను ఏ విధంగా వినియోగించుకోవచ్చు... వాటిని మరింత సద్వినియోగం ఎలా చేయవచ్చనే అంశంపై గైడ్ చేయడానికి అవసరమైతే ఫండ్ మేనేజర్‌ను ఏర్పాటు చేసుకునే అంశాన్ని కూడా పరిశీలించాలి.” అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**స్వయం సహాయక మహిళలకు గంటల్లో బ్యాంకు రుణాలు :** “స్వయం సహాయక సంఘాల మహిళలకు బ్యాంకుల్లో రుణాలు ఇచ్చే విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి. గంటల్లోనే రుణాలందిస్తామని బ్యాంకర్లు చెబుతున్నారు..ఇది అమలు అవుతుందో లేదో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించండి. తీసుకున్న రుణాలతో వ్యాపారం చేసుకునే మహిళలను ప్రోత్సహించండి. వారికి వ్యాపార అవకాశాలు మరింతగా పెరిగేలా డ్వాక్రా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా అధికారులు చొరవ తీసుకోవాలి. డ్వాక్రా ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్ రావాలి. డ్వాక్రా మహిళల్లోని టాలెంట్ గుర్తించడం... స్థానికంగా ఉండే వనరులను సద్వినియోగం చేసుకోవడం.. టెక్నాలజీని ఉపయోగించుకోవడం వంటి అంశాల ద్వారా డ్వాక్రా మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందివ్వాలని సూచించారు. పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుడ్ బిజినెస్, ఆక్వా, టూరిజం వంటి రంగాల్లో మహిళా ఉత్పత్తులకు ఎలాంటి మార్కెట్ ఉంటుందో అన్వేషించి...వారికి అవకాశాలు కల్పించాలి. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 100 వరకు ప్రొడెక్ట్ క్లస్టర్లు ఏర్పాటు చేసుకోవాలి. ప్రస్తుతం డ్వాక్రా మహిళల తలసరి ఆదాయం రూ.1,45,000గా ఉంది. ఇది మరింతగా మెరుగయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఐటీని ప్రమోట్ చేశాను..దాన్ని అందిపుచ్చుకున్న వారు అత్యధిక తలసరి ఆదాయంతో ఉన్నారు. అలాగే డ్వాక్రా సంఘాలను ప్రారంభించాను.. మహిళల్లో సాధికారత తెచ్చే ప్రయత్నం చేశాను. కానీ డ్వాక్రాసంఘాలు ప్రారంభించే నాటికి చాలా మంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. అయినా ఆ సంఘాల ద్వారా వారు అభివృద్ధి చెందారు కానీ... వారు పారిశ్రామిక వేత్తలుగా, వ్యాపారస్తులుగా ఎగదాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తోంది. లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే దిశగా అడుగులు వేస్తోంది. డ్వాక్రా మహిళలతో ఎంఎస్ఎంఈలు స్థాపించేలా అధికారులు డ్వాక్రా మహి”ళల అభివృద్ధికి కృషి చేయాలి.” అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**స్టార్ బక్స్ తరహాలో అరకు కాఫీ-మిల్లెట్ల అవుట్ లెట్లు :** “అరకు కాఫీ-మిల్లెట్లు ఈ రెండింటి కాంబినేషన్లో అవుట్ లెట్లు ఏర్పాటు చేసే ఆలోచన చేయండి. స్టార్ బక్స్ తరహాలో ఈ అవుట్ లెట్ల డిజైనింగ్ ఉండాలి. ఈ మేరకు చర్యలు తీసుకోవాలి. మునగాకుతో ఉత్పత్తులు చేయొచ్చు... మహారాష్ట్ర బ్యాంబూ మిషన్ పాలసీ తెచ్చింది.. దీనిపై అధ్యయనం చేయండి.. డ్వాక్రా మహిళలతో ఈ ఉత్పత్తులు చేయిద్దాం. ఆక్వా రంగంలో రాష్ట్రానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. సీవీడ్ కల్చర్ ప్రమోట్ చేద్దాం. గుర్రపు డెక్కతో ఉత్పత్తులు చేయవచ్చు. అన్నింటిని ఇంటిగ్రేట్ చేసుకుని చేయండి. డ్రోన్లను ఎగరేయడం మొదలుకుని ఎగ్ కార్ట్, ఆక్వా కార్ట్, మిల్లెట్ కార్ట్ వంటివి ప్రయోగాత్మకంగా చేపట్టండి. డ్వాక్రా సంఘాల్లో కూడా పీహెచ్డీ చేసిన మహిళలు ఉన్నారు.. వారిని గుర్తించి.. వారి సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు. టూరిజం రంగం హెూం స్టేలను ఏర్పాటు చేస్తోంది... వీటిల్లో డ్వాక్రా సంఘాలు వచ్చేలా చూడండి.” అని ముఖ్యమంత్రి చెప్పారు.

**మెప్మా-మన మిత్ర యాప్ ఆవిష్కరణ**

సమీక్ష అనంతరం మెప్మా-మన మిత్ర యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా మెప్మాకు సంబంధించిన 8 రకాల సేవలను యాప్‌లో అందుబాటులో ఉంచారు. మెప్మా చేపట్టే కార్యక్రమాలు, కార్యకలాపాలను వివరిస్తూ రూపొందించిన అవని వార్షిక సంచికను ఆవిష్కరించారు. ప్రగ్యా యాప్‌ను కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా మెప్మా సభ్యులకు వర్చువల్ ట్రైనింగ్ అందిస్తారు. అలాగే రూ.1.25 కోట్లను బ్యాంక్ నుంచి రుణం పొంది వ్యాపారం చేస్తున్న మంగళగిరికి చెందిన మహిళను సీఎం అభినందించారు. ఈ మేరకు ఆమెకు చెక్కును అందించారు. ఈ సమీక్షలో మంత్రులు వర్చువల్‌గా నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కొత్తగా 7 డయాలసిస్ కేంద్రాలు

ప్రతి కేంద్రంలో ప్రతి రోజూ మూడు సెషన్ల ద్వారా 15 మందికి చొప్పున రక్త శుద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రోగ్రాం (పిఎంఎన్డీపీ) కింద ఏర్పాటు కానున్న ఒక్కొక్క కేంద్రంలో సుమారు రూ.75 లక్షలు విలువచేసే 3 రక్త శుద్ధి యంత్రాలు/పరికరాలు సమకూరుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 232 కేంద్రాలు పనిచేస్తున్నాయి. రానున్న కొత్తవాటితో కలిపి వీటి సంఖ్య 239కు చేరుకుంటుంది.

**ఎన్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లోని కేంద్రాలు సిద్ధం..** ఎస్.కోట, సీతంపేట ఆసుపత్రుల్లో కొత్త డయాలసిస్ కేంద్రాలు త్వరలో పనిచేయనున్నాయి. పీపీపీ విధానంలో వీటి నిర్వహణ బాధ్యతలను ఓ సంస్థకు అప్పగించారు. మిగిలిన కేంద్రాలను కూడా పీపీపీ విధానంలో నడిపేందుకు టెండర్లు పిలవాలని రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస (ఏపీఎంఎస్ఐడీసీ)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది.

**ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు...**“ఒక్కొక్క కేంద్రంలో 5 చొప్పున ఆధునిక రక్త శుద్ధి యంత్రాలు అందుబాటులోకొస్తాయి. ప్రతి కేంద్రానికి అనుబంధంగా ప్రత్యేకంగా ఆర్వోప్లాంటు ఉంటుంది. ఈ కొత్త కేంద్రాల ఏర్పాటువల్ల డయాలసిస్ కోసం కిడ్నీ (మూత్రపిండాలు) రోగాలతో బాధపడేవారు దూర ప్రాంతాలకు వ్యయప్రయాసలతో వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. సకాలంలో రక్త శుద్ధి జరగడంవల్ల వారికి ఆరోగ్య సమస్యలు కూడా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. ప్రజాప్రతినిధులు, రోగుల విజ్ఞప్తి మేరకు పైన పేర్కొన్న ఆసుపత్రుల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేయాలని నిర్ణయించినట్లు” మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

**డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా..** రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 232లో ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు అనుబంధంగా పీపీపీ విధానంలో 173 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో 153 కేంద్రాలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో, మిగిలినవి బోధన, ఇతర ఆసుపత్రుల్లో ఉన్నాయి. వీటి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది రోగులు 10,62,008 సార్లు డయాలసిస్ చేయించుకున్నారు.

**పీఎంఎన్డీపీ ద్వారా...**ప్రధానమంత్రి నేషనల్ డయాలసిన్ ప్రోగ్రాం (పీఎంఎన్డీపీ) ఆధ్వర్యంలో 59 దయాలసిస్ కేంద్రాలు వనిచేస్తున్నాయి. వీటి ద్వారా కూడా అధిక సంఖ్యలో రోగులకు 4,95,186 సార్లు డయాలసిస్ జరిగింది. ఈ కేంద్రాలు జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సీహెచ్‌సీల్లో ఉన్నాయి.

## భీమవరం డి.ఎస్.పి జయసూర్య వ్యవహార శైలి పై పవన్ సీరియస్

వాటిలో కొందరి పక్షం వహిస్తూ ఆమ్యామ్యాలు తీసుకుంటూ పైగా కూటమి ప్రభుత్వం నేతల పేర్లు వాడుతున్నారని ఫిర్యాదులు పవన్ దృష్టికి వచ్చాయి. ఈ విషయాలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం మధ్యాహ్నం పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అస్మితో మాట్లాడారు. తన దృష్టికి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీతో ప్రస్తావించి డిఎస్పీ వ్యవహార శైలిపై నివేదికను పంపించాలని ఆదేశించారు . అసాంఘిక వ్యవహారాలకు డీఎస్పీ స్థాయి అధి కారి అండగా ఉండటాన్ని తీవ్రంగా పరిగణిం చాలని, అలాగే పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చకుండా చూడాలని ఎస్పీకి పవన్ స్పష్టం చేసినట్లు తెలిసింది. ఈ తరహా వ్యవహారాలను కూటమి ప్రభుత్వం ఉపేక్షిం చదనే విషయాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రజలందరినీ సమదృష్టితో చూసి శాంతి భద్రతలను పరిరక్షించాలని ఎస్పీకి దిశా నిర్దేశం చేశారు. భీమవరం డిఎస్పి జై సూర్య పై వచ్చిన ఆరోపణలను రాష్ట్ర హెూం శాఖ మంత్రి కి, డీజీపీ కి తెలియజేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## సంక్షోభ సమయాల్లోనూ భారత్ స్థిరంగా ఉంది

**దీనివల్ల ‘జీఎస్‌టి బచత్ ఉత్సవ్’ సందర్భంగా దేశ పౌరులు వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని మోడీ లేఖలో తెలిపారు. ప్రపంచం బహుళ సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ఇలాంటి సంక్షోభ సమయాల్లోనూ భారత్ స్థిరత్వం, సున్నితత్వానికి చిహ్నంగా ఉద్భవించింది. భవిష్యత్తులో భారత్ మూడో ఆర్థిక వ్యవస్థగా నిలవనుంది. ఈ మార్గంలో మనం కూడా ఉన్నాము అని మోడీ లేఖలో ప్రస్తావించారు.**

## అల్పపీడనం నేటి నుండి 3 రోజులు వానలు

మంగళవారం బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నేటి నుంచి వరుసగా 3 రోజులు రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుంది. మిగిలిన జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొంది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే తప్ప బయటకు రావొద్దంటూ వాతావరణ అధికారులు సూచించారు. మరోవైపు బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో మంగళ, బుధ వారాల్లో తెలంగాణలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ క్రమంలో ఈ రోజు, రేపు తెలంగాణలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి ఉరుములతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

## తాడిపత్రి ఏఎస్పీపై జేసీ ఫైర్..

“ఆయన ఎప్పుడూ పోలీస్ డ్రెస్సులో కనిపించలేదు. ఆయనకు చదువు తప్ప బుద్ధి, జ్ఞానం, తెలివి లేవు. ఈ ఉద్యోగానికి ఆయన అనర్హుడు” అని జేసీ విమర్శించారు. తాను కార్యాలయం ముందు నిరసన తెలిపితే, ఏఎస్పీ బయటకు రాకుండా ఇంట్లోనే దాక్కున్నారని ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో ఎక్కడైనా రాళ్ల దాడి జరిగితే ఈ ఏఎస్పీ భయపడి పారిపోతారని ఆరోపించారు.ఏఎస్పీ రోహిత్ కుమార్ తాడిప త్రికి వచ్చిన తర్వాత కూడా నేరాల సంఖ్య ఏమాత్రం తగ్గలేదని, టీడీపీ అధికారంలోకి వచ్చాకే క్రైమ్ రేట్ తగ్గిందని జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో ఉన్న వ్యక్తిని ఇక్కడికి తీసుకొచ్చారంటూ ఆయన వ్యవహా రశైలిపై అసహనం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ వాళ్లకు బుద్ధి, జ్ఞానం ఉండవంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. కిందిస్థాయి సిబ్బంది అయిన కానిస్టేబుళ్లు, ఎస్సై లు, సీఐలను చూసి ఏఎస్పీ చాలా విషయాలు నేర్చుకోవాలని జేసీ హితవు పలికారు. గత ఐదేళ్ల పాలనలో కొందరు ఐఏఎస్, ఐపీఎస్‌ల వల్ల పోలీస్ వ్యవస్థ మొత్తం భ్రష్టు పట్టిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రత్యేక కోర్టు ద్వారా లక్ష్మీ నాయుడు హత్య కేసు విచారణ

**విచారణ వేగవంతం చేసి నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తాం**

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: ముఖ్యమంత్రి చంద్రబాబు**

**బాధిత కుటుంబాలకు పరిహారం ప్రకటన**



**ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-** కందుకూరులో ఇటీవల హత్యకు గురైన లక్ష్మీనాయుడు కేసును ప్రత్యేక ట్రైబ్యునల్ ఏర్పాటు చేసి వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. హత్య కేసు నిందితులకు కఠినంగా శిక్షపడాలని స్పష్టం చేశారు. సచివాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి నారాయణ, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ నాయుడు హత్యను సీఎం తీవ్రంగా ఖండించారు. ఈ ఘటన అత్యంత అమానుషమని, అమానవీయం అని వ్యాఖ్యానించారు. హత్య కేసు విచారణ వేగంగా జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించాలన్నారు. కోర్టులో కేసు విచారణ కోసం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను నియమించాలని ఆదేశాలు ఇచ్చారు.రూ.5 లక్షల చొప్పున పరిహారం.. 2 ఎకరాల చొప్పున భూమిల క్ష్మీనాయుడు హత్యతో జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. వీరితో పాటు దాడిలో గాయపడిన వారికి కూడా ప్రభుత్వం సాయం ప్రకటించింది. లక్ష్మీ నాయుడు భార్యకు 2 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదు పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. లక్ష్మీ నాయుడి ఇద్దరు పిల్లలకు 2 ఎకరాల చొప్పున భూమి, రూ.5 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని చంద్రబాబు అధికారులను సూచించారు. అంతేకాకుండా ఇద్దరు పిల్లలను చదివించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇక దాడిలో గాయపడ్డ పవన్, భార్గవ్‌కు కూడా పరిహారం అందించాలని అన్నారు. పవన్‌కు 4 ఎకరాల భూమి, రూ.5 లక్షల నగదుతో పాటు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందని చెప్పారు. భార్గవ్‌కు కూడా రూ.3 లక్షల నగదు, ఆసుపత్రి ఖర్చులు చెల్లించాలని ఆదేశించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదురాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టిపరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ తరహా వ్యవహారాల పట్ల ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. శాంతి భద్రతల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.

## బాణా సంచా తయారీ కేంద్రం పేలుడు ఘటనపై ప్రభుత్వానికి నివేదిక

### మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన సీఎం చంద్రబాబు

**ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-** అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణా సంచా పేలుడు తయారీ కేంద్రం ఘటనలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. ఈమేరకు ముఖ్య మంత్రి చంద్రబాబు మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున పరిహారాన్ని ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు సురేశ్ కుమార్, ఆకే రవికృష్ణలు ఈ ఘటనపై విచారణ నివేదికను అందిం చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ పేలుడు ఘటనపై విచారణ నిర్వహించామని అధికారు లు సీఎంకు వివరించారు. బాణా సంచా తయారీ కేంద్రంతో పాటు పేలుడు పదార్థా లను కూడా అక్కడే నిల్వ ఉంచారని అధికారు లు తెలిపారు. ఒకే షెడ్డులో ఒకే చోట 14 మం ది కార్మికులు వీటిని తయారు చేస్తున్న సమ యంలో ఈ పేలుడు జరిగిందని నివేది కలో పేర్కోన్నారు. బాణా సంచా తయారీలో ఇనుప పరికరాలు వినియోగించటం వల్లే రాపిడికి మంటలు రేగి ఒక్కసారిగా పేలుడు జరిగిందని స్పష్టం చేశారు. ఈ తయారీ కేంద్రంలో ఏమాత్రం నిబంధనలు పాటించలే దని సీఎం కు వివరించారు. కంట్రోల్ రూమ్ ద్వారా బాణాసంచా తయారీపై పర్యవేక్షణభ విష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. బాణా సంచా తయారీ కేంద్రాలకు లైసెన్సు ఇచ్చే ముందు.. ఆ తర్వాత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనేది అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని సూచించారు. తయారీ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని.. కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరగాలని పేర్కొన్నారు.

అలాగే బాణా సంచా తయారీలో వినియోగించే పదార్ధాల కొను గోళ్లు, తయారీ వివరాలు ఆన్ లైన్ లో ఉండేలా చూడాలని సూచించారు. నిబంధ నలు ప్రకారం లేని తయారీ కేంద్రాలను, ఆథరైజేషన్ లేని వాళ్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించొద్దని సీఎం స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే పీడీ యాక్టు కేసులు పెట్టి కఠినంగా వ్యవహ రించాలని ఆదేశించారు. బాణా సంచా తయారీ కేంద్రాలన్నీ నిబంధనల ప్రకారమే ఉండేలా చూడాలని అందులో పనిచేసే వారికి వ్యక్తిగత బీమా తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షకు హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## కీలక ప్రగతి సూచికల్లో ప్రతి శాఖా ఏ గ్రేడ్ సాధించాలి

- ఐటీఐ విద్యార్థులకు యాడ్ ఆన్ కోర్సుగా కృత్రిమ మేధ (ఏఐ) నేర్పించాలి
- నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక దేశంలోనే వినూత్న ఆలోచన
- కీలక ప్రగతి సూచికల (కె.పి.ఐ), నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళికలపై సమీక్షా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

కీలక ప్రగతి సూచిక(కే పి ఐ) ల లో జిల్లా ర్యాంకు ముందంజలో ఉండాలంటే ప్రతి శాఖా ఉత్తమ పనితీరు కనబరచాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులకు సూచించారు. స్థానిక కలెక్టరేట్ లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కీలక ప్రగతి సూచికల (కే పి ఐ) ల పై కలెక్టర్ అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... కొన్ని శాఖలు బి,సి గ్రేడులలో ఉన్నాయని దీనివలన జిల్లా ర్యాంకు ప్రభావితం అవుతోందని చెప్పారు. కే పి ఐ లలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసి ప్రతి శాఖ తప్పనిస రిగా ఏ గ్రేడ్ సాధించాలన్నారు. అన్ని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులు (ఈ హెచ్ ఆర్) నిర్వహించాలని చెప్పారు.

ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా చర్యలు చేపట్టాలని, వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగిన బరువు ఉండేలా చూడాలని చెప్పారు. పట్టణ ప్రాంతాలలో ఇంటి నుంచి చెత్త సేకరణ 100% జరగాలని చెప్పారు. ఐటిఐ విద్యార్థులకు యాడ్ ఆన్ కోర్సుగా కృత్రిమ మేధ(ఏఐ) నేర్పించాలని ఆదేశించారు. జిల్లా విపత్తు తగ్గింపు వ్యూహాన్ని అన్నిచోట్ల అమలు చేయాలని చెప్పారు. ఉన్నత విద్య, ఇంధన శాఖలు ఏ+ గ్రేడు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నియోజ కవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక దేశంలోనే వినూత్నమైనదని చెప్పారు. యంగ్ ప్రొఫెషనల్స్, ప్రత్యేక అధికారులతో నియోజకవర్గాల వారీగా బృందాలు ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని, ఈ లక్ష్యాలు నెరవేరేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని చెప్పారు. ప్రతి నెలలో ఒకసారి తప్పనిసరిగా స్థానిక శాసన సభ్యునితో ఈ బృందం సమావేశమై లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి వై. శ్రీలత, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ విజన్ కార్యాచరణ బృందాల సభ్యులు పాల్గొన్నారు

## పెనుగంచిప్రోలు లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**-వైరల్ ఇన్ఫెక్షన్ సోకిన బాలికను పరామర్శించిన కలెక్టర్**

**-ప్రభుత్వ వైద్యశాల ,మంచినీటి సరఫరా పరిశీలన**

**ప్రజాభూమి ప్రతినిధి, జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట నియోజకవర్గ పెనుగంచిప్రోలు లో జిల్లా కలెక్టర్ లక్ష్మీశా మంగళవారం ఆక స్మి కంగా పర్యటించారు. పెనుగంచిప్రోలు ఇటీవల చిన్నారి గీత సహస్ర కు వైరల్ ఇన్ఫెక్షన్ సోకి అస్వస్థతకు గురైన విషయం విధితమే. చికిత్స పూర్తి చేసుకొని ఇంటికి చేరిన బాలిక గీత సహస్ర ఇంటికి వెళ్లిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా బాలిక ను పరామర్శించి తల్లిదండ్రులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెనుగంచిప్రోలు మంచినీటి సరఫరా వ్యవస్థను ,నీటి ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికే ప్రత్యేక బృందాలు రెండు దఫాలుగా ఇంటింటి సర్వే పూర్తి చేశాయని వైద్యాధికారులు మరో 24 గంటల పాటు గ్రామాల్లో ప్రత్యేక సర్వే నిర్వహిస్తారని అన్నారు. కొందరు చిన్న సమస్యను అవగాహన లేమితో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారని దీన్ని చూసి కలవరపాటుకు గురి కావద్దని అన్నారు. అన్ని శాఖలజిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని ఎవరైనా అధికారులు స్పందించకుంటే తనకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమా లను మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో ఇష్టానుసారం చెత్త వేయటం, కంపచెట్లు పెరగకుండా చేసుకోవాలని అన్నారు. ఆ య స్థలాల యజమానులకు గ్రామపంచాయతీ ద్వారా నోటీసులు అందిస్తున్నట్లు తెలిపారు. పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీస్ తనిఖీ చేశారు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రి చికిత్స పొందుతున్న పలువు రోగులను పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



**పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్:**

పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) కలెక్టర్ లక్ష్మీశ తనిఖీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పలకరిం చి.. ఆసుపత్రిలో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగిపైనా ప్రత్యేకంగా పర్యవేక్షణ ఉంచి ఆరోగ్య సేవలు అందిం చాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ ఆసుప త్రి వైద్యాధికారులకు, సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ వెంట నందిగామ ఆర్‌డీవో కె.బాల కృష్ణ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరు లు ఉన్నారు.

**ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం**

అనంతరం జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పెనుగంచి ప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు



మండలానికి సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు ఈ నెల 23న కేంద్ర అధికారుల బృందం పెనుగంచిప్రోలు మండ లంలో పర్యటించ నున్నదని తెలిపారు. ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం కింద మండలంలో చేపట్టిన చర్యలు ఇచ్చిన ఫలితాలను ఈ బృందం పరిశీలించనట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో బాలకృష్ణ, డి ఎం హెచ్ ఓ ఎం సుహాసిని గ్రామ సర్పంచ్ వేల్పుల పద్మావ తి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీశా**

పెనుగంచిప్రోలు పర్యటన సందర్భంగా ప్రఖ్యాత పుణ్యక్షేత్రం పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మి తిరుపతమ్మ అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సందర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన అనంతరం పండితులు ఆశీర్వచనాలను అందించారు.

## కలెక్టర్ ఇంటహరిత దీపావళితో ఆనంద హేళ



**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:** సోమవారం రాత్రి ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ విడిది కార్యాలయంలో హరిత దీపావళితో ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, దీప కాంతుల వెలుగులో పండగను ఉత్సాహంగా జరుపుకున్నారు. పర్యావరణహిత దీపావళిని జరుపుకుంటూ ఆదర్శవంతంగా నిలిచారు. పర్యావరణ పరిరక్షణకు, మానవ ఆరోగ్యానికి రెండింటికీ స్వచ్ఛమైన గాలి అత్యంత అవసరమని.. వాయు కాలుష్యాన్ని కట్టడి చేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరముందని, అధికారులు కూడా పర్యావరణానికి హానికలిగించే టపాసులకు దూరంగా ఉండాలని, తాను కూడా హరిత దీపావళిని జరుపుకుంటానని ఇటీవల క్లీన్ ఎయిర్ ఇతివృత్తంతో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం హరిత దీపావళిని జరుపుకుని ఆదర్శవంతంగా నిలిచారు.

## జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టులకు ప్రాధాన్యతనివ్వడం సంతోషాన్ని కలిగిస్తోంది

### ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం అధ్యక్షుడు బాచి



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

బెజవాడలో ముప్పయ్యేళ్లుగా ఎన్నో మహాసభలు జరిగాయి కానీ గతంలో ఎప్పుడూ లేని విధంగా జాతీయ ఉత్సవాల్లో కార్టూనిస్టుల్ని గుర్తించి, వారికి ప్రాధాన్యతనివ్వడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆంధ్రప్రదేశ్ కార్టూనిస్టుల సంఘం (ఆకాసం) రాష్ట్ర అధ్యక్షుడు బాచి అన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మహా సంకల్పంతో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో కృష్ణాతీరాన విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాల' కరపత్రాన్ని మంగళవారం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మ సన్నిధిలో ఆవిష్కరించారు. అనంతరం బాచి మాట్లాడుతూ- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ గొప్ప సంకల్పంతో, మల్లెతీగ నిర్వహణలో కవులు, కార్టూనిస్టులు, కళాకారులు, కార్టూనిస్టులు ఒక గొడుగు కిందికి రావడం చారిత్రాత్మక సన్నివేశమని అన్నారు. కలయికలు కరువైపోతున్న నేటి తరుణంలో నాలుగు రంగాలకు చెందిన సామాజిక సేవామూర్తులు ఒక్కచోట కలవడం, ఆత్మీయ కరచాలనం చేయడం అరుదైన అద్భుత సంగమం అని అన్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా కార్టూన్లపోటీ నిర్వహించడం, బహుమతులివ్వడం, ఆ కార్టూన్లన్నీ కలిపి ఒక ప్రత్యేక సంచికగా తేవడం తెలుగు కార్టూనిస్టులందరికీ ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. జాతీయ సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ మాట్లాడుతూ- కార్టూనిస్టులు, కవులు, కళాకారులు ఈ నెల 25వ తేదీలోగా 83329 03156 నెంబరులో ప్రతినిధులుగా పేర్లు నమోదు చేసుకుని ఉత్సవాలకు హాజరుకావచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ కార్టూనిస్టులు ఏవిఎమ్, శ్రీమతి పద్మ, మురళీధర్, ఉత్సవాల నిర్వహణ కమిటీ బాధ్యులు యేమినేని వెంకట రమణ, చొప్పా రాఘవేంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను ఎందుకు జగన్మోహన్ రెడ్డి అడ్డుకుంటున్నారు?

**- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు**

ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి:



కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మించి, పేదలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తెస్తుంటే, వైసీపీ దీనిపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పీపీపీ విధానం ద్వారా రాష్ట్ర విద్యార్థులకు 220 అదనపు మెడిక ల్ సీట్లు, అందులో 110 సీట్లు పేద, మధ్యతరగతి విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో అందుబాటులోకి తెస్తోందని తెలిపారు. జగన్ విధానాల వల్ల కాలేజీల నిర్మాణానికి 10 సంవత్సరాలకు పైగా సమయం పడితే, కూటమి పీపీపీ విధానం ద్వారా కేవలం రెండేళ్లలో 1750 మెడికల్ సీట్లను అందుబాటులోకి వస్తాయని, ఈ విధానంలో ప్రభుత్వ నిబంధనలు, రిజర్వేషన్లు పూర్తిగా పాటించబడతాయని తెలిపారు. పీపీపీ విధానం ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, కానీ జగన్మోహన్ రెడ్డి ఈ సేవలను పేదలకు చేరకుండా అడ్డుకోవడం దారుణమని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. జీఓ 107, 108, 133 ద్వారా జగన్ ప్రభుత్వమే ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 50% సీట్లను ప్రైవేటీకరించిందని, కూటమి ప్రభుత్వం కొత్తగా ఎలాంటి ప్రైవేటీకరణ చేయడం లేదని స్పష్టం చేశారు. పీపీపీ కాలేజీలు 33 ఏళ్ల తర్వాత పూర్తిగా ప్రభుత్వ స్వాధీనంలోకి వస్తాయని తెలిపారు. 45 ఏళ్ల సుదీర్ఘ అనుభవం గల విజనరీ నాయకుడు చంద్రబాబు, హైదరా బాద్, సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చినట్లే, ఆంధ్రప్రదేశ్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్తారని తెలిపారు. ఎన్డీయే అధికారంలోకి వచ్చిన తర్వాత, లోకేష్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయని, దేశంలో ఏ రాష్ట్రమూ సాధించలేని భారీ పెట్టుబడులను లోకేష్ సాధించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్ లక్షలాది విద్యార్థులకు ఉపాధి అవకాశాలను అందిస్తుందని, ఇతర రాష్ట్రాలు గూగుల్‌ను తీసుకురాలేక పోయామని ఆవేదన చెందుతుంటే, వైసీపీ నాయకులు దీన్ని జీర్ణించుకోలేక నీచ వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబ ట్టారు. గూగుల్ రాష్ట్రానికి వచ్చిందా లేదా అని సీఈఓ సుందర్ పిచాయ్ స్వయంగా చెప్పాలని వైసీపీ కోరడం అవివేకమని తెలిపారు. ఒకవైపు గూగుల్ రాలేద ని, మరోవైపు దాని వల్ల పర్యావరణం దెబ్బతింటుందని వైసీపీ వాదనలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ పర్యటనల కోసం వందలాది చెట్లను నరికినప్పుడు పర్యావరణం దెబ్బతినలేదా అని ప్రశ్నించారు. వైసీపీ 5 ఏళ్లలో ఒక్క ప్రాజెక్టూ తీసుకురాలేకపోయిందని, ఉన్న ప్రాజెక్టులను కూడా నాశనం చేసిందని దుయ్య బట్టారు. జాకీ, అమర్ రాజా సంస్థలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయని, కియా సంస్థను బెదిరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర యువత భవిష్యత్తును ఫిష్, మటన్ మార్కెట్లకు వైసీపీ పరిమితం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రజాధనాన్ని పార్టీ కార్యాలయాలకు రంగులు వెయ్యడానికి, వృథా చేసిందని, పర్యావరణాన్ని పట్టించుకోకుండా రుషికొం డలో భవనం నిర్మించిన జగన్, మెడికల్ కాలేజీలను మాత్రం నిర్మించలేకపోయాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

లిక్కర్ స్కాంలో తాడేపల్లిపై ఆధారాలు చూపిస్తుండగా, దృష్టి మళ్లించేందుకు కల్తీ మద్యం కథను వైసీపీ సృష్టించిందని తెలిపారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం రాళ్లపాడులో ఆర్థిక లావాదేవీలు, వ్యక్తిగత కక్షల వల్ల జరిగిన హత్యను కులాలతో ముడిపెట్టి, వైసీపీ విష ప్రచారం చేస్తూ ప్రజలను రెచ్చగొడుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ఒక రాజకీయ పార్టీ కాదు, అది రాక్షస సమూహమని తీవ్రంగా దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పట్టి పీడించిన ఒక భూతాన్ని తరిమికొట్టామని ఆనందోత్సవాలతో ప్రజలు ఘనంగా దీపావళి పండుగ జరుపుకున్నారని తెలిపారు. వైసీపీ స్వభావంలో విధ్వంసం ఉందని, అధికారంలో ఉన్నా, లేకపోయినా, వారి ధోరణి నాశనకారిగానే ఉంటుందని, ఈ విధ్వంస వ్యాధి రాష్ట్రాన్ని మళ్లీ ఆక్రమించకుండా ప్రజలు కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## రైల్వే, ఎన్‌హెచ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన రైల్వే, జాతీయ రహదారులు (ఎన్‌హెచ్) ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టిపెట్టాలని.. భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. జిల్లా పరిధిలోని రైల్వే, ఎన్‌హెచ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్థితిగతులపై సమీక్షించారు. భూ సేకరణలో పురోగతిపై చర్చించారు. ఆర్‌వోబీ, ఆర్‌యూబీ వంటి రైల్వే ప్రాజెక్టులతో పాటు జాతీయ రహదారుల గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్, అవుటర్ రింగ్ రోడ్డు తదితరాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వారి మార్గదర్శకాలకు అనుగుణంగా మంజూరైన ప్రాజెక్టులను వేగవంతం చేయాలని.. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనుల్లో పురోగతి చూపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని.. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో క్రియాశీలంగా వ్యవహరించాలని జేసీ ఇలక్కియ స్పష్టం చేశారు. సమావేశంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం, 22 అక్టోబర్, 2025


## చెరువులపై శాశ్వత హక్కు కల్పించాలి

### రజక సంఘం జిల్లా అధ్యక్షులు చిలక పల్లి కట్లయ్య



**దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:** గ్రామాల్లో చెరువులపై రజకులకు శాశ్వత హక్కు కల్పించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు చిలక పల్లి కట్లయ్య అన్నారు. కొవ్వలి రజక జన సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు కట్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం రజక వృత్తిలో భద్రత ,భవిష్యత్తు ,అభివృద్ధి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలన్నారు. రజక చెరువుల్లో ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేయించాలన్నారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి సిహెచ్ సాంబశివరావు ,ఏలూరు పట్టణ అధ్యక్షులు వై నాగ శేషు, కొవ్వలి రజక సంఘం కమిటీ సభ్యులు ఉన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక!**

కొవ్వలి రజక సంఘం అధ్యక్షుడిగా గోవాడ సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా గోవాడ శ్రీరాములు, గొల్లపూడి వెంకటేశ్వరరావు, వీరవల్లి సుబ్బారావు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా గోవాడ దుర్గాప్రసాద్ ,సహాయ కార్యదర్శిగా గోవాడ అంజి ,కోశాధికారిగా గొల్లపూడి శ్రీనివాసరావు సభ్యులుగా గొల్లపూడి సోమయ్య, కూరపాటి గాంధీ, కూరపాటి లక్ష్మి, టేకు వెంకటరమణ, గోవాడ గాంధీ ఎన్నికయ్యారు. జిల్లా జాయింట్ సెక్రెటరీగా గోవాడ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. అనంతరం కొవ్వలి రజక సంఘం నూతన కమిటీతో జిల్లా అధ్యక్షులు కట్టయ్య, జిల్లా అధికార ప్రతినిధి సిహెచ్ సాంబశివరావు ఏలూరు పట్టణ అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు.

## పోతునూరులో అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమం



**దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:** మండలంలోని పోతునూరు గ్రామంలోని శ్రీ గౌరీ శంకర కమిటీ హాల్లో మంగళవారం అయ్యప్ప మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అందరూ సుఖశాంతులతో ఉండేలా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దాత తలారి ధన్య కుమార్ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు ,భక్తులకు భక్తిశ్రద్ధలతో భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు అయ్యప్ప స్వాములకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గంగరాజు, కొండా గురుస్వామి, ప్రసాద్ గురుస్వామి, బిళ్ల వీర్రాజు, బుద్ధ సాంబశివరావు, నున్న రాంబాబు, నున్న వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కాట్లంపూడిలో పునీత పాద్రే పియో దేవాలయ ప్రతిష్ట



**ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి**

ఏలూరు రూరల్ మండలం జాలిపూడి విచారణ కాట్లంపూడి గ్రామంలో పూనీత పాద్రే లియో దేవాలయ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఆర్.సి.యం ఏలూరు పీటాధిపతి పొలిమేర జయరావు నూతన ఆలయాన్ని జాలిపూడి ఆర్సీఎం విచారణ కర్త ఫాదర్ తోట అంతోని రాజు ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. మారుమూల ప్రాంతాల్లో సైతం ఆధ్యాత్మిక చింతన నిరంతరం ప్రార్ధనలు జరగాలన్నారు ప్రతి ఒక్కరు దేవుని యందు భయభక్తులు కలిగి దేవుని ఆజ్ఞలు కనుగుణం గా క్రమశిక్షణ సత్ప్రవర్తన ప్రేమ సేవా గుణాలతో జీవించాలన్నారు. కాట్లంపూడి తో పాటు మరెన్ని శివారు ప్రాంతాల్లో సువార్త ప్రకటన విస్తరించాలన్నారు. ఫాదర్ అంతోనిరాజు మాట్లాడుతూ కాట్లంపూడి సంఘస్తులు పెద్దలు మరియధాల సభ్యులు యువతను అభినందించారు. ఫాదర్ అంతోనిరాజు అధిదులు గా వచ్చిన ఫాదర్లు తో కలిసి బిషప్ సమష్టి పూజ అర్పించారు. శృంగ వృక్షం ఫాదర్ తోట గాబ్రియేలు సెయింట్ జోసెఫ్ డెంటల్ కాలేజ్ కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ఏలూరు కథీడ్రల్ చర్చి రెక్టర్ ఫాదర్ మైకేల్డి. జి. ఎం దెందులూరు విచారణ ఫాదర్ అమ్మనరాజా తంగెళ్ళమూడి విచారణ ఫాదర్ బాబు జార్జ్ వేగివాడఫాదర్ పాస్కలి పెదపాడు ఫాదర్ మెల్కియార్ రాజు ఉపదేశీలు సంగ పెద్దలు సంగస్తులు యువత పాల్గొన్నారు. బిషప్ జయరావు కు గన సన్మానం చేశారు.

## కామవరపుకోట మండలం దీపావళి దినోత్సవం



**ప్రజాభూమి, కామవరపుకోట**

కామవరపుకోట గ్రామ పంచాయతీ పరిధిలోని యానాదుల కాలనీలో దీపావళి దినోత్సవం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి అతిథిగా కామవరపుకోట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయింకుల సత్యనారాయణ స్థానిక ప్రజలతో కలిసి దీపావళి పండగలో భాగంగా నరకాసుర వదనం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దీపావళి దినోత్సవ సందర్భంగా జరిగిన ఆటల పోటీల కార్యక్రమంలో విజేతలకు రాయింకుల సత్యనారాయణ బహుమతి ప్రధానం చేశారు ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ దీపావళి పండుగ అన్ని మతాలు కులాలకు అతీతంగా ప్రజలందరూ ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగని ఇటువంటి పండుగను ఈరోజు యానాదులు కాలనీలో ప్రజలతో కలిసి చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భీమిరెడ్డి వెంకన్న బాబు కామవరపుకోట మండల ఉపాధ్యక్షురాలు తమ్మిశెట్టి గిరిజ టౌన్ ఎంపీటీసీ బి.సత్యనారాయణ ఎంపీటీసీలు మేడంకి పద్మాదేవి, పోలిమెట్ల ప్రశాంత్, కో ఆప్షన్ ఎంపీటీసీ మహమ్మద్ కన్నా, తడికలపూడి సొసైటీ మాజీ చైర్మన్ గుర్రాల రవికుమార్, ఏలూరు జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి కొమ్మిన నరేష్, రామన్నపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలపాటి మోహన్రావు,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ నానాది సాగర్, చింతలపూడి నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు మెరుగు బాబురావు, కామవరపు కోట మండల యూత్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, ఆడమిల్లి గ్రామ పార్టీ పరిశీలకులు గంట భాస్కర్ రావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరి శెట్టి సిద్దిరాజ్, నల్లూరి ప్రభాకర్, స్థానికులు పాల్గొన్నారు.

## ఏలూరు పరేడ్ గ్రౌండ్లో అమరవీరులకు ఘన నివాళి




**ప్రజా భూమి ఏలూరు జిల్లా ప్రతినిధి**

ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఏలూరు రేంజ్ ఐజి జి.వి.జి. అశోక్ కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ తో కలిసి ఐజి అశోక్ కుమార్ పోలీసు అధికారులు అమర వీరులు స్తూపాము వద్ద అంకితభావంతో సేవలందిస్తూ ప్రాణాలర్పించిన త్యాగధనులందరినీ పేరుపేరునా తలచి, వారి త్యాగాలను మననం చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మంతా గాఢ నిద్ర లో ఉంటే పోలీసు మేల్కొని ప్రజల శాంతిభద్రత పరిరక్షణకు కృషిచేస్తుంటారని, ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను త్యజించి విధి నిర్వహణ చేస్తుంటారన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి గౌరవం చూపించడం మనందరి బాధ్యతన్నారు. పోలీసు అమర వీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తమ సమస్యను తెలియజేస్తే పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకుంటానని ఐజి కిషోర్ కుమార్ భరోసా కల్పించారు.

జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో అలుపెరుగని కృషిచేస్తున్న పోలీసులు రియల్ హీరోస్ అని వారి త్యాగాలను కొనియాడారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది, ఆంధ్రప్రదేశ్లో 05 పోలీస్ సిబ్బంది ప్రాణత్యాగాలు చేశారని వారి యొక్క సేవలకు శ్రద్ధాంజలి ఘటించారు, పోలీస్ సిబ్బంది ఎండనక, వాననక, పండుగ రోజులలో కూడా ప్రతిరోజూ ప్రతిక్షణం ప్రజా సంక్షేమ కొరకు విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజలకు రక్షణ చేస్తూ వారి అమూల్యమైనటువంటి విధి నిర్వహణ వలన ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారన్నారు.

జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ఈ రోజు మనమందరం ఇక్కడ సమావేశం కావడానికి కారణం, 1959వ సంవత్సరం, అక్టోబర్ నెల, 21వ తేదిన హిమాలయాల్లోని లడక్ దరి ఆఖ్సాయి చిన్ వద్ద 15 వేల నుండి 16 వేల అడుగుల ఎత్తులో సాధారణ విధులు నిర్వహిస్తున్న 10 మంది సి.ఆర్.ఫి.ఎఫ్ జవానులను భారత భూభాగం లోనికి నిబంధనలకు విరుద్ధముగా అక్రమముగా ప్రవేశించిన చైనా దళాలు వారిని బలిగొన్నాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పోలీసు విధి నిర్వహణ వారి యొక్క ప్రాణాలను తులప్రాయంగా పెట్టి ప్రజల యొక్క ధన, మాన, ప్రాణ రక్షణ కొరకు అమరులు వీరులకు శ్రద్ధాంజలి ఘటించడం మనందరి బాధ్యత అన్నారు. , పోలీస్ సిబ్బంది కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎస్పీ చెప్పారు.

పోలీసు సిబ్బంది కవాతు కు కామెండర్ గా ఏ ఆర్ ఆర్ ఐ, సతీష్ అమర వీరులు కు స్మృతి పేరేడు ను నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు తమ విధుల లో భాగంగా ప్రజా సేవలో ధైర్య సాహసాలతో అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాసిన పోలీస్ వీరులకు రెండు నిమిషాల సేపు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించినారు.

అనంతరం పోలీసు అమర వీరుల త్యాగాలను తెలియజేస్తూ ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నుండి నిర్వహించిన ర్యాలీని ఐజి అశోక్ కుమార్, కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అమీనా పేట గవర్నమెంట్ హాస్పిటల్ ఫైర్ స్టేషన్, జడ్పీ ఆఫీస్ కలెక్టరేట్ మీదుగా తిరిగి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకుంది.

. కార్యక్రమంలో ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్ , డిటిసి డిఎస్పి ప్రసాదరావు ఏ ఆర్ డీఎస్పీ చంద్రశేఖర్ , ఏఓ మస్తాన్, పోలీసు ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ, అశోక్ కుమార్ , కోటేశ్వరరావు, పవన్ కుమార్ ఆర్ఎస్ఐ లు, ఏఆర్.ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మనుమడు దేవాన్ష్‌కు స్వాముల ఆశీస్సులు అందించాలని కోరిన మేయర్ నూర్జహాన్ పెదబాబు




**ప్రజాభూమి ఏలూరు.**

పుట్టినరోజు సందర్భంగా మనవడు దేవాన్ష్ కు అయ్యప్ప స్వామి మాల ధారణ చేసిన స్వాములు ఆశీస్సులు అందించాలని ఏలూరు నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు కోరారు.తమ మనవడు షేక్ దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక దొండపాడు లోని బాల అయ్యప్ప క్షేత్రంలో ఈరోజు ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు,స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ కమిటీ సభ్యులు కార్తీమాసం రోజుల్లో స్వాములకు భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. మా మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా భిక్ష ఏర్పాటు చేయడానికి తమకు అవకాశం కల్పించినందుకు కమిటీ సభ్యులనుఅభినందించారు.స్వాములు మనస్ఫూర్తిగా బిక్షను ఆరగించాలన్నారు. తమ మనవడు దేవాన్ష్కు మాలధారణ చేసిన స్వాములందరూ ఆశీస్సులు అందించాలనిమేయర్ నూర్జహాన్ పెదబాబు కోరారు.తొలుత బిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ఆలయానికి విచ్చేసిన మేయర్ నూర్జహాన్ పెదబాబుకు శ్రీ బాల అయ్యప్ప క్షేత్రం-శ్రీ మణికంఠ సేవా సమితి సభ్యులు ఆలయ మర్యాదలతో అర్చక స్వాములు వేదమంత్రాల మధ్య అయ్యప్ప స్వామి వారి దర్శనానికి తీసుకువెళ్లి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.స్వాములకు వండిన వంటకాలను తొలుత అయ్యప్ప స్వామి వారికి అనంతరం ఆలయ ప్రాంగణం ఉపాలయాల్లో ఉన్న శివాలయం,రామాలయం,మహాలక్ష్మి అమ్మవారు,ప్రసన్న వెంకటేశ్వర స్వామి, సుబ్రహ్మణ్య స్వామి,జంట నాగులు, విగ్నేశ్వర స్వామికి నైవేద్యాన్ని కన్నె స్వాముల ద్వారా సమర్పించారు.

అనంతరం స్వాములకు సమర్పించిన నైవేద్యాన్ని అన్ని వంటకాల్లో కలిపి మాల ధరించిన స్వాములకు బిక్ష వడ్డించి మేయర్ నూర్జహాన్ పెదబాబు బిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.శ్రీ మణికంఠ సేవా సమితి సభ్యులు శ్రీ పుప్పాల శ్రీనివాసరావు,ఎం జె వి కుమార్,అక్కినేని శ్రీనివాసరావు,వెంకట్, పోతురాజు తదితరులు మేయర్ నూర్జహాన్పెదబాబును ఘనంగా సత్కరించి పుట్టినరోజు జరుపుకుంటున్న వారి మనవడు దేవాన్ష్ కు అయ్యప్ప స్వాములు ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆశీర్వదించారు.మేయర్ నూర్జహాన్ పెదబాబు వెంట కార్పొరేటర్లు జిన్నూరు కనక నరసింహారావు,సబ్బన శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీనివాసరావు,పాము శామ్యూల్,ఈదుపల్లి పవన్ ఉన్నారు .

## చింతలపూడి నియోజకవర్గ విజన్ ప్లాన్ కార్యక్రమంలో- పాల్గొన్న ఎమ్మెల్యే -రోషన్

### చింతలపూడి నియోజకవర్గ లో అభివృద్ధి, విజన్ యాక్షన్ ప్లాన్.



**ప్రజాభూమి, కామవరపుకోట**

నియోజకవర్గంలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించాలని కామవరపుకోట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన విజన్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా. రోషన్ కుమార్ అధికారులకు సూచించారు. చింతలపూడి నియోజకవర్గంలో అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సాధించి అందుకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు.కామవరపుకోట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన విజన్ ప్లాన్ కార్యక్రమంలో అధికారులకు ఎమ్మెల్యే రోషన్ కుమార్, నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్లాన్ పై దిశా నిర్దేశం చేశారు.మొదటి సంవత్సరం 6 ప్రధాన రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామికా భివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు మంచి అవకాశాలున్నాయని, వనరులను వినియోగించుకుని అభివృద్ధి దిశగా చింతలపూడి నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయడంతోపాటు పర్యాటకులు బస చేసేందుకు మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచే విధంగా, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. తదుపరి గ్రామాల్లో సమస్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి విషయంలో విజన్ ప్లాన్ యాక్షన్ రెడీ చేయాలని అధికారుల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు,తాసిల్దార్లు, ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నేడే ఐటిడిఏ ముట్టడి




**ప్రజా భూమి కుకునూరు**

పోడు భూముల పట్టాలు ఏజెన్సీ గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేడు జరిగే కె ఆర్ పురం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు మంగళవారం కుక్కునూరు పార్టీ కార్యాలయంలో జరిగిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు పోలవరం ప్రాజెక్టు ముంపుతో కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో గిరిజన గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం గాలికి వదిలేసింది అని ఆరోపించారు పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామన్న ప్రభుత్వాల హామీలు నెరవేరకపోవడంపై ఆయన ధ్వజమెత్తారు కాగా ఐటీడీఏ ముట్టడికి విలీన మండలాల నుంచి గిరిజనులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కొన్నే లక్ష్మయ్య ఐత సురేష్ బాబు ఎం వెంకటాచారి రమణయ్య బాబురావు పాపారావు నగేష్ శ్యామల తదితరులు పాల్గొన్నారు

## అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం



**ప్రజాభూమి పెదపాడు ప్రతినిధి**

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పనవీడు గ్రామంలో వేంచేసి ఉన్న అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా సుమారు 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. హనుమాన్ జంక్షన్కు చెందిన మక్కిలినేని ఈశ్వర్ రావు , విజయరాణి అన్నదానికి ధన సహాయం అందించినట్లు దేవస్థానం యు పి తారకేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వాహనం ఓవర్ టేక్ తో గుద్దుకున్న లారీ క్యాబ్లో ఇరుక్కున్న డ్రైవర్ కు గాయాలు



**ప్రజా భూమి, జీలుగుమిల్లి**

జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం సెంటర్ లో జాతీయ రహదారి పై రెండు లారీ లు ఒకదానిని తప్పించి వెళ్లేటందుకు ప్రయత్నంలో ఇనపలోడుతున్న వాహనాన్ని గుద్దుకోవడంతో లారీ ముందు భాగం నుగ్గుయింది. గూడ్స్ లారీ లో ఉన్న డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. పరిసర ప్రాంతాల్లో ఉన్న వాహనదారులు, స్థానికులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని, క్యాబిన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ను బయటకు తీశారు. హుటా హుటిన జంగారెడ్డిగూడెం ప్రభుత్వా సుపత్రికి తరలించారు. దీనిపై జీలుగుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు చెప్పారు. ఈ ప్రమాదం సందర్భంగా ఏ ఒక్క వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని స్థానికులు చెప్పారు. ఏది ఏమైనా ఎన్ని హెచ్చరిక బోర్డులు పెట్టిన ప్రమాదాలు నిత్య కృతమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. లక్ష్మీపురం ఇరువైపుల భారీ స్పీడ్ బ్రేకర్లు చేస్తేనే తప్ప ఈ ప్రమాదాలు తగ్గవు అని స్థానికులు అంటున్నారు. రోడ్ సేఫ్టీ అధికారులు, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు అందుకు అనుగుణంగా ప్రయత్నాలు చేస్తానని ప్రజల ఆశిస్తున్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది దెందులూరు ఎస్సై ఆర్ శివాజీ



**దెందులూరు ప్రజా భూమి ప్రతినిధి:** పోలీస్ అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదని దెందులూరు ఎస్సై ఆర్ శివాజీ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఆయన మంగళవారం దెందులూరు పోలీస్స్టేషన్లో మాట్లాడుతూ విధి నిర్వహణ కోసం కుటుంబాన్ని సైతం లెక్కచేయకుండా దేశ రక్షణ ప్రథమ కర్తవ్యం గా భావించి ఎంతోమంది ప్రాంతాలకు అతీతంగా భారతదేశంలో తమ ప్రాణాలను త్యాగం చేశారన్నారు .అటువంటి స్ఫూర్తినిచ్చిన పోలీస్ అమరవీరులను జన్మనిచ్చిన తల్లిదండ్రులు సైతం ఎంతో గొప్పవారు అన్నారు .దేశం కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల విధి నిర్వహణ త్యాగం చరిత్ర ఉన్నంతకాలం నిలిచిపోతుంది అన్నారు. అమరవీరుల కు సంతాప సూచికంగా రెండు నిమిషాలు సిబ్బందితో కలిసి మౌనం పాటించారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ




**ప్రజాభూమి జంగారెడ్డిగూడెం**

కొత్త బస్టాండ్ వద్ద ఆంధ్రరాష్ట్ర మాజి ముఖ్యమంత్రివర్యులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహించిన రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కుక్కల ధర్మరాజు బస్టాండ్ వద్ద ఉన్న ప్రజలకు మరియు విద్యార్థులకు ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరించి వారి సంతకాలను సేకరించారు ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు పట్టణ అధ్యక్షులు కర్పూరం గుప్తా పట్టణ కౌన్సిలర్లు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు పాల్గొని బస్టాండ్ వద్ద వైసీపీ నేతలు మంగళవారం ఆందోళన చేపట్టారు మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసించారు కోటి సంతకాల సేకరణ చేపట్టారు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే వైద్య విద్య అభ్యసించే విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని అన్నారు ప్రైవేటీకరణ చేస్తే చాలామంది విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని ఈ సందర్భంగా తెలిపారు కార్యక్రమంలో ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం జంగారెడ్డిగూడెం అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు

రాజోలు ప్రజాభూమి ప్రతినిధి



రాజోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీవీ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్కిల్ కార్యాలయము నుండి కోళ్ల వెంకన్న స్మారక చిహ్నం వరకు ర్యాలీగా వచ్చి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణాలర్పించిన 191 మంది వీరుల వీరోచిత గాథలను స్మరించుకున్నారు. కుటుంబం కంటే ప్రజల భద్రతకు విలువని ఇస్తున్న పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజోలు సర్కిల్ పరిధిలోని రాజోలు ఎస్సై రాజేష్, మలికిపురం ఎస్.ఐ పి సురేష్, సఖినేటిపల్లి ఎస్సై కె దుర్గా శేఖర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ చైతన్య విద్యార్థినిలు అధ్యాపకులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ కాంటీన్ లో అన్నదానం చేసిన తుమ్మలపల్లి రమేష్

**తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్విరామంగా నిర్వహణ**

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ కాంటీన్ నిర్వహించారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తుమ్మలపల్లి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ అందరికీ అన్నం పెట్టే డొక్కా సీతమ్మ గారిని మా పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకుంటే మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ పవన్ కళ్యాణ్ ని స్ఫూర్తి గా తీసుకుని తన సొంత ఖర్చులతో ప్రతి మంగళవారం నిర్విరామంగా డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారని, సేవా కార్యక్రమాలను చేస్తున్నారని అన్నారు. ఈరోజు డొక్కా సీతమ్మ కాంటీన్ ద్వారా సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి వాసంశెట్టి సుభాష్ ఔదార్యం

**దేవాలయం అభివృద్ధికి రూ.50 వేలు- ఇరువురికి రూ.20 వేలు సహాయం**



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం.

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తన ఔదార్యాన్ని చాటుకున్నారు. దివ్యాంగుడైన యనమదల కాశీని చూసి చలించిన మంత్రి సుభాష్ అతనికి రూ.10 వేలు రూపాయల చెక్కు ఆర్థికసాయాన్ని అందజేసి తన మానవత్వాన్ని రుజువు చేశారు. అలాగే శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయ దర్శనానికి వచ్చిన మంత్రి సుభాష్ పూజారి దెందులూరి భద్రరాజు కుటుంబ పరిస్థితుల గురించి ఆరా తీశారు. భక్తులు ఇచ్చే విరాళాలతోనే తన కుటుంబ జీవనం సాగిస్తున్నామని పూజారి మంత్రి దృష్టికి తెచ్చారు. తక్షణమే స్పందించిన మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆ పూజారికి రూ.10 వేల రూపాయల చెక్కును ఆర్థిక సాయాన్ని అందజేశారు. కాపవరం గ్రామంలోని షిరి సాయిబాబా దేవాలయం అభివృద్ధి కోసం రూ.50 వేల చెక్కును మంత్రి సుభాష్ అందజేశారు. మంత్రి సేవా దృక్పథాన్ని పలువురు ప్రశంసించారు.

## కార్తీక మాసం వచ్చినందున ప్రయాణికులు వాహన చోదకులు

**పోలీస్ వారి నియమ నిబంధనలను అనుసరించి వ్యవహరించాలి...**

**అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు**

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం



అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా జరుగు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ఆటో డ్రైవర్లు బస్సు డ్రైవర్లు ప్రైవేటుగా దేవస్థానం వారు ఉచితంగా ఏర్పాటు చేసిన తుఫాన్ వెహికల్స్ డ్రైవర్స్ కు అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం కార్తీక మాసం లో అన్నవరం దేవా స్థానానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు, దర్శనాలు చేసుకుంటారు కాబట్టి వాహన చోదకులు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ సంబంధిత డాక్యుమెంట్లు కలిగి ఉండాలన్నారు. అలాగే యూనిఫామ్ కూడా ధరించి ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలను అసలు నడపరాదని ఎస్ ఐ తీవ్రంగా హెచ్చిరించారు. అంతే కాక సత్యనారాయణ స్వామివారిని దర్శనం కోసం వచ్చిన భక్తుల పట్ల ప్రయాణికుల పట్ల గౌరవంగా మెలగాలిట్రాఫిక్ సంబంధించిన నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలని తెలిపారు. దేవస్థానం వారు పెట్టిన నియమాలు పాటించి వారికీ పోలీస్ శాఖ కి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతున్నా వెంటనే పోలీస్ కి సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు చేసే విధంగా అనిపించిన వారి గూర్చి తక్షణమే పోలీసు వారికి తెలియ చేయాలన్నారు. ఎవరైనా భక్తులు ప్రయాణికులు వారి యొక్క విలువైన వస్తువులు ఏమైనా ఆటోలో గానీ వాహనాలలో గాని బస్సులలో గాని మర్చిపోయిన ఎడల వారికి బాధ్యతగా అందజేయాలని చూసించారు. ఆ విషయాన్ని సంబంధిత వ పోలీసు వారికి తెలిపాలన్నారు. ఎక్కడ ఎటువంటి గొడవలు పడరాదన్నారని చూసించారు. నిర్ణయించిన పాసింజర్ల కన్నా ఎక్కువ మందిని ఆటోలలో ఎక్కించరాదని ఆయన హెచ్చిరెంచారు. పై సూచనలు పాటించి ఈ కార్తీకమాసంలో జరిగే ఈ ఉత్సవాలను జయప్రదం చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన లేకుండా రాంగ్ పార్కింగ్లు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి. శ్రీహరి రాజు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు సూచనల మేరకు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ శ్రీహరి బాబు తెలిపారు.

## ఏపీకి గూగుల్ రాకతో గ్లోబల్ కనెక్టివిటీ హబ్ గా మారనున్న విశాఖ

**- మంత్రి కందుల దుర్గేష్**

**- తద్వార ఐటీతో పాటు ఇతర రంగాల్లోనూ వృద్ధికి, ఉపాధికి విస్తృత అవకాశాలుంటాయని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి నిడదవోలు



ఏపీకి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ రాకతో విశాఖపట్నం గ్లోబల్ కనెక్టివిటీ కేంద్రంగా మారనుందని మంత్రి కందుల ప్రజా భూమి నిడదవోలుదుర్గేష్ అన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు ప్రత్యేక దృష్టి సారించి ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ ను ఏపీకి తీసుకొచ్చారని, అది వైజాగ్ లో ఏర్పాటు కాబోతుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఏఐ హబ్, డేటా సెంటర్ ఐటీ రంగంలో ఏపీని శరవేగంగా దూసుకెళ్లేందుకు దోహదపడున్నాయన్నారు. రాష్ట్ర ఐటీ రంగాన్ని మలుపుతిప్పే గేమ్ ఛేంజర్ గా నిలవనున్న ఈ డేటా సెంటర్ 12 దేశాలకు అనుసంధానం చేయబడుతుందని వివరించారు. ఇక్కడ డేటా స్టోరేజీతో పాటు కృత్రిమ మేధా ఆధారిత అప్లికేషన్స్ ను ప్రాసెస్ చేసేందుకు అవసరమైన కంప్యూటింగ్ సదుపాయాల్ని సమకూర్చనుందని, రాబోయే రోజుల్లో డేటా సెంటర్ కు అనుబంధంగా ఏర్పాటయ్యే కంపెనీలతో పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశముందన్నారు. ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికి కూడా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

## కూటమి పార్టీలలో విభేదాలు వార్తకు దుర్గేష్ ఖండన

**-రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు ప్రజా భూమి



నిడదవోలులో కూటమి మధ్య ఎలాంటి తారతమ్య బేధాలు లేవని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. కూటమి అంతా ఒకేతాటిపై నిలబడి ఉందని ఘంటాపథంగా తెలిపారు. నామినేటెడ్ పోస్టుల విషయంలో ప్రతి మండలంలోని కూటమి నాయకులు చర్చించుకున్న అనంతరమే లోతుగా అధ్యయనం చేసి అందరికీ సముచితమని అనుకున్నాకే ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. కూటమిలో విబేధాలు సృష్టించేలా కొన్ని ఛానళ్లు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నాయన్నారు. కూటమిలో వైషమ్యాలు సృష్టిస్తూ వక్రీకరిస్తున్నారని అన్నారు. కూటమిలో విభేదాలు సృష్టించాలనుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి కలిసే ఉంటుంది..కలిసే ఉండి బుద్ధి చెప్తామని స్పష్టతనిచ్చిన మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా కూటమిలో విబేధాలు అన్న వార్తలకు చెక్ పెట్టారు. కొందరు వ్యక్తులు, కొన్ని సంస్థలు వాస్తవాలు తెలుసుకోకుండా అనవసర దుష్ప్రచారాలకు తెరతీయడం మంచి పద్ధతి కాదని, సామాజిక బాధ్యతతో కథనాలు రాస్తే, ప్రసారాలు ప్లే చేస్తే ఎవరైనా హర్షిస్తారని పేర్కొన్నారు. వ్యక్తిగత విద్వేషాలు రెచ్చగొట్టేలా, పార్టీల మధ్య వైషమ్యాలు సృష్టించేలా కుట్ర పూరితంగా అక్కసుతో వార్తా కథనాలు రాయడం జర్నలిజం అనిపించుకోదన్నారు.

## ఆపదలో అండగా.. సీఎంఆర్ఎఫ్ తోడుగా

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు ప్రజా భూమి



ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 49 మంది బాధితులకు రూ. 22,44,616 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ పంపిణీ చేశారు. బాధితులతో మంత్రి దుర్గేష్ మాట్లాడి వారి ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అని,పేదల ఆరోగ్యానికి సిఎంఆర్ఎఫ్ భరోసా ఇస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 437 మందికి రూ. 3,32,45,453 మేర లబ్ధి చేకూర్చామని వెల్లడించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి పేదవానికి అండగా నిలుస్తోందని, ఆర్థికంగా ఇబ్బందులున్న వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. ఏ చిన్న అప్లికేషన్ వచ్చినా కూడా వెంటనే ఆమోదిస్తూ సీఎం తన ఔదార్యాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లకు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న అనంతరం బాధిత లబ్ధిదారులు సీఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే సాయం అందించడంలో మంత్రి కందుల దుర్గేష్ ఎప్పుడు ముందుంటారని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 5.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అంచనా వేశామని, ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ యంత్రాంగాన్ని సిద్ధం చేశారని పేర్కొన్నారు. మిల్లర్లతో చర్చించి ప్రతి గోనె సంచికి రూ.4కు పైగానే చెల్లిస్తున్నామన్నారు. గోనె సంచులకు చిల్లులు లేకుండా నాణ్యతతో కూడినవి అందజేయాలని ఆదేశించామన్నారు. రైతుకు కనీస మద్దతు ధరను రూ.69కి పెంచిందని గుర్తుచేశారు. డొక్కా సీతమ్మ పేరుతో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం విషయంలో ప్రభుత్వం విప్లవాత్మక చర్యలు చేపట్టిందని, ఈ ఏడాది నుండి సన్నబియ్యంతోనే విద్యార్థులకు భోజనం పెట్టనున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. అందుకు సంబంధించి ప్రత్యేకంగా ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మధ్యాహ్న భోజనానికి డొక్కా సీతమ్మ పేరును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించగా సీఎం చంద్రబాబునాయుడు అమలు చేశారని మంత్రి కందుల దుర్గేష్ గుర్తుచేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రామవరం - రాజుపాలెం రహదారి బతుకు గోదారేనా.

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం రామవరం గ్రామం నుండి రాజుపాలెం గ్రామం వరకు గత ప్రభుత్వములో రహదారి విస్తరించి ఉన్న రహదారిని వెడల్పు చేసి తగినన్ని వంతెనలు నిర్మించి పక్కా రహదారి ప్రణాళికను తయారుచేసి గత ప్రభుత్వములో శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు



శరవేగముగా ఆరంభించారు కానీ గత ప్రభుత్వములో ఉన్న ఎమ్మెల్యే ఈ రోడ్డుపై పూర్తి శ్రద్ధ చూపించినప్పటికీ ప్రభుత్వ నిధులు రోడ్డు కాంట్రాక్టర్కు బకాయిలే ఎక్కువ ఉండిపోవడం వల్ల కాంట్రాక్టర్ మధ్యస్థ విడిచిపెట్టి పనులు ఆపు చేయడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు పని ముందుకు పోవడం లేదు దీనికి కూటమి ప్రభుత్వం ఒక ఛాలెంజ్గా తీసుకుని పనులు వెంట వెంటనే పూర్తి చేస్తామని ఆ రహదారి పడవ నా ఉన్న గ్రామాల వారికి భరోసా ఇచ్చి ప్రజలను ఏమార్చి అధికార పగ్గాలు చేపట్టారని పలువురు ప్రతిపక్ష నాయకులతోపాటు ప్రజలు కూడా విమర్శిస్తున్నారు ఈ ప్రాంతాలన్నీ పూర్తిగా వ్యవసాయ ఆధార రైతాంగం మరియు వ్యవసాయ ఉత్పత్తులను బయటకు తరలించాలంటే ప్రధానంగా ఈరహదారి ముఖ్య ఆధారం. ఈ రహదారికుండానే అధికార ప్రతిపక్ష నాయకులందరూ కూడా ఖరీదైన కార్లలో ఏదో విధంగా ప్రయాణాలు చేసేస్తూ ఉన్నారు కానీ సామాన్య ప్రజలు ద్విచక్ర వాహనదారులు మరియు ఆటోలు నడుపుకునేవారు మిక్కిలి ఇబ్బంది పడుతున్నారు అంతేకాకుండా ఆరోగ్యానికి సంబంధించిన ఎటువంటి వైద్యశాలలకు వెళ్లాలన్న ముఖ్యంగా జగ్గంపేట రావాలంటే ఏ రహదారి ప్రాణాంతకంగా మారింది అని



ప్రజలు మిక్కిలి బాధపడుతున్నారు పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసిన నాయకులకు విజ్ఞప్తి చేసిన ముందు కాంట్రాక్టర్కు బకాయిల చెల్లించనిదే పని ఆరంభం కాదని కుంటి సాకులతో ప్రజలను మభ్యపెడుతున్నారు కనీసం ఆ గోతులను పూడ్చి సామాన్య జీవనానికి అనుకూలంగా ప్రభుత్వము సహకరించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ఘనంగా దీపావళి పండుగ



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల ప్రజలు దీపావళి పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఇల్లు శుభ్రం చేసుకొని, పవిత్ర స్నానాలు చేసి, కొత్త బట్టలు ధరించి, లక్ష్మీ దేవికి పూజలు చేసి, పరమాన్నం, బూరెలు, పులిహోర తదితర పిండి వంటలు నైవేద్యంగా సమర్పించి పూజలు నిర్వహించారు. అదేవిధంగా రాత్రి సమయంలో పిల్లలు పెద్దలు, మహిళలు ఇంటి ముందు దీపాలు వెలిగించి, వారు తెచ్చుకున్న దీపావళి టపాసులను కాల్చి వేడుకను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకున్నారు. దీపావళి పండుగను జరుపుకోవటానికి పురాణాలలో అనేక కథలు సూచించ బడ్డాయి, దీపావళిని చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, ముఖ్యంగా శ్రీరాముడు రావణుడిని సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా, అలాగే శ్రీకృష్ణుడు నరకాసురుడిని సంహరించిన విజయాన్ని పురస్కరించుకుని ప్రజలు ఆనందంతో సంబరాలు జరుపుకుంటారు.

## వెంకన్న ఆలయ అభివృద్ధి పనులు కోసం కమిషనర్ ను కలిసిన బండారు

**దేవాదాయశాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ తో చర్చించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.....**



ఆత్రేయపురం ప్రజా భూమి ప్రతినిధి

కోనసీమ తిరమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తుల తాకిడి రోజురోజుకు పెరుగుతుండడం, శనివారం రోజు స్వామివారి దర్శనానికి వివిధ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు వస్తున్న నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనులు కూడా అదే రీతిలో జరిగేలా వెంటనే అనుమతులు ఇవ్వాలని దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. విజయవాడ గొల్లపూడిలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రన్ మోహన్ను ఎమ్మెల్యే బండారు సత్యానందరరావు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కోనసీమ తిరుమల ఏడువారాల వెంకన్న ఆలయం వద్ద చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయనతో చర్చించారు. అదేవిధంగా అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులను వెంటనే మంజూరు చేసి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు,ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరావు పాల్గొన్నారు.


## ద్రాక్షారామం కార్తీకమాసం ఏర్పాట్లపై మంత్రి సుభాష్ సమీక్ష

**భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశాలు.**



ప్రజాభూమి ప్రతినిధి, రామచంద్రపురం.

దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ద్రాక్షారామ శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానములో కార్తీక మాసం ఏర్పాట్ల పై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కార్తీక మాసంలో బక్షుల తాకిడి పెరిగే అవకాశాలు ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఇబ్బంది పడకుండా మంచినీళ్లు, మజ్జిగ సదుపాయం, చిన్నపిల్లలకు పాలు ఇచ్చే ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఎండ తగలకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు, భద్రత దృశ్య తగు ఏర్పాట్లు చేయాలని మంత్రి సుభాష్ తగు ఆదేశాలు జారీ చేశారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో కార్తీక మాసం ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ అఖిల, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి రఘువీర్, దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని, ద్రాక్షారామం గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ,కూటమి పార్టీ నాయకులు, అర్చకులు, వివిధ శాఖల అధికారులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి

సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,276.81 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4,292.28 ఎకరాల గుర్తింపు పూర్తి కాగా, పెండింగ్ ఉన్న 984.53 ఎకరాల భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని భూసమస్యల పరిష్కరించాలని, పూర్తి అయిన భూములకు సంబంధించి లీజు అగ్రిమెంట్ కూడా చేపట్టాలన్నారు. వీలైనంత వరకు రైతులను ఒప్పించి భూ సేకరణ చేయాలని, సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. నెలాఖరు నాటికి మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా భూముల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టుపై గుంతకల్లు ఆర్డీఓ, గుత్తి తహసీల్దార్, తదితరులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టు భూముల గుర్తింపు సర్వే చేపట్టాలన్నారు. గుత్తి మండలంలోని బేతేపల్లి, ఊటకల్లు, ఊబిచర్ల, కరడికొండ, ధర్మపురం గ్రామాల పరిధిలో 2535.66 ఎకరాల భూమి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుత్తి తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## కరువు భత్యం ఉత్తర్వులను సవరించాలి

### - యూటీఎఫ్ జిల్లా నేతల డిమాండ్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి:

ఉద్యోగ, ఉపాధ్యాయులకు అరియర్స్ ను పిఎఫ్ అకౌంట్ లో తక్షణమే జమ చేయాలని, సిపిఎస్ ఉద్యోగులకు 90 శాతం నగదు, పెన్షనర్లకు తక్షణం నగదు చెల్లించాలని, అరియర్ కు సంబంధించిన డీఏ ఉత్తర్వులు సవరించాలని యూటీ ఎఫ్ జిల్లా నాయకులు రాఘవేంద్ర, రాజ్ కుమార్ రామాంజనేయులు ప్రభుత్వాన్ని ప్రకటన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు, పెన్షనర్లకు 2024 జనవరి నుండి ఇవ్వాల్సిన కరువు భత్యం (డిఏ)3.64 శాతం అక్టోబరు నుండి చెల్లించాలని జీఓ 60,61 విడుదల చేసింది. కానీ 2024 జనవరి నుండి చెల్లించాల్సిన 21నెలలు బకాయిలు ఉద్యోగులు రిటైర్ అయ్యాక చెల్లిస్తామని జీఓ 60 జారీ చెయ్యడం సరి కాదు. పెన్షనర్లకు 2027-28 సంవత్సరంలో చెల్లించాలని జీ ఓ 61 జారీ చేశారు. ఇటువంటి జీ ఓలు విడుదల చెయ్యడం అంటే ఉద్యోగులను,ఉపాధ్యాయులను మోసం చెయ్యడం లానే భావించాలి. ఇటువంటి జీ ఓల మూలంగా ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని భవిష్యత్తులో సకాలంలో ప్రభుత్వాలు ఉద్యోగులకు డి ఎ చెల్లించకుండా ప్రభుత్వాలు తాత్సారం చేసే వీలుంది కావున భవిష్యత్ ఉద్యమాలకు ఉద్యోగులు,ఉపాధ్యాయులు సన్నద్ధం కావాలని కోరారు.

## గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా ప్రకటించాలి

### - గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి డిమాండ్

ప్రజాభూమి, గుంతకల్లు ప్రతినిధి(గుత్తి):



2 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన గుత్తి కోటను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ మంగళవారం కోటపైన పర్యాటకు లు గుత్తి కోట సంరక్షణ సమితి నాయకులు కలసి ట్రెక్కింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమితి ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శిథిలమైన కట్టడాలను తక్షణమే పునః నిర్మించి, హరిత హోటల్ ఏర్పాటు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. కోట పై రో ప్ వే ఏర్పాటుచేసి రోడ్డు వేయాలని కోట చరిత్ర ప్రచారం చేయాలని ఇదివరలో తాము విన్నవించా మన్నారు. అధికారులు పంపిన ప్రతిపాదనలు బుట్ట దాఖలు చేసినట్లు ఆలోచించారు.అత్యంత పురాతనమైన అద్భుతమైన శిల్పకళా కోటగోడ,పురాతనమైన దేవాలయాలు గుర్రపు ఏనుగు శాలలను అభివృద్ధి పర్చాలన్నారు. రెండువేల సంవత్సరాల చరిత్ర ఏనుగు గుర్రపు శాలలు, రంగమంటపాలు చీకటి గుహలు కలిగిన గుత్తి కోటను అభివృద్ధి పరిస్తే టూరిజం అభివృద్ధి జరుగుతుందన్నారు. గుత్తి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల మేర కోటను సూచిస్తూ కోటపైన పురాతన కట్టడాల చరిత్రను వివరిస్తూ బోర్డులను, గుత్తి కోట పైన నీళ్లు, కోట వద్ద పార్కులు, శిథిలమైన కట్టడాలను పునర్నిర్మితం చేసి హరిత హోటల్ ఏర్పాటుచేయాలని కోరారు. కోటపైన రోప్ వే ఏర్పాటు కోసం ఇంతకముందే ప్రతిపాదనలు పంపారు కనుక వాటిని అమలు చేయాలన్నారు..కోట అబివృద్ధి పై నిర్లక్ష్యం చేస్తే ఆందోళనలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి ప్రతినిధులు కోటేశ్వర రావు, ప్రభాకర్, బాల చంద్ర, సీతారాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాలుడికి ఆర్థిక సాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణానికి చెందిన ఓ బాలుడు అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రి లో చికిత్సలు పొందుతుండగా విషయం తెలుసుకున్న ఏ.హెచ్.ఓ సంస్థ ప్రతినిధులు ఆర్థిక సహాయం అందించి తమ వంతు మానవత్వం చాటుకున్నారు.పట్టణంలోని సడ్లపల్లిలో నివాసముంటున్న హరి, చంద్రకళ దంపతులు సోమందేపల్లి దగ్గర కియా పరిశ్రమలో చిరుద్యోగం చేస్తున్నారు. వీరి బాలు అనే కుమారుడు అనారోగ్యంతో బెంగళూరులో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఇంట్లో ఉన్న బంగారం, ఇల్లు తాకట్టు పెట్టి చికిత్స చేయిస్తున్నారు. అయినా రోగం నాయక కాలేదు ఇంకా డబ్బులు అవసరమని డాక్టర్లు చెబితే ఈ విషయం తెలుసుకున్న ఏహెచ్ఓ ఫౌండేషన్ సభ్యులు రూ. 25,200 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఏహెచ్ఓ ఫౌండేషన్ సభ్యులకు రుణపడి ఉంటామన్నారు, ఇంకా అవసరమైతే తమ బంధువులకు మిత్రులకు ఈ విషయాన్ని చేరవేసి మరింత ఆర్థిక సహాయం అందజేస్తామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ హెచ్ ఓ ఫౌండేషన్ సభ్యులు వెంకటేష్, ప్రదీప్, సాయి చరణ్, కృష్ణవేణి, గౌతమి, సునీత, బాబా సుహేల్ తదితరులు పాల్గొన్నారు.

## శస్త్రచికిత్స చేయించుకున్న బాలుడిని ఫోన్ లో పరామర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

### -ధర్మవరం ప్రజలకు ఏ ఆపదొచ్చినా నేనున్నానని మరువకండి : మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాభూమి, ధర్మవరం





ధర్మవరం ప్రజలు తనను ఎంతో నమ్మకంతో ఎన్నికల్లో గెలిపించారని, వారికి ఏ ఆపదొచ్చినా తాను అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ భరోసా కల్పించారు. తాడిమర్రి మండలం పిన్నదరికి చెందిన సాకే విగ్నేష్ ను మంత్రి ఆదేశాల మేరకు ఆయన నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు పరామర్శించారు. సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో గత నెల 25న నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పిన్నదరి గ్రామానికి చెందిన సాకే విగ్నేష్ (3 సంవత్సరాలు) అనే బాలుడికి గుండె సంబంధిత అత్యవసర చికిత్స అవసరం ఉండటంతో, మంత్రి చొరవతో తిరుపతి శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ కేర్ సెంటర్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం బాలుడు విజయవంతంగా శస్త్రచికిత్స పొందిన అనంతరం డిశ్చార్జ్ అయ్యి ఇంటికి చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మంగళవారం పిన్నదరి గ్రామానికి వెళ్లి బాలుడి కుటుంబాన్ని పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బాబు ఆరోగ్యం క్షేమంగా ఉందని మంత్రికి నివేదించారు. అనంతరం మంత్రి వెంటనే ఫోన్ కాల్ ద్వారా బాలుడు అతని తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా వారికి ఎన్డీఏ కార్యాలయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మంత్రి సత్య కుమార్ యాదవ్ రాసిన లేఖను ఆ కుటుంబానికి అందించారు . లేఖలో మంత్రి ఇలా పేర్కొన్నారు... మీ బాబు సాకే విగ్నేష్ తిరుపతి లోని శ్రీ పద్మావతి చిల్డ్రన్ హార్ట్ కేర్ సెంటర్ ఆసుపత్రిలో గుండె శాస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసుకుని డిశ్చార్జ్ చేయబడి మీ ఇంటికి చేరుకున్నారని శుభవార్త తెలుసుకొని నేను ఎంతో ఆనందించాను. నా మీద నమ్మకంతో ధర్మవరం ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన మీకు ఎంత సేవ చేసినా అది ఉడతా భక్తి సాయమే మీ బాబు పరిపూర్ణ ఆరోగ్యంతో పది కాలాలపాటు సంతోషంగా ఉండాలని నా ఆకాంక్ష. మా సంస్కృతి సేవా సమితి, ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం మీకు ఎల్ల వేళలా వెన్నుదునుగా నిలుస్తాయి. మున్ముందు మీ కుటుంబం సంపూర్ణమైన ఆరోగ్యం ఆనందకర జీవితం గడపాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రామ్మోహన్, ధర్మవరం రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, కూటమి నాయకులు విశ్వనాథ్, కేశవ నారాయణ, కిరణ్ కుమార్, సదా శివ, రమణ, రాజు, శ్రీనివాసులు, ఆకులేటి వీరనారప్ప, పోతుకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును చేదించిన పోలీసులు

### -ఇద్దరు అరెస్ట్- ద్విచక్ర వాహనం స్వాధీనం -నిందితుల్లో మరో ఇద్దరు మైనర్లు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని అప్పలకుంట గేట్ వద్ద జరిగిన హత్య కేసును చేదించినట్లు హిందూపురం డీఎస్పీ కెవి మహేష్ తెలిపారు. ఇందుకు సంబంధించి బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రం గౌరిబిదనూరుకు చెందిన పవన్ కుమార్ ఈ నెల 13వ తేదీన హత్యకు గురయ్యారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు హిందూపురం రూరల్ సీఐ చంద్ర ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని దర్యాప్తు కోసం నియమించారు. దర్యాప్తులో భాగంగా హిందూపురం రూరల్ మండలం హనుమేపల్లికి చెందిన పి.ఆంజనేయులు, సంతవిధునూరుకు చెందిన ఆకర్ష్ లతో పాటు మరో ఇద్దరు మైనర్ల అరెస్టు చేసినట్లు తెలిపారు. హతుడు పవన్ కుమార్ మద్యం మత్తులో ఉండగా అతని వద్ద డబ్బులు అధికంగా ఉంటాయని భావించిన ఇద్దరు మైనర్ బాలురు అతన్ని నమ్మించి కల్లు తాగేందుకు పిలుచుకుని వెళ్లారు. ఆ ఇద్దరు బాలురు పవన్ కుమార్ వద్ద డబ్బు, వెండి చైను దొంగలించేందుకు ప్రయత్నించారు. దీంతో పవన్ కుమార్ ఎదురు తిరిగాడు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరు బాలురు తమ వద్ద ఉన్న ఇనుపరాడ్ తో పవన్ కుమార్ తలపై కొట్టి అక్కడే ఉన్న బీరు బాటిల్ ను పగలగొట్టి డొక్కా, మెడ భాగంపై పొడిచి అతని మెడలో ఉన్న వెండి చైను, రూ.2500 నగదు, ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లారు. ఈ విషయాన్ని తమ స్నేహితులైన ఆంజనేయులు, ఆకర్ష్ లకు తెలియజేశారు. వారిద్దరూ ఇచ్చిన సలహా మేరకు వారితో పాటు పవన్ కుమార్ ను గుర్తుపట్టకుండా శరీరంపై కట్టె పుల్లలు, పెట్రోల్ పోసి గుర్తుపట్టని విధంగా కాల్చారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు సాగించినట్లు తెలిపారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అరెస్టు చేయడంతో పాటు వారి నుండి ద్విచక్ర వాహనం, వెండి చైను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. హత్య కేసును చేదించడం పట్ల సిఐ తదితర సిబ్బంది డి.ఎస్.పి అభినందించారు. ఈ సమావేశంలో సిఐలు చంద్ర ఆంజనేయులు, రాజగోపాల్ నాయుడు, జనార్ధన్, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపై బిజెపి నాయకులు ఆగ్రహం- 2.0కే పరిమితం చేసి ముగిస్తాం

- ప్రజలు రాజకీయ సమాధి కట్టేందుకు సిద్ధం-కేతిరెడ్డి అవినీతి, దౌర్జన్యాలపై - బిజెపి ఫైర్
- 39 రోజుల్లో ఓటమి - కేతిరెడ్డిపై ప్రజా వ్యతిరేకతకు నిదర్శనం - బిజెపి నాయకులు
- నా భూమిని దౌర్జన్యంగా కేతిరెడ్డి దోచుకున్నారు బాధితులు బీరే సోమశేఖర్

ప్రజాభూమి, ధర్మవరం




ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నీ బెదిరింపులు దౌర్జన్యాలు అక్రమాలకు చెక్ పెట్టాలనే ప్రజలు గత ఎన్నికలలో గుణపాఠం చెప్పారు.. ఇప్పుడు 3.0 అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నావ్.... మిమ్ములను 2.0 కే పరిమితం చేసి మీకు రాజకీయ సమాధి కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని తెలుసుకోకపోవడం మీ అజ్ఞానానికి నిదర్శనమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేష్, పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, తాడిమర్రి మండల అధ్యక్షులు రామ్మోహన్, పోతుకుంట రాజు, న్యాయవాది చంద్రమౌళి, ముత్యాల గౌడ్, భక్తవత్సల నాయుడు మాట్లాడుతూ.. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తూ 3.0 అంటూ తనను ఓడించిన ప్రజలపై అధికారం తీర్చుకోవడానికి ఉవ్విళ్లూరుతున్నారని అయితే మీ అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు , దోపిడీలను చూసిన ప్రజలు మిమ్ములను 2.0 కే పరిమితం చేసి రాజకీయ సమాధి చేయడానికి సిద్ధంగా ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఏపీలోనూ, బిజెపి పార్టీ పరంగా, రాజకీయపరంగా గుర్తింపు ఉన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ ను సత్య అంటూ సంబోధచడం నీ రాజకీయ అవివేకానికి ఇంతకంటే నిదర్శన మేముందన్నారు. 39 రోజుల్లో నే ఈ ప్రాంతానికే పరిచయం లేని సత్య కుమార్ యాదవ్ నీ పైన పోటీ చేసి గెలవడం చూస్తుంటే నీ పైన ప్రజల్లో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో ఇంతకంటే నిదర్శనం ఏముందంటూ వారు పేర్కొన్నారు. ప్రజలకు మంచి చేసి అభిమానం పొందాలి కానీ నీలాగా ఓడించిన ప్రజలపై ప్రతీకరం తీసుకోవడానికి మూడోసారి గెలుస్తానని పేర్కొనడం మీ అహంకారానికి ఇంతకంటే నిదర్శనం ఏముందన్నారు. గుడ్ మార్నింగ్ పేరుతో ఎన్ని అక్రమాలకు పాల్పడలేదు... కనిపించిన ఖాళీ స్థలాలన్నీ నొక్కేసావు. ఆర్థికంగా అట్టడుగున ఉన్న నీవు ప్రజల సొమ్మును దోచేసి దాదాపు 5వేల కోట్లకు పడగలెత్తావ్... నీలాంటి అవినీతిపరున్ని మళ్లీ రానిస్తే ధర్మవరం అతలాకుతలమే నన్నారు. భవిష్యత్తులో కూడా ధర్మవరంలో అందులోనూ మీకు భవిష్యత్తు లేదని విషయాన్ని నిర్ధారించుకున్న మీ పార్టీ వారే ధర్మవరం వైసీపీ టికెట్ కోసం ఇప్పటికే పావులు కదుపుతున్నారు విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బీసీలపై చిన్నచూపు చూడడమే కేతిరెడ్డి నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. తన పక్కన బీసీలు కూర్చుంటే అవమానకరంగా భావించే కేతిరెడ్డి కి మాట్లాడే హక్కు లేదన్నారు. గత ఐదేళ్లలో కేతిరెడ్డి చేసిన అభివృద్ధి చూస్తే అంతా అవినీతి, అక్రమాలు, భూ దందాలు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులేనన్నది అందరికీ తెలిసిందే అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ అవినీతికి తావు లేకుండా ధర్మవరాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని వారు పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు నిధులు తీసుకొచ్చి ధర్మవరం అభివృద్ధికి మంత్రి కృషి చేస్తుంటే వాటిని ఓర్వలేక వైసిపి విమర్శలకు దిగడం విచారకరమన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగితనం తగ్గించడం కోసం పెద్ద పెద్ద సాఫ్ట్వేర్ కంపెనీలను సైతం తీసుకొచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తున్న ఘనత సత్యకుమారిదేనన్నారు. అభివృద్ధి చేస్తున్న మంత్రికి అండగా నిలవాల్సింది పోయి విమర్శలు చేయడం వైసిపి దిగజారుడు విధానానికి నిదర్శనమన్నారు. వైసిపి కల్తీ మద్యం తయారు చేయించి వాటిని కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి ప్రయత్నించడం మీ అధికార ఆకాంక్షకు నిదర్శనమన్నారు.

**నా భూమిని దౌర్జన్యంగా లాక్కొని అక్రమ కేసులు బనాయించారు... బాధితుడు బీరే సోమశేఖర్**

బత్తలపల్లి లోని తనకు చెందిన రూ. 20 కోట్లు విలువ చేసే 7 ఎకరాల భూమిని కేతిరెడ్డి, ఆయన అనుచరులు దౌర్జన్యంగా లాక్కున్నారని బాధితుడు బీరే సోమశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేతిరెడ్డికి ఆయన అనుచరులకు నా గోడు,మా కుటుంబ సభ్యుల గోడు తగిలే గత ఎన్నికలలో ఘోరమైన ఓటమిని చవిసూరన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే గుణపాఠం తప్పదని ఆయన జ్యోస్యం చెప్పారు. కేతిరెడ్డి నా భూమి కాజేయలేదని చెబితే బహిరంగ చర్చ కు సిద్ధమని సవాల్ విసిరారు. ఆఖరుకు స్మశాన స్థలాన్ని దోచుకున్న నిన్ను ఆదరించడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు.

## అమరుల ఆశయాల స్ఫూర్తితో పునరంకితమవుదాం -అమరవీరుల దినోత్సవంలో డీఎస్పీ మహేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దేశ భద్రత, సమాజ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల అశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని డీఎస్పీ మహేష్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలో రహమత్ పురంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసుల వేషదారణ లో చిన్నారులతో కలిసి పోలీసులు పట్టణంలోని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీయస్పీ మహేష్ మాట్లాడుతూ, 1959 అక్టోబర్ నెల 21న లడక్ ప్రాంతంలో మన దేశ సిఆర్పిఎఫ్ బలగాలకు చైనా దళాలకు మాతృభూమి కోసం భీకర యుద్ధం జరిగిందన్నారు. ఆ సందర్భంగా పది మంది జవానులు వీర మరణం పొందారని, వారి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇదే రోజున పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. వారం రోజుల పాటు పోలీసు శాఖ పనితీరు, పోలీసుల విధులు, పోలీసులు వినియోగించే ఆయుధాల ప్రదర్శన, రక్తదాన శిబిరం, లాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించి భావి భారత పౌరులైన విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాట వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి మెమొంటోలు ఇచ్చి సత్కరిస్తామన్నారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు దళాల పాత్ర కీలకమని, శాంతి భద్రతల పరిరక్షణ, తీవ్రవాదులు, ఉగ్రవాదులు, మత ఛాందసవాదులు, అసాంఘిక శక్తుల నుంచి సామాన్య మానవులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు తమ ప్రాణాలను ఫణంగా పెడుతున్నారన్నారు. ప్రతి పోలీసు మనదేశానికి వెన్నెముక లాంటి వాడని, దేశ అంతర్గత శత్రువులు. బహిర్గత శత్రువు ల నుంచి సామాన్య మానవున్ని కాపాడుతున్నామన్నారు. ఒక బహిరంగ సభ కాని, పరీక్షలు కాని ఏ ఇతర ర్యాలీలు, వగైరాలైనా పోలీసు సహకారం లేకుండా సాఫీగా నిర్వహించేందుకు అసాధ్యమౌతోందన్నారు. ప్రభుత్వ సేవకులుగా ప్రజల రక్షణ, భద్రతకు ఢోకా లేకుండా ప్రాణాలకు సైతం వెనుకాడకుండా, ప్రజలతో స్నేహపూర్వకంగా ఉంటామన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించాలంటే పోలీసులు సమర్ధ విధులు నిర్వర్తించాల్సిందేనన్నారు. వృత్తిపరమైన నైపుణ్యాలను పెంచుకొని ప్రజలతో మమేకమై ఎంతటి సవాళ్ళనైనా ధీటుగా ఎదుర్కొని రాబోయే రోజుల్లో ప్రాణ త్యాగాలకు వెనుకాడమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, అంజినేయులు, జనార్దన్, ఎస్ఐలు, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

### విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి - జేఎన్టీయూ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్సీ





ప్రజాభూమి పులివెందుల

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జేఎన్టీయూ కళాశా లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ కాలేజ్ లోని బాలుర వస తి గృహం బాయ్స్ హాస్టల్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెస్‌లోని ఆహార నాణ్యత, వసతుల నిర్వహణ,సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు అందుతున్నా యా, ఆహార పదార్థాల నాణ్యత ఏ విధంగా ఉందనే విషయాలను వారిని అడిగి తెలుసుకు న్నారు. కొంతమంది విద్యార్థులు ఆహార నాణ్యత పై ఫిర్యాదులు చేశారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసిభోజనం చేసిన అనంతరం, ఆహార నాణ్యతలో లోపాలను గుర్తించి మెస్ ఇన్చార్జి, ప్రిన్సిపల్‌తో మాట్లాడి వెంటనే మెరుగు దల చర్యలు చేపట్టాలని తగు సూచనలు చేశారు.విద్యార్థుల భవిష్యత్తు వారు నాణ్యమైన ఆహారం తీసుకోవడం వారి ఆరోగ్యం, చదువుపై ప్రభావం చూపుతుందన్నారు. విద్యార్థుల వసతులు పై ఎలాంటి అలసత్వం, నాణ్యత లోపం ఉన్నా సహించేది లేదని, మెనూను కచ్చితంగా పాటించా లని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం అందించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే సహించబోమ ని అధికారులను హెచ్చరించారు.వంట పాత్రలు, పరిశుభ్రత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అంతేకాక, విద్యార్థులు నివసించే హాస్టల్ గదులు, పరిసరాలు, టాయిలెట్లు, మంచినీరు సదుపాయా లను కూడా పరిశీలించి, ఎప్పటికప్పుడు పూర్తి స్థాయి పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి. విష్ణువర్ధన్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ శేష మహేశ్వరమ్మ మెస్ మేనేజర్ మురళి , అన్ని విభాగాల హెచ్.ఓ.డి.లు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధాశ్రమంలో దీపావళి సంబరాలు

### - మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్.యోగీశ్వర బాబు



ప్రజాభూమి, వేంపల్లె

అనాధ వృద్ధాశ్రమంలో దీపావళి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. దీపావళి పండుగను పురస్కరించుకుని స్థానిక పాత గండి రోడ్డు నందు గల మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమం లో వృద్ధుల మధ్య దీపావళి సంబరాలు జరుపుకున్నారు. వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధుల చేత కాకరొత్తులు, చిచ్చు బుడ్డీలు వెలిగించి వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపారు. అనంతరం మానవతా మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు మాట్లాడుతూ దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం మాత్రమే కాదు, మనసుల్లోనూ వెలుగులు నింపే పండుగ అని డాక్టర్ యోగీశ్వర బాబు అన్నారు. సమాజంలో ప్రేమ, సానుభూతి, మానవత అనే విలువలను నిలబెట్టే సందర్భమే ఈ పండుగ అని వివరించారు. అనాధ వృద్ధులు కూడా సమాజంలో భాగమే అని, వారిని నిర్లక్ష్యం చేయకుండా ఆదరించడం ద్వారా నిజమైన మానవత్వం ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు వృద్ధులకు ఆనందాన్ని అందించడమే కాకుండా, మనలోని మానవత్వాన్ని మేల్కొలుపుతాయి. మనం వారిని గుర్తించి ప్రేమ చూపించగలిగితే, అదే నిజమైన దీపావళి వెలుగు అని అన్నారు. భవిష్యత్తులో మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి పండుగను ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించాలనే ఉద్దేశం వ్యక్తం చేశారు. వృద్ధులకు వైద్య సాయం, కంటి పరీక్షలు, అవసరమైన మందులు అందించే కార్యక్రమాలను కూడా త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ యోగీశ్వర బాబుకు, మానవతా కుటుంబ సభ్యులకు వృద్ధులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఛైర్మన్ బి.చక్రపాణి రెడ్డి, డాక్టర్ రంగయ్య, బాలాజీ, సుభాష్, సతీష్, చలపతి, గురుప్రసాద్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల్లో పోలీసు వ్యవస్థ కీలకం

### - జనసేనపార్టీ నేత దాసరి రవిశంకర్




ప్రజాభూమి, కడప

ప్రజాస్వామ్యం పరిరక్షణ, శాంతిభద్రతల విషయంలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ కొనియాడారు. ప్రజల ధన, మాన, ప్రాణాల ను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద ఆయన పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ పోలీసు యూని ఫార్మ్ కు సమాజం లో అత్యంత గౌరవం ఉందన్నారు. పోలీసు శాఖలో విధులు సంక్లిష్టంగా ఉంటాయన్నారు. దేశానికి సైనికులు, పోలీసు వ్యవస్థ రెండు కళ్ళు వంటివని అన్నారు. ఆ కళ్ళు బాగున్నపుడే సమాజం సురక్షితంగా ఉంటుందన్నారు. సైనికులు దేశ సరిహద్దుల్లో, పోలీసులు దేశంలోని అంతర్గత శాంతిభద్రతల సంరక్షణకై విధి నిర్వహణ చేస్తూ ప్రజలు ప్రశాంతంగా జీవించేలా కృషి చేస్తున్నారన్నారు. ఈయన వెంట నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సిఐ సీతారాంరెడ్డిని సన్మానించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల అర్బన్ సీఐ సీతారాంరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం వైకాపా నాయకులు గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ఛైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, మాజీ ఛైర్మన్ రసూల్, మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, బాల అశ్వర్థరెడ్డి, చలపతి ,ఎల్లారెడ్డి, తదితరులు ఆయనను అర్బన్ పోలీస్ స్టేషన్లో కలిసి దుశ్శాలవాతో సత్కరించి,పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐ సీతారాంరెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్టు వారు ఆకాంక్షించా రు. అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన కేకును ఆయన కట్ చేసి పంపిణీ చేశారు.



## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి: ఒంటిమిట్ట సీఐ బాబు

### వాగులు, వంకలు, సోమశిల వెనుక జలాల సమీపానికి వెళ్లవద్దని హెచ్చరిక



ప్రజా భూమి ఒంటిమిట్ట:

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సిద్ధవటం సీఐ బాబు పిలుపునిచ్చారు. వర్షాలు మరింత కొనసాగే అవకాశమున్న నేపథ్యంలో ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు ప్రజల భద్రత దృష్ట్యా వాగులు, వంకలు, కాలువలు, సోమశిల వెనుక జలాల పక్కనికి వెళ్లరాదని సూచించారు. ముఖ్యంగా సిద్ధవటం పెన్నా నది పరిసరాల్లో నీటి మట్టం పెరుగుతున్నందున, ఆ ప్రాంతానికి ఎవరైనా కొత్తగా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు అలానే విద్యుత్ స్తంభాలు, వృక్షాలు, పాతగృహాల వద్ద కూర్చోకూడదని, వాటి కింద నిలబడడం ద్వారా ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నందున అత్యవసరంగా తప్పించుకోవాలని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం వల్లే అనర్థాలను నివారించగలమని సీఐ బాబు పేర్కొన్నారు సామూహిక భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ఏదైనా అనుమానాస్పదమైన పరిస్థితులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రభుత్వ విపత్తు నిర్వహణ విభాగం మార్గదర్శకాలను పాటిస్తూ సహకరించాలని, ప్రజల జీవితం విలువైనదని గుర్తుంచుకోవాలని ఆయన స్పష్టంచేశారు.

## విద్యార్థి ఉద్యమాల నుంచి రాష్ట్ర నాయకత్వం వరకు భద్రంపల్లె గుజ్జుల ఈశ్వరయ్య విజయ గాథ!



ప్రజా భూమి తొండూరు:

విద్యార్థి ఉద్యమాల నుంచి ప్రజా పోరాటాల దాకా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆంధ్రప్రదేశ్ కొత్త రాష్ట్ర కార్యదర్శిగా గుజ్జుల ఈశ్వరయ్య నియమితులయ్యారు. కడప జిల్లా తొండూరు మండలం భద్రంపల్లె గ్రామానికి చెందిన బాలమ్మ, ఓబన్న దంపతుల కుమారుడైన ఈశ్వరయ్య చిన్న వయసులోనే విద్యాపట్ల ఆసక్తి, సామాజిక చైతన్యం కలిగి ఎదిగారు. ప్రాథమిక విద్యను ప్రొద్దుటూరు అన్నమ్మ హాస్టల్‌లో పూర్తి చేసిన ఆయన, కడప రామకృష్ణ కళాశాలలో ఇంటర్, కడప ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ, తిరుపతి ఎస్‌వీ విశ్వవిద్యాలయంలో పీజీ, అలాగే కడప బసవతారక లా కాలేజీలో న్యాయ విద్య పూర్తి చేశారు. విద్యార్థి దశలోనే ఉద్యమాల వైపు ఆకర్షితుడైన ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ కార్యదర్శిగా సేవలందించారు. అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జాతీయ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలు, నిరుద్యోగం, ప్రజా హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారు.



### ప్రజా సేవలో అచంచల పోరాటం

సిపిఐ కడప జిల్లా కార్యదర్శిగా మూడు సార్లు సేవలందించిన ఈశ్వరయ్య, పేదల ఇళ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, మౌలిక సదుపాయాల కోసం నిరంతర ఉద్యమం చేశారు. కడప ఉక్కు పరిశ్రమ స్థాపన, నీటిపారుదల ప్రాజెక్టుల సాధన, కరోనా సమయంలో సేవా కార్యక్రమాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడిగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడిన ఆయన, చండీగఢ్‌లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభల్లో జాతీయ సమితి సభ్యుడిగా ఎన్నికయ్యారు. అనంతరం ఒంగోలులో జరిగిన సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, జాతీయ నాయకులు రామకృష్ణ పాండా, కే. రామకృష్ణ సమక్షంలో ఆయనను ఏకగ్రీవంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

### సాధారణ విద్యార్థి నుంచి రాష్ట్ర నాయకుడిగా ఎదిగిన ప్రేరణాత్మక గాథ

గుజ్జుల ఈశ్వరయ్య కథ అనేది ఒక సామాన్య విద్యార్థి నిబద్ధత, పోరాటస్ఫూర్తి, ప్రజా సేవ తపనతో రాష్ట్ర నాయకత్వ స్థాయికి ఎలా ఎదగవచ్చో చూపించే స్ఫూర్తిదాయక ఉదాహరణ.

## రామలింగేశ్వర స్వామిని తాకిన సూర్య కిరణాలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ రామ లింగేశ్వర స్వామిని సూర్యకిరణాలు తాకడంతో భక్తులు పరవశించిపోయారని ఆలయ ప్రధాన అర్చకులు మధు శర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్తీకమాసం ముందు రోజు మరియు మహాశివరాత్రి రోజులలో స్వామివారిని సూర్య కిరణాలు తాకడం ఈ ఆలయం ప్రత్యేకత కానీ పేర్కొన్నారు స్వామి వారిని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలచడంతో కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం అన్నారు. 22వ తేదీ నుండి కార్తీక మాసం ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి అన్నారు.

## రాజంపేటలో కొత్త విద్యా మందిరానికి శ్రీకారం

### - పార్లమెంట్ సభ్యుడు శ్రీ సీఎం రమేష్ చేతుల మీదుగా ప్రారంభం



ప్రజాభూమి ఒలిమిట్ట:

రాజంపేట పట్టణంలోని సరస్వతి విద్యా మందిర్ పాఠశాల కొత్త భవన సముదాయం శుభప్రారంభాన్ని చూచింది. కేంద్ర రైల్వే బోర్డు ఛైర్మన్ మరియు అనకాపల్లి లోకసభ సభ్యులు శ్రీ సీఎం రమేష్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరై భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువాలు కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించారు పాఠశాల భవనాల నిర్మాణానికి రూ. 20 లక్షల పార్లమెంటరీ ఎంపీ ఎల్ డీఏస్ నిధులను మంజూరు చేసిన శ్రీ రమేష్ గారికి, సరస్వతి విద్యా మందిర్ యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. విద్యారంగ అభివృద్ధిపై ఆయన చూపిన ఆసక్తిని కొనియాడింది ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య, మండల టిడిపి సీనియర్ నాయకులు మామిళ్ల ఈశ్వరయ్య, యువ నాయకులు వినోద్ రెడ్డి, రేబిళ్ళ బాలమున్నయ్య, గంగపేరూరు కృష్ణారెడ్డి, మలకాటిపల్లి దేశం లీడర్ బీదనగారి శ్రీనివాస్ రెడ్డి, ఒంటిమిట్ట మఠం రాజు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సీఎం రమేష్ గారు, “గ్రామీణ ప్రాంతాల్లో విద్యాబోధనకు అనుకూల వాతావరణం కల్పించటమే నూతన భవనాల నిర్మాణం లక్ష్యం. విద్యే గ్రామాల అభివృద్ధికి నాంది” అని పేర్కొన్నారు.

## చమ్మర్తి జగన్మోహన్ రాజు 54వ జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

### ఒంటిమిట్ట ముద్దు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కడప “మా అమ్మ బడి”లో సేవా కార్యక్రమం



ప్రజాభూమి ఒంటిమిట్ట:

రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, గౌరవనీయులు చమ్మర్తి జగన్మోహన్ రాజు 54వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఓ సేవా కార్యక్రమాన్ని ఒంటిమిట్ట మండల టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కడపలోని “మా అమ్మ బడి” అనాథాశ్రమం పిల్లల కోసం ప్రత్యేకంగా టిఫిన్ పంపిణీ మరియు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట మండల జడ్పిటిసి అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ఇతర మండల టిడిపి నాయకులు హాజరయ్యారు. పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వారితో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించి తమ సేవా దృక్పథాన్ని చాటిచెప్పారు ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు,“జగన్మోహన్ రాజు ఎదిగిన కొద్దీ ఒదిగే నైజంతో, అందరితో ఆప్యాయంగా, వినయంగా మెలుగుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే నాయకుడు. పార్టీ అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేస్తూ, ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్నారు” అని కొనియాడారు అనంతరం వారు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ,“ఆయన అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఆయుర్దాయం పొంది, మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి, మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాము” అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, పిల్లలు పాల్గొన్నారు.

## వార్డులోని ప్రజల సమస్యల పరిష్కరించడమే లక్ష్యం



ప్రజాభూమి,పులివెందుల

వార్డుల్లోని ప్రజల సమస్యలను పరిష్కరించడమే వైకాపా లక్ష్యం అని కో ఆప్షన్ నెంబర్ చంద్ర మౌళి అన్నారు. మంగళవారం ఆయన వెంకటాపురం బీసీ కాలనీకి వెళ్లే రహదారిలో పొంగి పొర్లుతున్న డ్రైనేజ్ ని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులతో కలిసి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ పొంగి పొర్లుతుండడంతో కాలనీలోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, కమిషనర్ రాముడుల చొరవతో శుభ్రం చేయించి నట్లు ఆయన తెలిపారు.

## జర్నలిస్టులకు రైలు ప్రయాణ రాయితీ పునరుద్ధరించాలి

### రైల్వే బోర్డు ఛైర్మన్, ఎంపీ సీఎం రమేష్‌కు అన్నమయ్య ప్రెస్‌క్లబ్ వినతిపత్రం



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వారధులుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు రైలు ప్రయాణాల్లో మళ్లీ రాయితీ కల్పించాలని అన్నమయ్య ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్. రఘురామరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆయన రైల్వే బోర్డు ఛైర్మన్, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌కు వినతిపత్రం సమర్పించారు ఇంతకుముందు జర్నలిస్టులు భారతదేశవ్యాప్తంగా ఎక్కడికైనా రాయితీ ధరలతో రైలు ప్రయాణం చేసే సదుపాయం కలిగి ఉన్నారని, కానీ కోవిడ్–19 సమయంలో ఆ రాయితీని తొలగించారని ఆయన గుర్తు చేశారు. నాటి నుంచి పత్రికా కార్మికులు ఆర్థిక భారం మోస్తున్నారని, మళ్లీ రాయితీ విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని వివరించారు ఈ వినతిపై స్పందించిన ఎంపీ సీఎం రమేష్, జర్నలిస్టుల ప్రయోజనార్థం ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లుతానని, సమస్య పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. రఘురామరాజు వినతిపత్రాన్ని పరిశీలించి, సానుకూల చర్యలు తీసుకోవాలని రైల్వే బోర్డు ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసు సిబ్బంది

- కాపాడుతున్న పోలీసు సిబ్బంది సేవలను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యత
- మరణించిన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- జిల్లాలో ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- పోలీసుల నిరంతర సేవలకు కృతజ్ఞతలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్








ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: ప్రజల భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టి, అత్యవసర పరిస్థితులు రాకుండా సమాజాన్ని కాపాడుతున్న పోలీసు సిబ్బంది సేవలను స్మరించడం ప్రతి పౌరుడి బాధ్యతని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి సుబ్బారాయుడు తో కలిసి హాజరై, పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితులు లేకుండా సమాజాన్ని కాపాడుతూ, ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పోలీసు సిబ్బందిని స్మరించుకోవడం మన అందరి బాధ్యతని, పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు సమాజాన్ని కాపాడటంలో ముందుంటూ, తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందిస్తున్నారని, ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా గత ఏడాదిలో 191 మంది పోలీసు సిబ్బంది దేశ సేవలో ప్రాణత్యాగం చేశారని, అందులో మన రాష్ట్రానికి చెందిన ఐదుగురు పోలీసు సిబ్బంది ఉన్నారని తెలిపారు. పోలీసు సిబ్బంది కుటుంబాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, "వాళ్ళ త్యాగాలకు మనమంతా జోహార్లు చెప్పాలని అని అన్నారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జారండ్ రాష్ట్రాల్లో నక్సలిజం కారణంగా పలువురు పోలీసులు ప్రాణాలు కోల్పోతున్నారని, నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం సంకల్పబద్ధంగా కృషి చేస్తోందని, 2026 మార్చి 31 నాటికి దేశం నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందాలనే ప్రధానమంత్రి గారి సంకల్పాన్ని ప్రస్తావించారు. ఇటీవల నక్సలిజం ప్రభావిత ప్రాంతాల్లో అనేక మంది లొంగిపోయిన విషయం సంతోషకరమని అన్నారు. "దేశ సేవలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు వృథా కావు. మన రాష్ట్రంలో ప్రాణాలు కోల్పోయిన ఐదుగురు పోలీసు సిబ్బంది సహా దేశవ్యాప్తంగా ప్రాణాలు అర్పించిన 191 మంది అమరవీరుల కుటుంబాలకు మనస్ఫూర్తిగా వందనాలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకునే పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం మన దేశానికి గర్వకారణమైన రోజని. ఈ రోజు దేశవ్యాప్తంగా పోలీసు సిబ్బంది తమ కర్తవ్య నిష్ఠను, త్యాగాన్ని స్మరించుకుంటూ, ప్రజల భద్రత కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల జ్ఞాపకాలను గౌరవంగా తలచుకుంటాం," అని అన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం వివిధ విధాలుగా శాంతి భద్రతల పరిరక్షణలో,దేశ సరిహద్దుల భద్రతలో, అంతర్రాష్ట్ర నేరాల నిర్మూలనలో, టెర్రరిజం, నక్సలిజం వంటి అంతర్గత ముప్పులను ఎదుర్కొనడంలో అనేక మంది భద్రతా దళాలు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అహర్నిశలు కృషి చేస్తున్నారని, "వాళ్ల కర్తవ్యనిబద్ధత, ధైర్యం, త్యాగం ఫలితంగానే ఈ రోజు మనం శాంతి, భద్రత, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నాం అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు, సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు తమ జీవితాలను అర్పించిన అమరవీరుల కుటుంబాలకు మనమందరం గౌరవప్రదమైన నమస్కారం తెలియజేయాలని అన్నారు. "పోలీసు సేవ అనేది కేవలం ఉద్యోగం కాదు, అది ఒక మహత్తరమైన బాధ్యత. ఎప్పుడు, ఎక్కడ ప్రమాదం ఎదురైనా ముందుగా స్పందించేది పోలీసులు. ఇలాంటి సేవా భావం ప్రతి పోలీసు సిబ్బందిలో సజీవంగా ఉండాలి. అమరవీరుల త్యాగాలు మనకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్.పి లు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ, అమవీరుల కుటుంబ సభ్యులను సన్మానించి మొమెంటో లు అందజేసి అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడ చైర్మన్ దివాకర్ రెడ్డి, టిటిడి మెంబెర్ భాను ప్రకాశ్ రెడ్డి, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, అడిషనల్ ఎస్.పి లు, డి.ఎస్. పిలు, అమవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### -తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి




ప్రజా భూమి – ప్రతినిధి తిరుపతి నేర విభాగం

దేశ శాంతి భద్రతల కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం తిరుపతి నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, జిల్లా కలెక్టర్, పోలీసు పేరెడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీర జవాన్లకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన పలువురు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసుల త్యాగం మరువలేనిది అని కొనియాడారు. ఎస్పీ కలెక్టర్ మాట్లాడుతూ..పోలీసుల త్యాగం మరువలేనిది అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, తుడా చైర్మన్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమరుల కుటుంబ సభ్యులను సత్కరించి వారి త్యాగ స్ఫూర్తిని నేటి తరానికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు...

## నివాస గృహంలోకి వర్షపు నీరు

ప్రజా భూమి ప్రతినిధి – తొట్టంబేడు



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మండలంలో గత రెండు రోజుల నుంచి జడివానతో ప్రారంభమైన వర్షం సోమవారం ఉధృతంగా వర్షాలు కురిసాయి. మంగళవారం తెల్లారి జామున నుంచితొట్టంబేడు మండలంలో పలు లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారి ఇళ్లలో వర్షం నీరు వచ్చి చేరడంతో ప్రజల అవస్థలు వర్ణతీతంగా మారింది.మండలం లోని రౌతు సూరమాల గ్రామంలో వర్షపు నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాబోవు మూడు రోజుల్లో వాతావరణ శాఖ భారీ వర్షాలు పడతాయని తెలియజేశారు. ఈ లోపు అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామంలో పర్యటించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు...



## లోతట్టు ప్రాంతాలలో ఉన్న గిరిజనులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య

ప్రజా భూమి ప్రతినిధి – తొట్టంబేడు





తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనుల కుటుంబాలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేయాలని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల కూలి పనులు లేక ఇళ్లకే పరిమితం అయిపోయిన యానాదులను ఆదుకోవాలని కోరారు. ఒకపక్క నీట మునిగిన ఇల్లు, మరోపక్క ఉరుస్తున్న ఇళ్లల్లో నానా అవస్థలు ఎదుర్కొంటున్న యానాదులను ప్రభుత్వ అధికారులు లోతొట్టు ప్రాంతాలను పరిశీలించి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ప్రభుత్వ అధికారులును కోరారు. ఏర్పేడు మండలం బండారుపల్లి గిరిజన కాలనీ, శ్రీకాళహస్తి మండలం ముళ్ళపూడి గిరిజన కాలనీ, తొట్టంబేడు మండలం ఇలగనూరు గిరిజన కాలనీ, తదితర గ్రామాలలో ఈ వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరారు...

## శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయంలో కేదారేశ్వర వ్రతము(నోములు)..!

ప్రజాభూమి ప్రతినిధి ,చంద్రగిరి:



చంద్రగిరి శ్రీ శ్యామలాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవాలయము నందు దీపావళి సందర్భముగా కేదారేశ్వర వ్రతము (నోములు) ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు భక్తిశ్రద్ధలతో అతి వైభవముగా నిర్వహించారు. ఈ వ్రతమును ఆలయ ప్రధాన అర్చకులు శైవాగమ పండితులు డాక్టర్ ఆర్. శివకుమార్ శర్మ నిర్వహించారు. ఈ వ్రతమునకు పెద్ద ఎత్తున మహిళ భక్తులు పసుపు ,కుంకుమ ,నోము దారాలు, పూలు, పండ్లతో అమ్మ వాళ్ళని అలంకరించి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మొక్కల వెంకటరమణారెడ్డి, కార్యదర్శి ఉగ్రహణం ఉమాపతి రెడ్డి ,కోశాధికారి బొమ్మరెడ్డి కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాలతో అప్రమత్తంగా చర్యలు చేపట్టాలి -డీ.యల్ డీ.వో



ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలంలో కురుస్తున్న భారీ వర్షాలుకు గ్రామాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని డి.ఎల్ డి.ఓ జాలిరెడ్డి, ఎంపిడిఓ కె.సురేష్ బాబు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. విరు ఇరువురు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటి కప్పుడు సమాచారం తెలుసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు...

## కండలేరు జలాశయంను పరిశీలించిన కురుగొండ్ల

- అధికారులు,నాయకులు అప్రమత్తంగా ఉండాలి
- ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ సూచనలు పాటించాలి
- ముప్పు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయండి
- అధికారులతో కురుగొండ్ల సమీక్ష సమావేశం



ప్రజభూమి ప్రతినిధి – రాపూరు

మండలం పరిధిలో నే కండలేరు జలాశయం ను వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ టీడీపీ నాయకులతో కలసి మంగళవారం జోరు వానలో పరిశీలించడం జరిగింది.ముందుగా లో లెవెల్స్ లూయిస్ వద్ద పరిశీలించిన అనంతరం అధికారులతో మాట్లాడుతూ అధికారులకు తగు సూచనలు చేశారు.అనంతరం కండలేరు డ్యామ్ ఆనకట్ట మీదకు చేరుకుని ఆనకట్ట ను పరిశీలించడం జరిగింది.నీటి నిల్వను,సామర్థ్యంపై అధికారులతో చర్చించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కండలేరు జలాశయం ను పరిశీలించి అధికారులను అప్రమత్తంగా ఉండాలని తెలియజేయడం జరిగిందన్నారు.తుఫాను కారణంగా ప్రజలు ఇబ్బందులు గురికాకుండా అధికార యంత్రాంగం,కూటమి నాయకులు వారికి వెల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. కండలేరు జలాశయం సామర్థ్యం 68 టీఎంసీలు అయినప్పటికీ ఇప్పటివరకు ఎప్పుడు పూర్తిస్థాయిలో నీటిని నిల్వ చేయలేదని తెలియజేశారు.అయితే 2020-2021 సంవత్సరంలో మాత్రం 60 టిఎంసిలను నీటిని నింపడం జరిగిందన్నారు.ప్రస్తుతం 59 టీఎంసీల నీరు నిల్వ ఉందన్నారు. తుఫాను దృశ్య సర్వేపల్లి కి చెన్నైకి వీటిని విడుదల చేస్తే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ముప్పు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశామన్నారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ లక్ష్మీ నరసింహ,డ్యామ్ ఎస్ఐ రామకృష్ణ,రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్,కండలేరు డ్యామ్ డిఈ నాగేంద్రబాబు,ఇన్చార్జి ఏఈ అనిల్ కుమార్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గజేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు దందోలు వెంకటేశ్వర్లు రెడ్డి,చెన్ను భాస్కర్ రెడ్డి,నువ్వుల శివరామకృష్ణ నాయుడు,ప్రసాద్ నాయుడు,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శినీ కలిసిన ఎన్.ఎస్.ఆర్ కాలనీ గ్రామ వాసులు

### ఎన్.ఎస్.ఆర్ కాలని వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి వినతి పత్రం




ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఎన్.ఎస్.ఆర్ కాలనీ వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఆ కాలనీ వాసులు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నాయుడు దయాకర్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నాయుడుపేట పట్టణంలోని ఎన్.ఎస్.ఆర్ కాలనీ విన్నమాల గిరిజన కాలనీ వద్ద రైల్వే గేటు మరమ్మత్తుల పనులతో రైల్వే అధికారులు స్థానిక దళిత ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని దయాకర్ రెడ్డికు వివరించారు. తమ ప్రాంతంలో రైల్వే గేటు మూసి వేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలియజేశారు. తమ సమస్యను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. సానుకూలంగా దయాకర్ రెడ్డి స్పందించి వెంటనే ఆర్డీవోకు మరియు జిల్లా కలెక్టర్ కు కి ఫోన్ చేసి ఈ సమస్యని త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు. త్వరలో రైల్వే శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. రైల్వే గేట్లను సందర్శిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తడుకు.చందు, జడ వెంకటేష్, కప్పల.మునుస్వామి, దారా.శేఖర్, మెండం.తులసి, నారాయణ, చంటి, అశోక్, చెంచు ప్రసాద్, యువరాజు, పాల్గొన్నారు...

## జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి, కామాక్షమ్మలకు పూజలు చేసిన ఉయ్యాల ప్రవీణ్

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడు పేట రూరల్

నరక చతుర్దశి సందర్భంగా జొన్నవాడ పుణ్యక్షేత్రంలో శ్రీ మల్లిఖార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానంలో నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ తన కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుమారు 45 సంవత్సరాలుగా జొన్నవాడ పుణ్యక్షేత్రంలో ఉయ్యాల ప్రవీణ్ కుటుంబ సభ్యులు ఉభయ కర్తలుగా ఉంటూ ప్రతి ఏటా నరక చతుర్దసికి గ్రామోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో జొన్నవాడ శ్రీ కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవాలయ బోర్డ్ మెంబర్, ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఐటీ కో – ఆర్డినేటర్ నక్క శివ కృష్ణకు ఉయ్యాల ప్రవీణ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కోవూరు నియోజకవర్గ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చప్పిడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు...



## పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### -తలపా దామోదరం రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్ నియోజకవర్గ ఇన్చార్జి తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ..ప్రజా రక్షణలో భాగంగా ఎందరో పోలీస్ వీరులు వారి ప్రాణాలను సైతం లెక్కచేయక ప్రజారక్షణే పరమావధిగా ప్రాణాలను త్యాగం చేసిన వారిని స్మరించుకుంటూ నేడు సమాజంలో ప్రజలు భద్రతతో కూడిన జీవన విధానాన్ని కొనసాగించడానికి ప్రజా రక్షణ కొరకు పోలీసులు చేస్తున్నటువంటి సేవలు అజరామరం అని వారి త్యాగాలకు వెలకట్టలేమని పోలీస్ వ్యవస్థ లేని సమాజాన్ని ఊహించలేమని తెలిపారు...

# భూ రికార్డు తారుమారు చేశారు.. రెవెన్యూ అధికారులు కంపెనీ వారికి దాసోహమయ్యారా..???

- అంతా మా ఇష్టం ఉన్నది లేదని చూపిస్తాం లేనిది ఉన్నదని చూపిస్తాం
- ఓజిలి రెవెన్యూ అధికారుల పనితీరు పై ప్రత్యేక కథనం

ప్రజా భూమి ప్రతినిధి ఓజిలి:- అవినీతి రాజ్యమేలుతోందా... నిజాయితీకి నిలువ నీడ లేకుండా పోయిందా... అధికార దాహంతో అధికారులు సైతం అవినీతి అక్రమార్కులకే ప్రాధాన్యతనిస్తూ వారి పనులే చక్కబెడుతూ దళిత నిరుపేదల భూ సమస్యలు పరిష్కరించక ఆ సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నరన్నా సంఘటనలు ప్రతి మండల కార్యాలయంలో అపరిష్కృత సమస్యలుగా నిలచిపోతున్నాయి అన్నది నిజమెరిగిన నగ్న సత్యం ఇందుకు నిదర్శనంగానే ఓజిలి మండల తాసిల్దార్ కార్యాలయంలో రాజుపాలెం చెందిన జెడ్డా. రమణమ్మ భూ సమస్యే నిదర్శనంగా ఉంది. ఆమె వెల్లడించిన వివరాల మేరకు ఆమె భర్త మేనమామ వజ్జా నాగయ్య కు సంతానం లేకపోవడంతో రమణమ్మ భర్తను కన్న బిడ్డగా చేరదీసి ఆయన తదనంతరం ఆయనకు ఉన్న యావదాస్తి ప్రైవేట్, ప్రభుత్వ భూములకు వారసులుగా చేస్తూ ఓ వీలునామా కూడా రాసిపెట్టి చనిపోయాడు. కొంతకాలానికి రమణమ్మ భర్త చనిపోవడం జరిగింది. భర్తకు అప్పగించిన అసైన్మెంట్ భూమి సర్వే నెంబర్ 5-10 లో 52 సెంట్లు 1- బి అడంగల్ నాగయ్య పైనే ఉండడంతో సర్వే చేసి భూమి చూపించమని మేము వారసులమని గత ప్రభుత్వంలోను నెలలు తరబడి తిరిగారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండి కూడా పది నెలల పాటు సర్వే చేయమని స్థానిక వీఆర్వో, సర్వేయర్, తాసిల్దార్ కు మొరపెట్టిన ఏ అధికారి స్పందించి న్యాయం చేసింది లేదు. దీంతో కలెక్టర్ కార్యాలయంలో జరిగే పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు చేసింది. అక్కడ ఓ రసీదు ఇచ్చారు. మండలంలో న్యాయం జరుగుతుందని వెళ్ళండి అని చెప్పారు. పరిష్కార తేదీ నమోదు చేసి రసీదు ఇచ్చారు. తాసిల్దార్ నా సమస్యకు పరిష్కారం చూపకుండానే నాకు భూమి దక్కకుండా చేయాలని నాఈ సమస్యను మరో మలుపు తిప్పింది. నా భూమిని కంపెనీ వాళ్లకు దారిగా ఇచ్చేయాలని నిర్ణయించింది. వారి దగ్గర ఎంత లంచం తీసుకుందో కానీ నా భూమి రికార్డును తారుమారు చేసింది. నాగయ్య పేరు మీద ఉన్న అసైన్డ్ భూమిని బండ్లబాటగా రికార్డు తారుమారు చేసి, ఆ భూమికి నీకు సంబంధం లేదంటూ పిజిఆర్ఎస్ ఫిర్యాదును పరిష్కారం చేసినట్లు నన్ను కలువకుండానే నా యొక్క స్టేట్మెంట్ తీసుకోకుండానే తారుమారు చేసిన ఎండార్స్మెంట్ కాఫీ నా ఫోన్ వాట్సప్ కి పంపేసి,పి జి ఆర్ ఎస్ పోర్టర్ లో పొందుపరిచి చేతులు దులుపుకుంది. పి జి ఆర్ ఎస్ ఫిర్యాదుకు సమస్య ఉన్న వ్యక్తులను కలవకుండా ఎలా అన్యతన ఇస్తారని నిర్ణయాలు తీసుకుంటారని వీఆర్వో ని ప్రశ్నిస్తే నీకు చెప్పాల్సిన అవసరం మాకు ఏమిటి మేము చేసేది చేశాం నీ దిక్కున్న చోట చెప్పుకో పో అంటూ దురశగా ప్రవర్తించారు.పాత రికార్డును తారుమారు చేసి మాకు ఎందుకు అన్యాయం చేశామని అడిగేందుకు కార్యాలయానికి వెళితే కనీసం లోనికి కూడా రానివ్వకుండా, మేము అడిగే దానికి సమాధానం లేకుండా, తీసుకువెళ్లిన ఫిర్యాదును కూడా తీసుకోకుండానే దళితులమన్నకోణంతో వివక్ష చూపుతో లోనికి కూడా రానివ్వకుండా పంపేసింది. అసైన్మెంట్ భూమి సర్వే చేయాలంటే వీఆర్వో అడిగిన 50 వేల రూపాయలు లంచం ఇచ్చుకోకపోవడంతో వారందరూ కలిసి నాకు తీరని అన్యాయం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో బడాబాబులు ప్రభుత్వ భూములకు అర్హత లేకున్నా ఓజిలి మండలంలో దర్జాగా అగ్రవర్ణాలకు చెందిన అనేకులు అనుభవిస్తుంటే ఓ నిరుపేద మహిళకు మాకు సంబంధించిన 50 సెంట్లు భూమి అనుభవించేందుకు దళితులమైన మాకు అర్హత లేదా అని ప్రశ్నించింది. సులూరుపేట దళిత నియోజకవర్గం లో ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తుంటే కనీసం నిరుపేదలకు న్యాయం చేసేందుకు చొరవ చూపలేకపోతున్నారని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు. దళితులు అంటే తాసిల్దార్ కి అంటరాని వాళ్ళగా ఉన్నారని! ఇలాంటి స్థితిలో దళితులకు స్వాతంత్రం కూడా రానట్లుగానే ఉందన్నారు. ఏది ఏమైనా ఓజిలి మండల కేంద్రంలో ఇటీవల శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పి జి ఆర్ ఎస్ నిర్వహించిన కార్యక్రమంలో అత్యధికంగా రెవిన్యూ సమస్యలపైనే, తాసిల్దార్ పాలన నిర్లక్ష్యం పైనే ఎమ్మెల్యే ముందు గళం విప్పారు. ఇచ్చిన సమస్యలు పరిష్కారం అవుతాయా! పలుకుంటి సాకులతో వాటి పరిష్కారాలను రెవిన్యూ అధికారులు అటకెక్కిస్తారా అన్నదానిపై అందరూ ఎదురు చూస్తున్నారు. ఇది ఏమైనా పలుకుబడి ఉన్నవారికి పనులు! పైసలు సమర్పించిన వారి సమస్యలకే పరిష్కార మార్గం అన్న రీతిలో ఓజిలి తాసిల్దార్ కార్యాలయంలో పాలన సాగుతుందన్న విమర్శలు విరివిగా ఉన్నాయి. మండలంలో పలువురు ఈ తాసిల్దార్ మాకొద్దు బదిలీ చేసి పాలనలో పారదర్శకత, నీతి నిజాయితీగా పేదలకు సేవలు అందించే ఓ మంచి రెవిన్యూ అధికారిని నియమించాలని కూడా చర్చించుకుంటున్నారు.






# భారీ వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తి.తి.దే అదనపు ఈవో సమీక్ష

- భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు
- భక్తుల భద్రతే పరమావధిగా ఋతువులవారీ ఎస్ఓపి ఏర్పాటు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమలలో భక్తుల భద్రతే పరమావధిగా ఋతువులవారీ ఎస్ఓపి( పిలిగ్రిమ్ ఆపరేషన్ ఆన్ సీజనల్ బేసిస్) తీసుకురావాలని అధికారులకు తి.తి.దే అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి, ఇతర తి.తి.దే అధికారులతో వర్చువల్ సమావేశం నిర్వహించారు. డిజాస్టర్ రెస్పాన్సివ్ టీమ్ ను కమాండ్ కంట్రోల్ రూమ్ తో అనుసంధానం చేసి చీఫ్ ఇంజనీర్ గారి నేతృత్వంలో విపత్తు స్పందన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అందులో భాగంగా పురాతన గోపురాలు మరియు కట్టడాల ధృడత్వం మరియు సంరక్షించే చర్యలలో భాగంగా ఒక సంస్థాగత విభాగం ఉంటే సబబుగా ఉంటుందని అభిప్రాయం వెలిబుచ్చారు. భారీ వర్షాలకు భక్తులు ఇబ్బంది పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. వర్షం సమయంలో భక్తులకు వేడివేడిగా అన్న ప్రసాదాలు అందించేందుకు సమయపాలనా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో క్యూలైన్లు బయటకు రాకుండా ఉన్న మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా ఉపయోగించుకోవాలన్నారు. దీనికి అనుగుణంగా ఎస్ఎస్డి టోకెన్ల జారీ తగ్గింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తద్వారా సర్వదర్శనం భక్తులు త్వరగా నారాయణగిరి షెడ్లకు చేరుకోడానికి వీలుకలుగుతుందని తెలిపారు. భారీ వర్షాలకు కొండ చరియలు, చెట్లు విరిగిపడితే ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు జేసీబీ వాహనాల ద్వారా తొలగించాలన్నారు. అటవీశాఖ మరియు రవాణా విభాగం వారికి సదరు ఆదేశాలు జారీచేయడమైనది. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా తి.తి.దే లోని అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని సమస్యలు ఎదురైనప్పుడు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ మరియు ఐటీ విభాగాలు సమన్వయంతో భక్తులకు నిర్దేశించిన ఆన్ లైన్ సేవలో ఎక్కడ ఇబ్బంది కలగకుండా చూడాలని మరియు విద్యుత్తు సరఫరా ప్రదేశాలు మరియు జంక్షన్ల దగ్గర సరైన కంచె మరియు సూచిక బోర్డులు ఏర్పాట్లు చేయవలసినదిగా ఆదేశించారు. విద్యుత్ విభాగాధిపతిని ఒక ప్రత్యేక విపత్తు స్పందన ఫోన్ నెంబర్ని కేటాయించి దానిని తిరుమల తి.తి.దే సిబ్బందికి మరియు భక్తులకి చేరే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇటు వంటి విపత్తు సమయాలలో వాట్సాప్ సేవలను శాఖల పరంగా విస్తృతంగా వినియోగించుకోవాల్సిందిగా సూచించారు. దిగువ ఘాట్ రోడ్డులో అక్కగార్ల గుడి మరియు మాల్వాడిగుండం పక్కన వర్షాకాల జలపాతాల వద్ద భక్తులు గుమికూడి సెల్ఫీలు తీసుకోకుండా భద్రతా సిబ్బందిని నియమించాలని సూచించారు. ఒక పెట్రోలింగ్ వాహనాన్ని నిరంతరాయంగా రెండు ఘాట్ రోడ్లలో నడిపి అవసరమైన సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరవేయాల్సిందిగా సూచించారు. వర్షాకాలంలో భక్తులు జారీ పడకుండా ఆలయం, మాడ వీధుల్లో నారతో తయారు చేసిన పట్టలు (కాయర్ మేట్లు) ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో యంత్రాల ద్వారా ఎప్పటికప్పుడు నీటిని తొలగించడంతో పాటు, ఆలయం, ఆలయ పరిసరాల్లో నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలన్నారు. భూగర్భ మురుగు నీటిలో చెత్త చేరకుండా ఎప్పటికప్పుడు నిర్మూలించి సజావుగా నీరు పోయే విధంగా చూసుకోవాలని సూచించారు. వర్షాల సమయంలో విధులు నిర్వహించే ఉద్యోగులు, కార్మికులకు రెయిన్ కోట్లు ఇవ్వాలని ఆదేశించారు. వేసవి, వర్షం, మంచు కాలాల్లో భక్తులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు వేర్వేరుగా నిర్దేశిత ప్రణాళిక విధానం (ఎస్ఒపి)లు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. శ్రీవారి ఆలయం, లడ్డూ కౌంటర్, మాడ వీధుల్లో రంగవల్లులు, కూల్ పెయింట్ వేసిన ప్రాంతాల్లో జారి పడే ప్రమాదం ఉన్నందున, వాటిని గరుకుగా చేసి భక్తులు జారకుండా ఉండేదుకు తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వర్షం పడే సమయం చెట్లు విరిగిపడే ప్రమాదం ఉండటంతో భక్తులు చెట్లు కింద ఉండకూడదని సూచించారు. ఈ సందర్భంగా వైద్య విభాగానికి ప్రత్యేకమైన సూచనలు చేయడం జరిగింది.

# ప్రాజెక్టులు భూసేకరణ పనులను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు , చెన్నై నేషనల్ హైవే పిడిలు, తిరుపతి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి సంబంధిత మండలాల తహసీల్దార్లు, తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. తిరుపతి రేణిగుంట బైపాస్ సంబంధించిన పెండింగ్ భూ సమస్యలను పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ లను ఆదేశించారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, డెప్యూటీ తహసీల్దార్లు , తదితరులు పాల్గొన్నారు.

# జోరు వర్షంలోనూ రుయా కార్మికుల పోరాటం

-11వ రోజుకు చేరుకున్ననిరసన దీక్షలు.



ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

రుయా ఆసుపత్రిలో పద్మావతి కంపెనీ భాస్కర్ నాయుడు తొలగించిన 50 మంది కార్మికులను గత 11 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపడుతున్నారు. మంగళవారం కుండపోతు వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తున్న తమ ఉద్యోగం తమకు కావాలని వర్షంలో తడుస్తూనే తొలగించిన రుయా కార్మికులు నిరసన తెలుపుతున్నారు. ఈ సందర్భంగా రుయా ఆసుపత్రి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కే వేణుగోపాల్ మాట్లాడుతూ అన్యాయంగా తొలగించినటువంటి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలన్నారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను నిర్దాక్షణంగా రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు. రుయా ఆసుపత్రికి, జిల్లా కలెక్టర్ చైర్మన్ కాబట్టి వెంటనే ఈ సమస్యపై దృష్టి సారించాలన్నారు. కార్మిక చట్టాన్ని ఉల్లంఘించన భాస్కర్ నాయుడు, ఏకపక్షంగా తను ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నామన్నారు. నిరుపేదలు, నిమ్న కులాలకు చెందినటువంటి వారి పట్ల అధికారులు సానుకూలంగా వ్యవహరించి వెంటనే వారి ఉద్యోగాలు వారికి ఇప్పించి వారిని యధాతధంగా వారి ఉద్యోగాలలో కొనసాగించాలన్నారు. కరోనా సమయంలో అందరూ భయపడుతున్న సమయంలో ప్రాణాలకు తెగించి ఈ కార్మికులే పని చేశారన్నారు. 220 మంది పని చేయాల్సిన చోట కేవలం 120 మంది పని చేస్తున్నప్పుడు కూడా ఒక్కొక్కరు 10 వార్డులు పని చేశారన్నారు. అనుభవం పని చేయగల సామర్థ్యం ఉన్న కార్మికులను పని చేయించుకోవాలి తప్ప ఈ రకంగా అర్ధాంతరంగా తొలగించడం సరైన విధానం కాదన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మ, బి రాణి, వై లక్ష్మమ్మ, ఎస్ బి బి సుబ్రహ్మణ్యం, రామ్మూర్తి, లక్ష్మీదేవి, కే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయంలో కేదారేశ్వర వ్రతం

ప్రజాభూమి ప్రతినిధి - యర్రావారిపాలెం



యర్రావారిపాలెం మండలం నెరబైలు పంచాయతీలో ఉన్న ప్రముఖ పర్యాటక పుణ్యక్షేత్రం తలకోన సిద్దేశ్వరస్వామి దేవస్థానం లో దీపావళి అమావాస్య కేదారేశ్వరవ్రత హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జె.సోమునాధ రెడ్డి, కార్యనిర్వహణ అధికారి రవీంద్ర రాజు, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్ఐ హరి ప్రసాద్ ను ఘనంగా సన్మానించిన మండల టిడిపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన హరి ప్రసాద్ ను కలిసి దుస్సాలవాతో సన్మానించి, దీపావళి శుభాకాంక్షలు తెలియపరచిన బుచ్చినాయుడు కండ్రిగ మండల నాయకులు ముని చంద్ర నాయుడు, ఎక్స్ జడ్పిటిసి వీరరాఘవులు, సముద్రాల రవి నాయుడు, కార్తీక్ చౌదరి, తుమ్మల రాజేందర్ నాయుడు, వెంకటరత్నం, ఎక్స్ ఎంపీటీసీ లోకయ్య మరియు టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిని ఉపేక్షించరాదని కోరారు. దీనికి స్పందించిన ఎస్సై మండలంలోని అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు...

# తిరుచానూరులో గౌరీవ్రతం ఘనంగా నిర్వహణ

ప్రజా భూమి ప్రతినిధి - తిరుచానూరు





తిరుచానూరు యోగి మల్లవరంలో వెలసిన శ్రీ కామాక్షమ్మ సమేత పరాసరేశ్వర స్వామి దేవాలయంలో ఈ రోజు గౌరీవ్రతం భక్తిశ్రద్ధలతో అతి వైభవంగా నిర్వహించారు. దాదాపు ఐదు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర ఆచారం ప్రతి సంవత్సరం విజయదశమి అనంతరం విశేషంగా నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా తిరుచానూరు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి గౌరీవ్రతంలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా మహిళలు పసుపు, కుంకుమ, నోముల దారాలు, పూలు, పండ్లతో అమ్మ వారిని అలంకరించి భక్తి భావంతో గౌరీవ్రతం ఆచరించారు. అమ్మవారి ఆలయం పరిసరాలు పూలతో అలంకరించబడగా దీపాల వెలుగులు మంత్రముగ్ధంగా మెరిసాయి. భక్తులు అమ్మవారికి పాలు, పండ్లు, తాంబూలం సమర్పించి సంపూర్ణ సౌభాగ్యం, కుటుంబ సుఖశాంతి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో వేదపండితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. సంగీత వాయిద్యాలు, మంగళవాయిద్యాల నినాదాలతో దేవాలయం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు, మహిళలు, వృద్ధులు అందరూ ఉత్సాహంగా పాల్గొని గౌరీవ్రతం ఆచరించడం విశేషం. ఈ సేవలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ నీలకంఠం, వైస్ చైర్మన్ సురేష్, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు...

# విద్యార్థుల హాజరుపై వర్ష ప్రభావం

-ఎం.ఈఓ మునిసుబ్రహ్మణ్యం

ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిక

తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిగ మండలంలోని మోడల్ ప్రైమరీ పాఠశాల నీర్పకోట వైసిని మంగళవారం ఉదయం మండల విద్యా అధికారి, ముని సుబ్రహ్మణ్యం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఫార్మాటివ్ అసెస్మెంట్ - అభివృద్ధి పరీక్ష మూల్యాంకన పుస్తకాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని సరిగా చేయడంతో పాటు తప్పులను సరిదిద్దిన విధానాన్ని ఆయన అభినందించారు. మొత్తం విద్యార్థుల సంఖ్య 109 కాగా, కేవలం 19 మంది విద్యార్థులే ఈ రోజు పాఠశాలకు హాజరయ్యారు. హాజరులో ఈ తీవ్రమైన తగ్గుదలకి కారణం భారీ వర్షం అని ఆయన పేర్కొన్నారు. వర్ష ప్రభావంతో విద్యార్థులు పాఠశాలకు రాలేకపోవడం ఆందోళన కలిగించేదిగా ఉంది. ఎఫ్ ఎ -2 పుస్తకాలలో మార్కింగ్ సరిగ్గా ఉందని ఎంఈఓ అన్నారు. సబ్జెక్ట్ టీచర్లు విద్యార్థుల అభ్యాసంలో శ్రద్ధ చూపుతున్నారని ప్రశంసించారు. హాజరును పెంచేందుకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థుల పై వ్యక్తిగత శ్రద్ధ చూపించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఎఫ్ ఏ -2 లోపాలను గుర్తించి వాటిని సరిచేయాలని అన్నారు.విద్యా ప్రమాణాల పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. హాజరును పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సలహా ఇచ్చారు. విద్యా నాణ్యత పై ప్రతి ఉపాధ్యాయుడు దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి విద్యార్థి మంచి ప్రగతిని సాధించేలా కృషి కొనసాగించాలని సూచించారు...



# భారత లోకకల్యాణం కోసం 1800 కి.మీ.ల 100 రోజులు పాదయాత్ర చేసిన ప్రతాప్ స్వామీజీ

ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ తమ గురూజీతో కలిసి 100 రోజుల మహాయాత్ర ముగింపు గిర్నార్ పర్వతంలో అక్టోబర్ 18న చేశారు. దేశం మొత్తం ఆధ్యాత్మిక ఉత్సాహంతో మునిగిపోయేలా, పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ గారు తమ ఆధ్యాత్మిక గురూజీతో కలిసి చేసిన 100 రోజుల పాదయాత్ర భక్తి, ధర్మం, సేవలతో అద్భుతమైన చరిత్ర సృష్టిస్తోంది. 2025 జూలై 10న గురుపౌర్ణమి రోజున ప్రారంభమైన ఈ పవిత్ర పాదయాత్ర, మొత్తం సుమారు 1800 కిలోమీటర్ల దూరంను కవర్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల గుండా కొనసాగి, 2025 అక్టోబర్ 18న గిర్నార్ పర్వతం వద్ద మహాసమాప్తి చెందింది .

**లోకకల్యాణం” – యాత్ర యొక్క ప్రాణస్పందన**

ఈ యాత్ర యొక్క ప్రధాన ధ్యేయం “లోకకల్యాణం”, అంటే ప్రపంచంలోని ప్రతి జీవరాశి శ్రేయస్సు, సమాజ శాంతి, దేశాభివృద్ధి.

**స్వామీజీ ఈ యాత్ర ద్వారా దేశ ప్రజలకు ఈ సందేశాన్ని అందించారు:**

“భారతదేశం భౌతికంగా మాత్రమే కాదు,



ఆధ్యాత్మికంగా కూడా ఎదగాలి. ప్రతి మనిషి తనలోని దైవాన్ని గుర్తించి, సమాజానికి మేలు చేసే మార్గంలో నడవాలి.” ప్రతి రాష్ట్రంలో వేలాది మంది భక్తులు దీపారాధనలతో, పుష్పవర్షాలతో స్వామీజీ గారిని ఆహ్వానించారు. గ్రామీణ ప్రజలు స్వామీజీ ఆశీస్సులు పొందడానికి భారీగా తరలివచ్చారు. భక్తి, సేవ, ధర్మం– యాత్ర యొక్క త్రిమూర్తి స్ఫూర్తి



స్వామీజీ పాదయాత్ర కేవలం ఆధ్యాత్మిక యాత్ర కాదుబీ ఇది జీవిత విధానం, సమాజానికి మేలుచేయాలనే సంకల్పం. యాత్రలో స్వామీజీ గారు గోసంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సనాతన ధర్మ విలువలు, సేవా తత్వం వంటి అంశాలపై ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా స్వామీజీ “భారత ప్రగతి –భౌతికం, ఆధ్యాత్మికం రెండింటిలోనూ సమానంగా సాగాలి” అనే సందేశాన్ని దేశానికి అందించనున్నారు. గిర్నార్ పర్వతం–దత్తాత్రేయ స్వామి, గోపాలకృష్ణుడు, మహాదేవుడు పాదస్పర్శతో పుణ్యమైన స్థలం– ఈ మహాయాత్ర ముగింపుతో భారత ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి సాక్ష్యంగా నిలుస్తుంది.

**స్వామీజీ ఆశీర్వచనం**

“ఈ పాదయాత్రలో ప్రతి అడుగు భారతమాత శ్రేయస్సుకోసం. ప్రతి శ్వాస సర్వజీవ మంగళార్థం. ప్రతి ప్రణాళిక లోకహితానికి అంకితం. సర్వే జనాః సుఖినో భవంతు ు ఇదే మా యాత్ర సారాంశం.”

**గురు సందేశం**

యాత్ర సాగిన ప్రతి ప్రాంతంలో భక్తుల స్పందన ఉత్సాహభరితంగా ఉంది. ప్రజలు దీన్ని ఒక లి“భారతీయ ఆత్మయాత్ర”లిగా అభివర్ణిస్తున్నారు. “స్వామీజీ పాదస్పర్శతో మా గ్రామం పుణ్యమైంది” అంటూ భక్తులు ఆనందం చెందారు. 100రోజుల పాదయాత్ర కేవలం ఒక భక్తి యాత్ర కాదు. ఇది భారత భవిష్యత్తును ధర్మమార్గంలో నడిపించే ఆధ్యాత్మిక ఉద్యమం. దేశంలోని ప్రతి హృదయంలో లోకకల్యాణం అనే దీపాన్ని వెలిగించాలనే గొప్ప సంకల్పంతో చేసానన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి

- రీ ఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రతి శాఖలోను సంబందిత జిల్లా అధికారికీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను తప్పనిసరిగా నిర్వహించాలి
- రానున్న వర్షాకాలం దృష్ట్యా అప్రమత్తంగా విధులు నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- వర్షాలు కురవనున్న నేపథ్యంలో సంక్షేమ హాస్టళ్ళ ను తరచూ పర్యవేక్షించాలి
- సీజనల్ వ్యాదులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి
- వర్షాకాలం నేపథ్యంలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, రెవెన్యూ డివిజన్, అధికారులు,మునిసిపల్ కమీషనర్లు, తాహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, మండల అధికారులు తదితరులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు, కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్, వర్షాకాల నేపథ్యంలో తదితర అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా .ఎస్. వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి సోమవారం అన్ని మండల, డివిజన్ పరిధిలో తప్పని సరిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించాలని, ఈ కార్యక్రమం నిర్వహించు ప్రదేశం, సమయం అర్జిదారులకు తెలిసేలా సమాచారం ఇవ్వాలన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు ప్రతి అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఎ కు వెళ్లకుండా రోజువారీగా అర్జీలను ఓపెన్ చేసి చూసుకుని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ కు వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని సంబంధిత శాఖాధికారులను కలెక్టర్ హెచ్చరించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ కు సంబంధించి విభాగాధిపతి స్థాయి నుండి మండల స్థాయి వరకు విభాగాల పనితీరును పర్యవేక్షించడానికి రాష్ట్రంలో 512 కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ గుర్తించబడ్డాయని, అందులో మండల మరియు జిల్లా స్థాయిలో 322 కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ గుర్తించబడ్డాయన్నారు. ఈ ప్రగతి నివేదికలు నెలవారీ, త్రైమాసిక, అర్ధ–వార్షిక, వార్షిక నాలుగు భాగాలు గా విభజించబడ్డాయని, పర్యవేక్షణ మరియు మూల్యాంకనం కోసం వాటిని విభజించి కార్యదర్శులు, రాష్ట్ర విభాగాధిపతి, జిల్లా స్థాయి అధికారులు మరియు మండల స్థాయి అధికారులకు కేటాయించడం జరిగిందన్నారు. ప్రతి జిల్లా అధికారి మండల స్థాయి డేటా ఎంట్రీ కోసం తమ అధికార పరిధిలోని మండల అధికారులను గుర్తించి మ్యాపింగ్ చేయాలని, ఒకే మండలంలో ఇద్దరు మండల అధికారులు ఉన్న సందర్భాల్లో జిల్లా అధికారి ఒక అధికారిని లీడ్ మండల అధికారిగా నియమిస్తారని, ఆ మండలం కోసం డేటా ఎంట్రీ కార్యకలాపాలను పర్యవేక్షించడం, సమన్వయం చేయడం లీడ్ మండల అధికారి, జిల్లా అధికారులదే బాధ్యతని తెలిపారు. కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ మండల స్థాయి డేటా ఎంట్రీ, జిల్లా స్థాయి డేటా ఎంట్రీ, బాధ్యతాయుత స్థాయి, మండల అధికారులు,జిల్లా అధికారులు సంబంధిత మండలానికి కీ పెర్ఫార్మన్స్ ఇండికేటర్స్ డేటా నమోదు జిల్లా స్థాయి డేటా నమోదు మరియు ధ్రువీకరణ, మండల డేటా ఆమోదం మండల అధికారులు లక్ష్యాన్ని మరియు సాధించిన డేటాను సమర్పణకు ముందు ధృవీకరించాలని ఆదేశించారు. నెలవారీ లక్ష్యంలో సాధించిన దాని మధ్య ఏమైనా వ్యత్యాసం ఉన్నా, జిల్లా పనితీరుపై ప్రభావం పడుతుందని, కావున జిల్లా అధికారులు డేటాను ఎటువంటి పొరపాట్లు జరగకుండా సమన్వయంతో నమోదు చేసి సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులను నామినేట్ చేయడానికి విభాగాధిపతులు బాధ్యత వహిస్తారని, వారికి జిల్లా స్థాయిలో డేటా ఎంట్రీని నిర్వహించే బాధ్యత అప్పగించబడుతుందని తెలిపారు. రాబోవు కాలంలో వర్షాలు రానున్నందున నేపథ్యంలో సంబందిత అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ వారులోతట్టు చెరువు ప్రాంతాల వద్ద, కాజ్ వే లవద్ద, బ్యారికేడ్స్ ఏర్పాటు చేసి పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయాలని అటు వైపు ప్రజలను రానీయకుండా సంబందిత రెవెన్యు సిబ్బంది సమన్వయంతో అప్రమత్తం పరచాలని సూచించారు. విద్యుత్ శాఖకు సంబంధించి వర్షాల నేపథ్యంలో ఈదురు గాలులు వీచే సమయాల్లో చెట్లు పడిపోవడం, కరెంట్ పోల్స్ విరిగిపోవడం, విద్యుత్ వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతాయన్నారు. అలాంటి సందర్బాలలో పోల్స్, వైర్లు, సిబ్బందిని సిద్దంగా ఉంచుకొని ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరాను మేరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా నగరపాలక సంస్థ, మునిసిపల్, పంచాయతీ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మెడికల్ అధికారులు పి. హెచ్. సి ల పరిధిలో ప్రజలకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాల న్నారు. .అందుకు సంబందించిన మందులను కూడా సిద్దంగా ఉంచుకొని అవసరం మేరకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మురుగు కాలువల వద్ద నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు తిసుకోవాలని జిల్లా పంచాయతి అధికారికి సూచించారు. పంచాయత్ రాజ్ ఇంజనీర్లు ఆర్.డబ్ల్యు.ఎస్ శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలలలో సంక్షేమ శాఖల అధికారులు సంబందిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. అట్టి భవనాలను సంబందిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పిల్లలకి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే భవనాల నందు మరమ్మత్తులు ఉన్నచో వెంటనే మరమ్మత్తులను చేపట్టాలని, అలా వీలు కాని పక్షంలో పిల్లలను సురక్షితమైన భవనాలలోకి తరలించాలన్నారు. ఈ అంశాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సంబందిత అధికారులను జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మున్సిపల్ అధికారులు పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, మండల అధికారులు, సంబందిత శాఖాధికారులు సమన్వయంతో తరచూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోడ్లు, డ్రైనేజీలు, కాలువలు, చెరువు గట్టులు, బ్రిడ్జీలు, లోతట్టు ప్రాంతాల వద్ద ఎటువంటి ప్రమాదాలు సంభవించకుండా చూడాలన్నారు. మందస్తు చర్యలలో భాగంగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించి ఎటువంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం సంభవించకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జూమ్ కాన్ఫెరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్, జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ నారాపు రెడ్డి మౌర్య, తిరుపతి,శ్రీ కాళహస్తి, సూళ్ళూరుపేట ఆర్డిఓ లు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి, అడిషనల్ ఎస్.పి రావిమనోహరా చారి, తహసీల్దార్ లు మరియు జిల్లా పంచాయతి అధికారిని సుశీల దేవి, డీ ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, సివిల్ సప్లై అధికారి రాజు, విద్యా శాఖాధికారి కుమార్, సంక్షేమ శాఖాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు





# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి–వంశీ యాదవ్

ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు




బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాబోయే రెండు రోజులలో మన ఏర్పేడు మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలు లోతట్టు ప్రాంతాల నుండి సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలి. వాగులు, నదులు దాటే ప్రయత్నం చేయవద్దని జనసేన పార్టీ ఏర్పేడు మండల సోషల్ మీడియా విభాగం కో – ఆర్డినేటర్ వంశీ విజ్ఞప్తి చేశారు. స్వర్ణముఖి నది పరివాహ ప్రాంతాలలో అధికారులు ప్రజల భద్రత కోసం ముందస్తు చర్యలు తీసుకొని రక్షణ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. ఏర్పేడు మండలం ఎమ్మార్వో భార్గవి చూసించిన హెల్ప్ లైన్ మీకు మీ పంచాయతీలో ఎవరైనా ఇబ్బందిగా ఉన్న ఇల్లులు కూలిపోయిన గోడలు పడిపోయిన కాలువలు తెగిపోయిన మాకు తెలియజేయండి అని తెలిపారు...

# చిందేపల్లి శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో గౌరీ నోములు

ప్రజా భూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని చిందేపల్లి గ్రామం వెలసినటువంటి పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో గౌరీ నోముల కార్యక్రమం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని గౌరీ నోములు నోచుకునే కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయ ధర్మకర్త డాక్టర్ గంగలపూడి గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిందేపల్లితో పాటు, చుట్టు పక్కల గ్రామాల మహిళలు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు...

# వికృతమాల గ్రామం కాలనీ యందు వర్షపు నీరు తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలోని వికృతమాల నీలాద్రి కాలనీ ఇళ్లల్లోకి నిరు చేరడంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు వికృతమాల నీలాద్రి కాలనీ ఇళ్లల్లోకి నీరు వెళ్లకుండా కాలువ లోని పిచ్చి మొక్కలను తొలగించి మరియు వికృతమాల హరిజనవాడ యందు ఇండ్లలోనికి నీరు వెళ్లకుండా కాలువ తవ్వి నీరు బయట పంపించి సమస్య పరిస్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండలం తెలుగు యువత అధ్యక్షులు పూల హేమాక్షీ రాయల్ ఎక్స్ సర్పంచ్ వికృతమాల గ్రామం మరియు ఈవోపీఆర్డి రమణ కుమార్. పంచాయతీ కార్యదర్శి సంతోష్. వీఆర్వో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు...




# వాకాడులో ముగిసిన దేవాలయం భూములు వేలం

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడులోని అలగనాథ స్వామి, కోదండరామస్వామి, నాగేశ్వర స్వామి ఆలయాలకు చెందిన 97 ఎకరాల 52సెంట్లు గాను 79 ఎకరాల 95 సెంట్లు భూములు కౌవులకు ఇచ్చేందుకు ఎండోమెంట్ అధికారుల డిఇఓ రామకృష్ణ, ఇన్స్పెక్టర్ సుధీర్ ఈవో రవికృష్ణ సమక్షంలో బహిరంగ వేలం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ వేలం పాటకి 108 మంది డిపాజిట్ కట్టి వేలం పాటలో పాలుగొనడం జరిగింది. వీరిలో 39 మంది వేలం పాటలో భూమి దక్కించుకోవడం జరిగింది. ఈ వేళం పాట వల్ల 14 లక్షల 45వేల రూపాయలు రావడం జరిగింది. ఈ రాబడి మొత్తాన్ని వాకాడు దేవాలయం అకౌంట్ లో జమ చేయడం జరుగుతుంది. ఈ డబ్బులు ఆలయాల అభివృద్ధికి ఉపయోగం. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది పాల్గొన్నారు...



# నజీర్ మృత దేహానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

చంద్రగిరి పాతపేట బీడీ కాలనీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరుడైన అబీద్ తండ్రి నజీర్ ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు.



# 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు శ్రీకపిలేశ్వరాలయంలో కార్తీకమాస విశేష పూజ హెూమ మహెూత్సవాలు

ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి



పవిత్రమైన కార్తీక మాసాన్ని పురస్కరించుకుని లోక కల్యాణం కోసం తిరుపతిలోని శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో అక్టోబరు 22 నుంచి నవంబరు 20వ తేదీ వరకు నెల రోజుల పాటు విశేషపూజ హెూమ మహెూత్సవాలు జరుగనున్నాయి. అక్టోబరు 22వ తేదీన హెూమ మహెూత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. అక్టోబరు 22 నుంచి 23వ తేదీ వరకు మొదటగా శ్రీగణపతిస్వామివారి హెూమం, అక్టోబరు 24 నుండి 26వ తేదీ వరకు శ్రీసుబ్రమణ్యస్వామివారి హెూమం, అక్టోబరు 27న శ్రీదక్షిణామూర్తి స్వామివారి హెూమం, అక్టోబరు 28న శ్రీనవగ్రహ హెూమం జరుగనున్నాయి. అదేవిధంగా అక్టోబరు 29న శ్రీకాలభైరవ స్వామివారి హెూమం, అక్టోబరు 30 నుంచి నవంబరు 7వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారిహెూమం(చండీహెూమం), నవంబరు 8 నుంచి 18వ తేదీ వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారి హెూమం(రుద్రహెూమం), నవంబరు 19న ధర్మశాస్త్ర హెూమం, నవంబరు 20న శ్రీచండికేశ్వరస్వామివారి హెూమం, త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం నిర్వహించనున్నారు. గృహస్తులు (ఇద్దరు) రూ.500/– చెల్లించి ఒక రోజు హెూమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు. ఈ హెూమాల్లో పాల్గొనే గృహస్తులు కచ్చితంగా సంప్రదాయ వస్త్రధారణలో రావాల్సి ఉంటుంది. ఈ హెూమాల్లో భాగంగా అక్టోబరు 27న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి కల్యాణం, నవంబరు 18న మాస శివరాత్రి నాడు శ్రీ శివపార్వతుల కల్యాణోత్సవం జరుగనున్నాయి. గృహస్తులు (ఇద్దరు) రూ.500/– చెల్లించి ఒక్కో కల్యాణంలో పాల్గొనవచ్చు.

**హెూమ మహెూత్సవాలకు విశేష ఆదరణ**

శ్రీ కపిలేశ్వరాలయంలో టీటీడీ నిర్వహిస్తున్న హెూమ మహెూత్సవాలకు భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. 2012వ సంవత్సరంలో ఈ హెూమాలను టీటీడీ ప్రారంభించింది. ఈ హెూమాల్లో పాల్గొంటున్న భక్తుల సంఖ్య ప్రతి ఏడాదీ పెరుగుతోంది. ఈ హెూమాలను సొంతంగా చేయించుకోవాలంటే ఖర్చుతో కూడుకున్న పనికావడంతో భక్తుల సౌకర్యార్థం సామూహికంగా ఈ హెూమాలను టీటీడీ నిర్వహిస్తోంది.

# రుతుపవనాల ప్రభావంపై సమీక్షా సమావేశం

## అప్రమత్తత చర్యలలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



ఈశాన్య రుతుపవనాల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని, తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో భారీ వర్షాలు, వరదల, ఇతర ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే నష్టాలను తగ్గించడానికి ఏర్పాట్లు, జాగ్రత్తలు తీసుకోవడం విషయంపై సమగ్ర దిశానిర్దేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ప్రతి శాఖకు వేర్వేరు బాధ్యతలు విధించబడి, ముందస్తు సూచనలు మరియు అప్రమత్తత చర్యలు చేపట్టాలన్నారు. తిరుపతి మున్సిపల్ కమీషనర్లు లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించి, వరద నీరు పంపించే వ్యవస్థలు సక్రమంగా పనిచేయించేలా చూడాలని, అవసరమైనయెడల సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాధమిక చికిత్స, ఔషధాలు సరఫరా వంటి అంశాలలో ఆరోగ్యశాఖకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, పశు సంరక్షణ విభాగం పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, వ్యవసాయం, ఉద్యాన శాఖ రైతులకు వరద ప్రభావాలను తగ్గించుకునే మార్గాలు తెలియజేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైనచోట రిలీఫ్ సెంటర్లకు ప్రజలను తరలించుటకు అన్నీఏర్పాట్లుచేయాలని సూచించారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి, ఆరోగ్య మరియు అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి చెందిన ప్రమాదకర స్థితిలో ఉన్న భవనాలను గుర్తించాలన్నారు. ముఖ్యంగా పాత పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయ భవనాలను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ (ఫోన్ నెం. 0877-2236007) ప్రారంభించబడింది. అదేవిధంగా ప్రతి రెవెన్యూ డివిజన్ మరియు మండల స్థాయిలో కూడా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ఆర్డీవోలు మరియు తహసీల్దార్లు తమ పరిధిలోని శాఖలతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ప్రజాలందరూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తమ ప్రాంత అధికారులను సంప్రదించాలనీ, అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు మానుకోవాలన్నారు. విపత్తు సమయంలో తగిన విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గంటకు నివేదికలు సమర్పించాలని, అప్రమత్తత చర్యలలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణ, ఆహారం, నీరు మరియు ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, ఈ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# భారీ వర్షాలకు సత్యవేడు నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సత్యవేడు వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ కోరారు
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:



బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం వల్ల సత్యవేడు నియోజకవర్గం ప్రాంతంలో రాబోవు రెండు రోజులలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి ప్రజలు అప్రమతంగా ఉండాలని మంగళవారం సత్యవేడు వైస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ కోరారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, ఉదృతంగా ప్రవహిస్తున్న నదులు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దనిన్నారు. అధికారులు లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అన్ని విధాల ముందు జాగ్రత్త ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అలాగే సత్యవేడు నియోజకవర్గంలోని పెద్ద జలాశయాలైన ఆరణియార్, కాలంగి ప్రాజెక్టులపై గట్టి నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, విద్యుత్, తాగునీటి, ఆరోగ్య మరియు అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి చెందిన ప్రమాదకర స్థితిలో ఉన్న భవనాలను గుర్తించాలన్నారు. ముఖ్యంగా పాత పాఠశాల భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయ భవనాలను గుర్తించి, అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాధమిక చికిత్స, ఔషధాలు సరఫరా వంటి అంశాలలో ఆరోగ్యశాఖకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, పశు సంరక్షణ విభాగం పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు ప్రణాళికలు రూపొందించాలని, వ్యవసాయం, ఉద్యాన శాఖ రైతులకు వరద ప్రభావాలను తగ్గించుకునే మార్గాలు తెలియజేయాలన్నారు.

# 21వ శతాబ్దపు అదృశ్య నాడి గూగుల్

- దేశ తూర్పు డిజిటల్ విప్లవానికి నాయకత్వం వహించనున్న విశాఖ
- గూగుల్ రాకతో మారనున్న ఆంధ్రప్రదేశ్ భవిత...
- భవిష్యత్తును హోస్ట్ చేసే గిగావాట్
- నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగావకాశాలు
- మరిన్ని ఆర్థిక ప్రయోజనాల నాంది పలికిన ఈ దీపావళి
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఉద్ఘాటన



ప్రజాభూమి ప్రతినిధి – చిత్తూరు:
21వ శతాబ్దపు అదృశ్య నాడి గూగుల్ అన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. భారతదేశ తూర్పు డిజిటల్ విప్లవానికి విశాఖపట్నం నాయకత్వం వహించనుందని తెలిపారు. గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ భవిత మారనుందని ఆయన ఉద్ఘాటించారు చేశారు.గ్రీన్ డిజిటల్ పవర్ కి ఏపీ నమూనా రాష్ట్రంగా ఆవిర్భవించగలదని అభిప్రాయపడ్డారు. గూగుల్ రాకతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులు క్యూ కడుతున్న నేపథ్యంలో దీపావళి పర్వదినాన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. ఇంత గొప్ప ప్రాజెక్ట్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషితోనే సాధ్యమైందని ఆయన మంగళవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబులకు ధన్యవాదాలు తెలపడంతో పాటు దీపావళి శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ప్రపంచానికి భారతదేశం ఓ గుండె లాగా గూగుల్ సేవలు అందించనస్తూ,దేశ తూర్పు సముద్ర తీరాన్ని పునర్నిర్వచించగల ఇంజన్ లా పనిచేస్తుందన్నారు. డిజిటల్ యుగం రిఫైనరీగా విశాఖ పట్నం మారడానికి సిద్ధంగా ఉందన్నారు. ఒక గిగావాట్ సెంటర్ అనేది పవర్ ప్లాంట్ కి సమానమైన సాంకేతికతో కూడిన 21వ శతాబ్దపు అదృశ్య జీవనాడిగా వినియోగింపబడుతుందని చెప్పారు. కేవలం నిర్మాణంలోనే దాదాపు 1,700 మంది కార్మికులు పని చేస్తారనీ, స్థానిక యువతకు స్థిరమైన జీవనోపాధిని, శిక్షణను అందిచి, నిరుద్యోగ యువత ఉజ్వల భవితకు బాటలు వేయనుందన్నారు. సాంకేతిక, పరిపాలనా, నిర్వహణ పాత్రలలో శాశ్వత స్థానాలను కలిగి ఉంటుందని చిత్తూరు ఎంపీ తెలిపారు. డేటా సెంటర్ లోపల ప్రతి ఉద్యోగం దాని వెలుపల 3.5 నుంచి 7.4 అదనపు ఉద్యోగాలను సృష్టించగలదని పేర్కొన్నారు. ఇది లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ, సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అంతటా వేలాది జీవనోపాధి,బిలియన్ల రూపాయలు మౌలిక సదుపాయాలు, పరికరాలు, పునరుత్పాదక ఇంధనం, నిర్మాణాలకు బీజం పడిందన్నారు. రెస్టారెంట్‌లు, హౌసింగ్ మార్కెట్‌లు, సర్వీస్ ప్రొవైడర్లు , రవాణా సంస్థలు అభివృద్ధి చెందుతాయని, విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థ ఓడరేవులు, తయారీ వంటి సాంప్రదాయ పరిశ్రమలకు మించి వైవిధ్యభరితంగా మారడంతో పాటు డిజిటల్ ఎక్సలెన్స్ కేంద్రంగా రూపాంతరం చెందనుందన్నారు. ఇది మరింత ఆశాజనకంగా ఉంటుందని, డేటా సెంటర్‌లలోని అనేక కార్యాచరణ ఉద్యోగాలు సంవత్సరానికి 100,000 కంటే ఎక్కువ సృష్టించేందుకు వీలవుతుందన్నారు. కొన్ని అధికారిక డిగ్రీలు, నైపుణ్యాలు, నిబద్ధత అవసరమని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఆధారిత ఉపాధి నుంచి నైపుణ్యం-ఆధారిత శ్రేయస్సుకు ఈ మార్పు ఆంధ్రప్రదేశ్ .. వెలుపల ఉన్న యువతకు కొత్త తరం స్ఫూర్తినిస్తుందన్నారు. గూగుల్ క్లౌడ్ రాకతో ఆంధ్రప్రదేశ్లో సాంకేతిక విప్లవం ప్రారంభమైందనీ..,నవ్యాంధ్రప్రదేశ్ సాంకేతిక రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ క్లౌడ్ దాదాపు 15 బిలియన్ డాలర్లు.. (రూ.1.33 లక్షల కోట్ల) పెట్టుబడితో, 2 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబోతోందనీ.., ఇది కేవలం పెట్టుబడి కాదనీ.., భవిష్యత్ ఆంధ్రప్రదేశ్కు బలమైన పునాదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి ఫలితంగా ఈ అద్భుతమైన గ్లోబల్ పెట్టుబడి సాధ్యమైందన్నారు. 12 నెలల నిరంతర కృషితో, జాతీయ విధానాల్లో మార్పులు చేయించి రాష్ట్రానికి ఈ అవకాశాన్ని తీసుకురావడం మంత్రి లోకేష్ నాయకత్వం, సమర్థతకు నిదర్శనమని కొనియాడారు. విశాఖలో ఏర్పడబోయే సబ్ సీ కేబుల్ నెట్వర్క్ అంతర్జాతీయ కనెక్టివిటీకి నూతన గమ్యం కానుందని,. వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలపై దీని ప్రభావం గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బాటలు వేస్తుందని తెలియజేశారాయన. భవిష్యత్తును హోస్ట్ చేసే గిగావాట్ కేంద్రంగా విశాఖపట్నం మారనుందని, భావితరాలకు, నిరుద్యోగ యువతీ,యువకులకు ఉద్యోగావకాశాలకు కేంద్ర బిందువు అవుతుందని చెప్పారు. ఒక మాటలో చెప్పాలంటే ఇది సామాజిక మేలుకొలుపుగా పరివర్తనం చందనుందన్నారు. దీపావళి పర్వదినాన మరిన్ని ఆర్థిక ప్రయోజనాల నాంది పలికి, గొప్ప సంస్కరణగా, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మార్చి ప్రజల జీవితాలలో వెలుగులు నింపే ప్రాజెక్టుగా గూగుల్ తన ప్రస్థానాన్ని కొనసాగించనుందని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వివరించారు. అంతేకాకుండా గూగుల్ క్లౌడ్ రాక ఆంధ్రప్రదేశ్ భారత టెక్నాలజీకి నూతన శక్తి కేంద్రంగా నిలవబోతుందనీ, ఇది కేవలం రాష్ట్రానికి మాత్రమే కాదు, దేశానికి గర్వకారణమైన మైలురాయిగా,. ప్రపంచ "సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం" వైపు చూడటానికి ఇదే కారణమని వెల్లడించారు. ఈ చారిత్రాత్మక అడుగు -భవిష్యత్ తరాలకు ఆశ, అభివృద్ధి, ఆత్మవిశ్వాసం నింపే డిజిటల్ ఆంధ్రప్రదేశ్ వైపు తొలి అడుగు పడిందన్నారు.

# బఫర్ జోన్ ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -ఎస్సై అజయ్ కుమార్

వల్లిపి విద్యాసాగర్ రీజనల్ బ్యూరో(తిరుపతి జిల్లా, దొరవారిసత్రం)



దొరవారిసత్రం మండలంలో నీటి ప్రవాహ ప్రాంతాలలో(బఫర్ జోన్) ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్ మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై ప్రవహిస్తున్న నది కాలువ దాటేటప్పుడు, ప్రయాణించేటప్పుడు అధికారులు సూచనలు ఖచ్చితంగా మండల ప్రజలు పాటించాలని ఈ సందర్భంగా అజయ్ కుమార్ ప్రజలకు సూచించారు. మండల పరిధిలో ముఖ్యంగా తనియాలి గ్రామం సమీపంలో కాలంగి నది వంతెన భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రమాదకరమని ఆ వంతెన గుండా ప్రయాణించే ప్రయాణికులు, వంతెన అటువైపు ఉన్న గ్రామాల ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకొని అత్యవసరమైతే తప్ప బయటికి రాకుండా ఉండడం మంచిదని ఆయన తెలియజేశారు. ఒకవేళ నిత్యవసరాల కోసం బయటికి రావాల్సిన పరిస్థితి ఏర్పడితే మరో మార్గం గుండా ప్రయాణం సాగించాలని ప్రజలను కోరారు. దానితోపాటు పూలతోట గ్రామ సమీపంలో కన్నాకాలవ కూడా రోడ్డుపై ప్రమాదకరంగా ప్రవహిస్తూ ఉంటుందని అక్కడి కూడా ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా కోట సూళ్లూరుపేటకు ఈ రహదారి ప్రధాన మార్గం అదే గనుక అటువైపు నిత్యం శ్రీసిటీ, మాంబట్టు సెజ్ లలో ఉన్న కంపెనీలకు వెళ్లే కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దానికి తోడు మీజూరు తీర ప్రాంత గ్రామాలు వెదురుపట్టు, తుంగమడుగు, ముఖ్యంగా మినమనముడి గ్రామంలో మూడు కాలువల దగ్గర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అతి ముఖ్యమైనది మండల పరిధిలో రైల్వే అండర్ బ్రిడ్జిలు, దొరవారిసత్రం, అక్కరపాక, పోలిరెడ్డిపాళెం, అయ్యపాళెం, మినమనముడి రైల్వే అండర్ బ్రిడ్జిలు దాటేటప్పుడు రైల్వే అధికారులు సూచించిన డేంజర్ జోన్ కన్నా నీటి నిల్వలు ఎక్కువ ఉంటే అండర్ బ్రిడ్జి ద్వారా ప్రయాణించడం మానుకోవాలని ఎస్ఐ అజయ్ కుమార్ ఈ సందర్భంగా కోరారు. మండల పరిధిలో రెవెన్యూ పోలీస్ అధికారులు ఎప్పటికప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సూచనలు చేస్తుంటారని అవి ఖచ్చితంగా పాటించాలని ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ కోరారు. దొరవారిసత్రం తహసీల్దారు శైలాకుమారి అధ్వర్యంలో నీటి ప్రవాహ ప్రాంతాలలో అధికారులు మండల ప్రజలకు అందుబాటులో ఉంటారని వారు సూచనలు కచ్చితంగా పాటించాలని ఆయన తెలియజేశారు.

# ఆదూరు పల్లి విఆర్ఏ గా యాకసిరి అంకమ్మ

ప్రజాభూమి ప్రతినిధి – రాపూరు

మండలం పరిధిలో నే ఆదూరు పల్లి గ్రామ విఆర్ఏ గా విధులు నిర్వహిస్తూన్న యాకసిరి అశోక్ జూన్ 13న అనారోగ్యం తో మరణించిన విషయం విధితమే.ప్రస్తుతం ఆయన భార్య యాకసిరి అంకమ్మ ను అయన స్థానం లో నియమిస్తున్నట్లుగా మంగళవారం కండలేరు డ్యామ్ గెస్ట్ హౌస్ నందు వెంకటగిరి నియోజకవర్గం శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ చేతులు మీద గా నియామమాకా పత్రం ను అందజేయడం జరిగింది.



# భారీ వర్షాల నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :
బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాబోయే రెండు రోజులలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మధుసూదన్ రెడ్డి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి, ప్రజల భద్రత కోసం ముందస్తు చర్యలను పటిష్ఠంగా అమలు చేయాలని ,ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజల కోసం తక్షణమే పునరావాస కేంద్రాలనుఏర్పాటు చేసి, వారికి అవసరమైన సహాయం అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆలస్యం చేయకుండా సురక్షిత ఎత్తైన ప్రదేశాలకు తరలివెళ్లాలన్నారు వాగులు, వంకలు, నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు దాటే ప్రయత్నం చేయవద్దు. పాత భవనాలు, శిథిల గోడలకు దూరంగా ఉండాలి.విద్యుత్ స్తంభాలు, తెగిన తీగలకు దగ్గరగా వెళ్లవద్దుఇంట్లోకి నీరు వస్తే మెయిన్ స్విచ్ ఆఫ్ చేయాలి. త్రాగునీరు, మందులు, టార్చ్ లైట్లు, పొడి ఆహారం వంటి అవసరమైన వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలి. చిన్న పిల్లలు వర్షం లేదా వరద నీటి దగ్గర ఆడకుండా జాగ్రత్తపడాలి. అని సూచించారు

# తనియాలి సమీపంలో కాలంగి నది వంతెనను పరిశీలించిన ఆర్డీవో కిరణ్మయ్

ప్రజభూమి ప్రతినిది – దొరవారిసత్రం



మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా తనియాలి గ్రామ సమీపంలోనీ కాలంగి నది వంతెనను మంగళవారం సూళ్లూరుపేట అర్డిఓ కిరణ్మయ్ దొరవారిసత్రం తహసీల్దార్ శైలకుమారి, ఎస్సై అజయ్ కుమార్ లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి మాట్లాడుతూ.. బంగాళాకాతంలో అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండి అత్యవసరమైతే బయటకు రావాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా వంతెనలను రోడ్ల పై కాలువలు పొంగి ప్రవహించే ప్రదేశాలలో ప్రజలు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆమె ప్రజలకు సూచించారు. దానితో పాటు దొరవారిసత్రం మండలంలోని తనియాలి సమీపంలో కాలాంగి నది వంతెన దగ్గర పూలతోట కన్నా కాలువ దగ్గర రోడ్డు పై నీటి ప్రవాహం ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తుంటుందని అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా తాసిల్దార్ శైల కుమార్ కి సూచించారు. మండల పరిధిలోని రెవెన్యూ అధికారులు పోలీసు సిబ్బందితో సమన్వయ పరచుకొని నది కాలువలు పొంగి ప్రవహించే దగ్గర ప్రజలకు సూచనలు ఇస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సందర్భంగా మండల అధికారులకు తెలియజేశారు...

# ఔషధ మొక్కలపై ఉపాధి కోర్సులు

## -విసితో చర్చించిన సీఈవో చంద్రశేఖర్

## -ఔషధ మొక్కల నర్సరీని పెంచడానికి

## రూ. 6.50 లక్షల నిధులను విడుదల


ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఔషధ మొక్కల పెంపు, హెర్బల్ చికిత్సలపై ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమో కోర్సుల ప్రారంభం దిశగా కసరత్తు మొదలైంది. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ యూనివర్సిటీని సందర్శించారు. నూతన ఉపకులపతి ప్రొఫెసర్ టాటా నరసింహారావును కలిసి మర్యాదపూర్వకంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో విసితో పాటు ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.భూపతి నాయుడు, బోటనీ విభాగం ప్రొఫెసర్లు ప్రొ.టి.విజయ, ప్రొ.జె.కామాక్షి, ఫైనాన్స్ ఆఫీసర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను చర్చించారు. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే కోర్సుల ప్రారంభానికి వర్సిటీ అధికారులు సానుకూలతను వ్యక్తం చేశారు. రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమా కోర్సులకు అవసరమైన సిలబస్ విషయం కూలంకషంగా చర్చించారు. ఎస్వీయూ ప్రాంగణంలో ఔషధ మొక్కల నర్సరీని పెంచడానికి రూ. 6.50 లక్షల నిధులను విడుదల చేసినట్లు బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ప్రకటించారు. హెర్బల్ గార్డెన్ ఏర్పాటుకోసం తగిన ప్రతిపాదనలను పంపితే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు వర్సిటీ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# మండల ప్రజలు భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాభూమిప్రతినిధి – తడ



మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమంతంగా ఉండాలని తడ మండల తహసిల్దార్ శరత్ బాబు మండల ప్రజలకు తెలియజేశారు. గ్రామాలలో ఏదైనా సమస్య ఎదురైతే రెవెన్యూ అధికారులకు తెలియజేయాలని అత్యవసర సమస్యలకు మండలంలో 8106484322 ఫోన్ నెంబర్ తో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని రెవెన్యూ అధికారులు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటారని తెలియజేశారు. మండలంలో మంగళవారం 73.6 శాతం వర్షపాతం నమోదయిందని 25వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వర్షాలు అధికమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపడుతున్నామని తడ తాహసిల్దార్ శరత్ బాబు తెలియజేశారు.

# పశుసంవర్ధక రంగ అభివృద్ధి రైతు ఆదాయాన్ని పెంపొందించడంలో కీలకం

**జిల్లాలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో విస్తరించాలి కలెక్టర్ కీర్తి చేకూరి**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

పశుసంవర్ధక రంగం అభివృద్ధి రైతు ఆదాయాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో బలంగా విస్తరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ ప్రగతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి పశుసంవర్ధక శాఖ కార్యక్రమాల అమలు, మండలాల వారీగా సాధించిన పురోగతిని సమీక్షించి, అధికారులు లక్ష్యాలను సమయానుసారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గోకులం షెడ్ల లక్ష్యాలను సాధించేందుకు రైతుల నుండి దరఖాస్తులు సేకరించి, వాటి ప్రకారం మంజూరులు తీసుకోవాలని సూచించారు. బహు వార్షిక పశుగ్రాసాల లక్ష్యాలను సమయానికి సాధించాలని, కే పీ ఐ ఆధారంగా ప్రతి మండలంలోని పురోగతిని కూలంకషంగా సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంలో తెల్ల జాతి పశువుల ప్రాముఖ్యతను గుర్తించి, పశు ఆరోగ్య కార్యకర్తలు ( ఏ హెచ్ ఏ ) ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం పై పశు ఆరోగ్య కార్యకర్తలకు పూర్తి అవగాహన కలిగి ఉండేలా శిక్షణ, మార్గదర్శకాలు నిరంతరం ఇవ్వాలని సూచించారు. ప్రతి వారం నిర్వహించే జిల్లా సమీక్షల్లో ప్రకృతి వ్యవసాయం పై పశు ఆరోగ్య కార్యకర్తల అవగాహన స్థాయిని అంచనా వేసి, తగిన విధంగా ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. టి. శ్రీనివాసరావు, డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్లు డా. సుంకవల్లి సత్యనారాయణ (కొవ్వూరు), డా. మక్కెన వెంకటేశ్వరరావు (రాజమహేంద్రవరం), అలాగే సబ్‌డివిజనల్ ఏరియా వెటెరినరీ హాస్పిటల్స్ అసిస్టెంట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలి

**డి.బ్లాక్ నందు పలు సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల**





ప్రజా భూమి ప్రతినిధి హుకుంపేట

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం హుకుంపేట పంచాయితీ డీ.బ్లాక్ నందు నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను మరియు పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటికే రూరల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో ఆక్రమణలు తొలగించడం సహజమని, ఆ క్రమంలో డ్రైనేజీ నిర్మాణ పనులు కొంత జాప్యం అవుతాయని వివరించారు. నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా మురుగునీరు బయటకు పోయేందుకు వీలు లేక మురుగునీరు నిల్వ ఉండి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక మహిళలు తెలుపగా, స్థానిక రైతులతో మాట్లాడి పనులు పూర్తి అయ్యే వరకు మురుగునీరు బయటకు పోయేందుకు సహకరించాలని సూచించారు. నెల రోజుల వ్యవధిలో మొత్తం పనులు పూర్తి అవుతాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి డ్రైనేజీ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సర్వే చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎటువంటి అలసత్వం వహించినా చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. తదుపరి, సాటిలైట్ సిటీ సి.బ్లాక్ నందు కళ్యాణ మండపం నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి.ఇ రవికుమార్, ఏ.ఈ సంపత్ కుమార్, వాసిరెడ్డి బాబి, పెండ్యాల రామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, హీరా సింగ్, చామాంౖడి నాని, ఏఎంసీ డైరెక్టర్ బైరెత్తి సరోజినీ, నిచ్చినకోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, దారా అన్నవరం, పెంకే కోటేశ్వరరావు, బండారు సత్తిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధ్యాన మందిరం నిర్మాణానికి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వితరణ



ప్రజా భూమిరాజమహేంద్రవరం : ధ్యాన మందిరం నిర్మాణం కోసం రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పూనుకున్నారు. స్థానిక 42వ డివిజన్లోని హనుమాన్ ఆలయం వద్ద నిర్మించనున్న ధ్యాన మందిరం కోసం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ చారిటబుల్ ట్రస్ట్ తరఫున సహకారం అందించేందుకు నిర్ణయించారు. దీనిలో భాగంగా ప్రారంభోత్సవం సందర్భంగా నిర్మాణానికి అవసరమైన ఇనుప చువ్వలు, సిమెంట్ బస్తాలను కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుని సేవ చేసుకునే భాగ్యం లభించినందుకు తమ కుటుంబం అంతా ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ ట్రస్ట్ తరఫున ఎన్నో దైవ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా నగరంలోని పలు దేవాలయాల అభివృద్ధికి సహకారం అందించామని తెలిపారు. అలాగే విద్యార్థులను ఆదుకునేందుకు వారికి కావలసిన ఫీజులు చెల్లిస్తున్నామని, క్రీడాకారులకు క్రీడా పరికరాలు అందిస్తున్నామన్నారు. అలాగే పేద ప్రజల కోసం నిత్యం ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నామన్నారు. తమ ట్రస్ట్ తరఫున నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి: నాలుగు రోడ్లు రహదారి ఆరు లైన్లుగా అభివృద్ధిపై సమీక్ష

**తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 11 కి.మీ. పనులపై సమీక్ష**
**సమీక్ష లో ప్రజా ప్రతినిధులు మెరుగైన సూచనలను చెయ్యడం జరిగింది**
**ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి**






ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబింబమని, జాతీయ రహదారుల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత పనులను, గౌరవ ప్రజా ప్రతినిధులు వెల్లడించిన అంశాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనకాపల్లి%–%అన్నవరం%–%దివాన్ చెరువు సెక్షన్‌లోని ఎన్ హెచ్ 16 రహదారిని ఆరు లేన్ల పాక్షిక యాక్సెస్ నియంత్రిత హైవేగా విస్తరించే పనుల పురోగతిపై ఆమె సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఎ ఐ ), కన్సల్టెన్సీ సంస్థలు, జిల్లా అధికారులు, సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ "ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రహదారి సామర్థ్యాన్ని పెంచే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. అనకాపల్లి %–% దివాన్ చెరువు సెక్షన్ 6–లేన్ల విస్తరణ ప్రాజెక్ట్ తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి జిల్లాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. రహదారుల ద్వారా పారిశ్రామిక, వాణిజ్య రంగాలు ఉత్సాహాన్ని పొందడంతో పాటు ప్రయాణ సమయం తగ్గి ఆర్థిక లాభాలు కలుగుతాయి" అని ఆమె పేర్కొన్నారు.

2027 పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, రహదారి పనులు వేగవంతం చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి సూచించారు. "పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలు పెరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ప్రాజెక్టు పనులను సమయానికి పూర్తి చేయడం అత్యవసరం. జాప్యం లేకుండా భూసేకరణ, అనుమతుల మంజూరు, శాఖల సమన్వయాన్ని వేగవంతం చేయాలి" అని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను, ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకుని సమతుల్యమైన అలైన్‌మెంట్ తుది రూపు ఇవ్వాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అధికారులకు సూచించారు.

ఆవ రోడ్డు, జె ఎన్ రోడ్డు వద్ద అండర్ పాస్ రోడ్డు, ధవళేశ్వరం ప్రాంతంలో పనులు కోసం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొన్ని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని ఎంపీ సమావేశంలో తెలియ చేశారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, "తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సుమారు 11 కిలోమీటర్ల పొడవున ఈ జాతీయ రహదారి విస్తరించ నుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా, భూసేకరణ, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తాం అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.కృష్ణమూర్తి ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాజెక్ట్ మొత్తం 160.245 కి.మీ. పొడవున కొనసాగనుందని, ఇందులో తూర్పు గోదావరి జిల్లా భాగం రాజానగరం మండలం పరిధిలోని ఈస్ట్ గణుగూడెం, కలవచెర్ల, రాజానగరం, జగన్నాథపురం, వెంకటాపురం, నరేంద్రపురం, వెలుగుబండ గ్రామాల గుండా సాగుతుందని చెప్పారు. దివాన్ చెరువు వద్ద ప్రాజెక్ట్ ముగుస్తుందని, ప్రధాన జంక్షన్ల వద్ద ప్రమాద నివారణ చర్యల భాగంగా లైట్ వెహిక్యులర్ అండర్ పాస్‌లు, వాహన అండర్ పాస్‌లు, సురక్షిత క్రాసింగ్ మార్గాలు ప్రతిపాదించ బడ్డాయని వివరించారు.

ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి సమావేశంలో చక్రద్వారబంధం, వెలుగుబండ ప్రాంతాలకు వెళ్ళే రహదారి మార్గాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు , నిర్మాణాల ప్రతిపాదనలు పై స్పష్టంగా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. గామన్ బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలు రాజమండ్రి లో ప్రవేశించే క్రమంలో రాజానగరం, రాజమండ్రి వైపు ప్రత్యామ్నాయ రహదారి అనుసంధాన మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజానగరం నుంచి రాజమహేంద్రవరం కు సంబంధించిన జీరో పాయింట్, బ్లాక్ స్పాట్లు, కల్వర్ట్ పనుల నాణ్యత, మోరంపూడి ఫ్లైఓవర్ లైటింగ్, మ్యాజిక్ డ్రైన్స్ వంటి అంశాలపై కూడా దృష్టి సారించాలన్నారు. గౌరవ ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు పరిగణన లోనికి తీసుకుని పుష్కరాలకు ముందు అవసరమైన సదుపాయాలు పూర్తిచేయాలన్నారు. ,ల భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు పనులు అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీ ఏ.వి. సుబ్బరాజు, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, టెక్నికల్ మేనేజర్ వి.వి. రామకృష్ణ, సల్మాన్ అన్సారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. భాస్కర్ రెడ్డి, మేనేజర్ గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ పి. శ్రీకాంత్, పిసిబి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం. శంకరరావు, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ ఆర్. సత్యనారాయణ, ఏపీ ట్రాన్స్‌కో ఎస్.ఈ. టి. తిలక్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎస్‌బివి రెడ్డి, ఎడి మైన్స్ బి. లక్ష్మీనారాయణ, పి.ఆర్. ఎస్.ఈ. బాలకృష్ణ మరియు ఇతర శాఖల అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అమర వీరులకు ఘన నివాళి

**- సేవా స్ఫూర్తి - సమాజ భద్రతకు ప్రతీకగా పోలీసుల త్యాగం**
**- మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహ కిషోర్**



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం


అమరులైన పోలీసు సిబ్బందికి ఘన నివాళి అర్పిస్తూ రాజమహేంద్రవరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన పోలీస్ కమేమరేషన్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పోలీసు అధికారి డి. నరసింహ కిషోర్ తదితరులు పాల్గొని అమరుల త్యాగాలకు పుష్పాంజలి ఘటించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి భద్రతలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు నిర్వర్తిస్తున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 191 మంది అమరుల వీరోచిత సేవలను స్మరించుకోవడం గర్వకారణం. కుటుంబం కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే మీ సేవలు అమూల్యం. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల పట్ల నిబద్ధతతో ఉంది," అని అన్నారు.



జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడక్ ప్రాంతంలో చైనా దాడుల సందర్భంగా సిఆర్పిఎఫ్ జవానులు ప్రాణత్యాగం చేశారు. ఆ సేవా స్ఫూర్తిని , వారి ప్రాణ త్యాగం ను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది ఆత్మ నిబద్ధతతో పనిచేయాలని, వారి కుటుంబ సభ్యుల సహకారం విలువైనదని గుర్తించాలి," అని తెలిపారు. సభాధ్యక్షులు ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, "దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అన్నారు. మాదక ద్రవ్యాలు, సింథటిక్ డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను ఎదుర్కోవడంలో పోలీసు వ్యవస్థ మరింత కృషి చేయాలి," అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీలు (అడ్మిన్) ఎన్.బి.ఎం. మురళి కృష్ణ, (లా అండ్ ఆర్డర్) ఏ.వి. సుబ్బరాజు, (ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డీఎస్పీలు (ఎస్.బి) బి. రామకృష్ణ, (నార్త్ జోన్) వై. శ్రీకాంత్, (ఈస్ట్ జోన్) బి. విద్య, (సౌత్ జోన్) కిషోర్, (కొవ్వూరు) దేవకుమార్, (ఏ ఆర్) రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అమరులైన 191 మంది పోలీసుల పేర్లు చదివి వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులు, తదితరులు చివరగా స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి గౌరవ వందనం సూచికగా నివాళులు అర్పించారు.

# ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య అవార్డులు - 2026 దరఖాస్తుల ఆహ్వానం



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం


కేంద్ర ప్రభుత్వం అందించే అత్యున్నత క్రీడా పురస్కారాలు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య అవార్డులతో పాటు రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారాలు 2026 సంవత్సరం కి గాను సంబంధించి అర్హులైన క్రీడాకారులు, కోచ్‌లు మరియు సంస్థలు తమ దరఖాస్తులను సమర్పించ వలసిందిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డి. ఎం. ఎం. శేషగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదే శాల మేరకుఆసక్తిగల అభ్యర్థులు 2025 అక్టోబర్ 28 రాత్రి 11.59 గంటల లోపు కేంద్ర ప్రభుత్వ క్రీడా శాఖ అధికారిక వెబ్‌సైట్ https://dbtyas-sports.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలనీ తెలియ చేయడం జరిగింది. దరఖాస్తు విధానం, అర్హత నిబంధనలు మరియు ఇతర వివ రాల కోసం పై పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు అని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కి జన్మదిన శుభాకాంక్షలు

**తెలిపిన....ముదునూరి మురళీకృష్ణ రాజు శెట్టి బత్తుల కుమార్ రాజా**

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

అన్నవరంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో జరిగిన మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు జన్మదిన వేడుకల్లో పాల్గొని సుబ్బారావు దంపతులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలియచేసిన వైసీపీ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నవరం సర్పంచ్ శెట్టి బత్తులకుమార్ రాజా అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్, అన్నవరం వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, అన్నవరం వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, నాయకులు కొన బాబ్జి, బలువు రాంబాబు,బొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధినేత మేడా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ సాధించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరోచిత పోరాటంతో 1943 అక్టోబర్ 21 న అధికారికంగా ప్రకటించుకున్న భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయం వద్ద అర్పిసి అధినేత మేడా శ్రీనివాస్ సారథ్యంలో అత్యంత ఘనంగా నేతాజీ సాధించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను జరుపుకున్నారు . ముందుగా జాతీయ జండాను మేడా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు . అనంతరం భారతదేశం కోసం నేతాజీకి వెన్ను దన్నుగా నిలిచి ఆత్మ బలిదానానికి సిద్దపడిన యోధురాలు నీరా ఆర్యా ను స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం కోసం పాకిస్తాన్ జైల్లో చిత్రహింసలు అనుభవించి దేశం కోసం ప్రాణాలు విడిచిన రవీంద్ర కౌశిక్ లన స్మరించుకున్నారు . నేతాజీ ని స్ఫూర్తిగా తీసుకుని ఎందరో ఆత్మబలిదానాలతో సాధించుకున్న స్వాతంత్ర్యం దినం 1943,అక్టోబర్ 21 తేది అని , ఈ రోజునే నేతాజీ సారథ్యంలో అధికారికంగా భారతీయ పాలన అధికారం లోకి వచ్చిందన్నారు. ఈ రోజు భారతీయుల వీరోచిత పోరాటాలకు , నేతాజీ గుండె ధైర్యానికి బ్రిటిష్ పాలకులు భయపడి పారిపోయిన గొప్ప రోజు నేటి రోజు . అప్పటి కొంతమంది భారతీయ బ్రిటిష్ వారి మోచేతుల నీళ్లు త్రాగిన ఆ నాటి కాంగ్రెస్ అధినేతలు భారతీయుల ప్రాణ త్యాగాలతో నేతాజీ ప్రకంపనలతో సాధించిన స్వాతంత్రియాన్ని ఎలాగైనా మరుగున పెట్టాలి అని బ్రిటిష్ వారితో కుట్రలు సాగించి ఈ వీరోచిత దినం ను చరిత్ర పుటల్లో కనుమరుగయ్యే విధంగా కుట్రలు చేసారు నేటికి సాధించు కున్నటువంటి స్వాతంత్ర్యం ను విస్మరిస్తు గాంధీ – నెహ్రూ లు ప్రకటించిన స్వాతంత్ర్య దినం ను వేడుకగా జరుపుకుంటున్నాము . సాధించుకున్నటువంటి స్వాతంత్ర్యం ను మరిచిపోతున్నాము. ఇక నుండి ప్రతి భారతీయుడు నేతాజీ సారథ్యంలో పూర్తి స్వేచ్ఛను సాధించుకున్న రోజు అక్టోబర్ 21 న స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవాలని , ప్రభుత్వం కూడా ఈ వాస్తవ వీరోచిత చరిత్రను గుర్తించి స్వాతంత్ర్య వేడుక దినంగా ప్రకటించాలి . ఈ రోజునే సెలవు దినంగా ప్రకటించాలని , నేతాజీ స్ఫూర్తితో భారతీయులు అందరు దేశం కోసంమే బ్రతకాలి , దేశం కోసమే మరణించాలి అనే ఉగ్గు పాలను జన్మతః బిడ్డలకు తల్లిదండ్రులు ఊపిరిగా నింపాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు . రాజకీయాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ గొప్ప దినం ను స్వాతంత్ర్య దినంగా ఆచరించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మన భారత పౌరులను కోరారు .అనంతరం బ్రిటిష్ వారిని గజ గజ లాడించిన భారతీయ యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటం వద్ద గౌరవ అంజలి ఘటించి పౌర వందనాలు సమర్పించారు . వందేమాతర గీతాలాపనతో దేశ భక్తిని చాటుకున్నారు . దేశం కోసం బ్రిటిష్ వారితో అంతిమ పోరాటం సాగించి స్వేచ్ఛను ప్రసాదించిన ఆ మహా యోధుడు మరణం ఒక మిస్టరి. ప్రజల హృదయాల్లో నేటికి జీవించి ఉన్నటువంటి ఒక మహా నేత సుభాష్ చంద్ర బోస్ . యావత్ ప్రపంచంలోనే వుండరు . నేతాజీ వంటి మరో పోరాట యోధుడు నేటికి లేరని , నేతాజీ భారతీయుల ప్రతిష్టకు ఐ కాన్ కు మించిన ఐ కాన్ వంటివారు .అనంతరం పార్టి సెక్యులర్స్ , శ్రేణులు సాధించుకున్న స్వాతంత్ర్య దినోత్సవ దినం గొప్పతనంను స్మరించుకుని స్వీట్లు పంచుకున్నారు . భారతీయుల త్యాగాలను చర్చించుకున్నారు .



ఈ చారిత్రిక భారత స్వాతంత్ర్య వేడుకలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు , కాసా రాజు , డి వి రమణమూర్తి , లంక దుర్గా ప్రసాద్ , బర్ల ప్రసాద్, ఎమ్ డి హుస్సేన్ , దుడ్డే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , వాడపల్లి జ్యోతిష్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , కొల్లి సత్యనారాయణ , ద్వాదశి శ్రీనివాసరావు, కాకర ప్రసాద్ , దోషి నిషాంత్ , వల్లి శ్రీనివాసరావు, యర్రా బాల మురళి కృష్ణ , చల్లా సాంబశివరావు , ఖండవల్లి శ్రీనివాసరావు , కూరాకుల నాగమణి , మీసాల హైమావతి , మాసా అప్పాయమ్మ, నాగూరు దుర్గ , వాసంశెట్టి శిరీషా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 13

బుధవారం 22, అక్టోబర్ 2025


## ప్రజల కోసం పోరాడే ఐ.ఎఫ్.టి.యు.ని ఆదరించండి : ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కె.వి. రమణ పిలుపు

ప్రజాభూమి - ఏలూరు

కార్మికవర్గంతో పాటు అన్నివర్గాల ప్రజల సమస్యలపైన నిరంతరం పోరాడుతున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్టియు)కి అండదండలు అందించాలని ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుండి 4 వరకు ఏలూరులో జరిగే ఇఫ్టూ రాజకీయ తరగతులు మరియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిమిత్తం మంగళవారం అంబికా సెంటర్లో ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. వారు మాట్లాడుతూ దేశంలో కార్మికుల పరిస్థితులు ఘోరంగా తయారవుతున్నాయనీ, ప్రజలెన్నుకున్న పాలకులు ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని చైతన్యపరిచి, మరింత పట్టుదలగా పోరాడేందుకు ఉద్యమ శ్రేణులకు ఈ రాజకీయ తరగతులు ఉపయోగపడతాయని వివరించారు. ఈ తరగతుల నిర్వహణ అత్యంత ఖర్చుతో కూడుకున్నది కావున ఏలూరు పట్టణ ప్రజలు ఆర్థికంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర సహాయ కార్యదర్శి యు .వి,జిల్లా కోశాధికారి ఎం. నాగరాజు, నగర ప్రధాన కార్యదర్శి ఎర్రా శ్రీనివాసరావు, పి.డి.ఎస్.యు. జిల్లా అధ్యక్షులు కె.నాని, ఇఫ్టూ నాయకులు కె. విజయలక్ష్మి, రమణ, మనోజ్, అన్నవరం, శ్రీను, గంగరాజు, నెహ్రూ బాబు, అప్పారావు, రాము, లక్ష్మణ,క్రిష్ణ పాల్గొన్నారు.




## పోలీసుల త్యాగాలు ఎనలేనివి

### ఎమ్మెల్యే రోషన్ కుమార్




ప్రజా భూమి ప్రతినిధి - చింతలపూడి

పోలీస్ అమర వీరుల త్యాగాలు ఎనలేనివి అని చింతలపూడి నియోజవర్గ ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ అన్నారు.మంగళవారం పోలీస్ లు అమర వీరులు సంస్మరణ దినోత్సవం సందర్భంగా చింతలపూడి పట్టణంలో, విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమర పోలీసులకు నివాళులు అర్పిస్తూ, ర్యాలీ నిర్వహించినారు. ఈ ర్యాలీ చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ మాట్లాడుతూ దేశ సరిహద్దులలో, అంతర్గత భద్రతలో పోలీసులు చేసిన త్యాగాలను స్మరించు కోవాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో, నేర నియంత్రణలో మరియు ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీసులు అందిస్తున్న నిరంతర సేవలను కొనియాడారు. పోలీసులు ప్రజలకు కేవలం చట్టాన్ని అమలు చేసేవారే కాకుండా, ఆపదలో ఆదుకునే మిత్రులు అని తెలియజేశారు. డయల్ 112 వంటి అత్యవసర సేవలతో పాటు, సమాజంలో భద్రత, న్యాయం అందించ డంలో పోలీసుల పాత్రను వివరించారు. పోలీసులు లేకుండా ఏ సమాజం కూడా ప్రశాంతంగా ఉండలేదని, నిరంతరం 24 గంటలు శ్రమించే పోలీసుల కుటుంబాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు. ఈ ర్యాలీ లో ఎస్సై సతీష్ కుమార్,లోక్ అదాలత్సభ్యుడు ఎం డి అక్బర్ అలీ,సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవ విడత రీసర్వే వేగవంతం చేసి మంచి ఫలితాలు సాధించాలి

- రైతులు సమక్షంలోనే పారదర్శకంగా గ్రౌండు ట్రూత్కింగు పనులు పూర్తి చేయాలి
- జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ్

ప్రజా భూమి ప్రతినిధి - పెదపాడు

పెదపాడు మండలం పునుకొల్లు గ్రామంలో మంగళవారం రీ సర్వేలో భాగంగా గ్రౌండు ట్రూత్కింగు సర్వే పనులు రైతులతో కలిసి స్వయంగా వరి పోలాలులోకి వెళ్ళి జిల్లా జాయింటు కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ పరిశీలించారు. రైతులతో మాట్లాడి పనులు ఏలా జరుగుతున్నాయని ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలని అడగటంతో మాకు బాగా జరుగుతున్నాయని ముందుగా మాకు తెలియజేసారని, మా సమక్షంలోనే జరుగు తున్నాయని చెప్పడంతో జిల్లా జాయింటు కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ, జిల్లాలో అక్టోబరు 03వ తేదీ నుండి మూడవ విడత రీ సర్వే పనులు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఏలూరు జిల్లాలో మొదట, రెండవ విడత గ్రామాల్లో రీ సర్వే విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబరు 03 నుండి మరో 59 గ్రామాలలో రీ సర్వే 60 పనిదినాల్లో పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు అందరూ సహకరించాలని, రెవిన్యూ సిబ్బంది మీ భూమి ఎప్పుడు సర్వే చేస్తారో ముందుగా మీకు నోటీసు ద్వారా తెలియపరుస్తారని తెలిపారు. మీ భూమిని రీ సర్వే చేసే సమయంలో రైతులు హాజరయ్యి సహకరించాలని అన్నారు. సర్వే పూర్తి అయిన అనంతరం ఏరైతు భూమి ఎంత ఉందో నోటీసు ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు ఉంటే స్పష్టమైన సమాచారాన్ని సంబంధిత శాఖలు అధికారులకు రైతులు ఇవ్వాలని జిల్లా జాయింటు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి అన్సారీ, తహశీల్దారు ఏ.కృష్ణజ్యోతి, మండల సర్వేయరు, రెవెన్యూ, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## కల్వర్టు నిర్మాణం కోసం తక్షణ చర్యలు తీసుకుంటా

### శాసనసభ్యులు బాలరాజు



ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

భారీ వర్షాలకు వంక వారి గూడెం వెళ్లే దారిలోని కలవర్టు కొట్టుకుపోవడంతో స్థానికులు ధర్నా నిర్వహించారు. ప్రమాదాలు జరగక మునుపే కల్వర్టు నిర్మాణం చేపట్టాలని నిరసనలు తెలిపారు. దీంతో స్థానిక శాసనసభ్యులు కల్వర్టును పరిశీలన చేశారు. జీలుగుమిల్లి మండలంలోని వంకవారిగూడెం గ్రామంలో ఉన్న కాలువ కల్వర్టు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిని, గ్రామస్తుల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ పరిస్థితిని పరిశీలించేందుకు మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రత్యక్షంగా కల్వర్టును సందర్శించారు. గ్రామ ప్రజల నుంచి వివరాలు తెలుసుకొని, సంబంధిత అధికారులతో చర్చించి, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## దివ్యాంగ విద్యార్థుల మధ్య మంత్రి నిమ్మల దీపావళి వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు.

అభం శుభం తెలియని భగవంతుని స్వరూపులైన మానసిక దివ్యాంగులతో కుటుంబ సమేతంగా దీపావళి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని తృప్తిని కలిగించిందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా సోమవారం రాత్రి పాలకొల్లులో అంజలి మానసిక దివ్యాంగుల పాఠశాలలో మానసిక విద్యార్థులతో కలిసి కుటుంబ సమేతంగా మంత్రి రామానాయుడు దీపావళి పండుగను జరుపుకున్నారు. విద్యార్థులందరికీ కొత్త దుస్తులను మంత్రి రామానాయుడు, ఆయన సతీమణి సూర్య కుమారి దంపతులు, ఇటీవల కొత్తగా వివాహమైన కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ లతో కలిసి అందజేశారు. స్వయంగా స్వీట్లు తినిపించారు. కొద్దిసేపు మానసిక పిల్లలతో సరదాగా గడిపారు. వారితో కలిసి బాణా సంచా ను కాల్చారు. అక్కడే ఉన్న గోశాలలో ఆవులకు దాణ తినిపించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ కుటుంబ సమేతంగా దివ్యాంగుల మధ్య దీపావళి రోజున కుటుంబ సభ్యులు లేరు అనే లోటు లేకుండా కుటుంబ సమేతంగా వచ్చి వారి మధ్య పండుగ జరుపుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం దీపావళి రోజున దివ్యాంగులతో గాని, ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో గాని విద్యార్థులతో జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రసాద్, ధర్మారావు ఫౌండేషన్ సభ్యులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, దీప్తి అప్పారావు బొక్క రమాకాంత్, మండెల రాంప్రసాద్, మేడిశెట్టి కేశవ, కిలారు రామారావు, వందనపు ప్రసాద్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.



## నేడే ఐటిడిఏ ముట్టడి

ప్రజాభూమి ప్రతినిధి - కుకునూరు

పోడు భూముల పట్టాలు ఏజెన్సీ గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేడు జరిగే కె ఆర్ పురం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు మంగళవారం కుక్కునూరు పార్టీ కార్యాలయంలో జరిగిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు పోలవరం ప్రాజెక్టు ముంపుతో కుక్కునూరు వేలేరుపాడు మండలాల్లో గిరిజన గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం గాలికి వదిలేసింది అని ఆరోపించారు పోడు భూములకు పట్టాలు ఇప్పిస్తామన్న ప్రభుత్వాల హామీలు నెరవేరకపోవడంపై ఆయన ధ్వజమెత్తారు కాగా ఐటీడీఏ ముట్టడికి విలీన మండలాల నుంచి గిరిజనులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కొన్నే లక్ష్మయ్య ఐత సురేష్ బాబు ఎం వెంకటాచారి రమణయ్య బాబురావు పాపారావు నగేష్ శ్యామల తదితరులు పాల్గొన్నారు

## పశువైద్యశాలకు దాత బాయి రాంప్రసాద్ ఆర్థిక సాయం





ప్రజాభూమి ప్రతినిధి - దెందులూరు

కొవ్వలిలోని మండల పశువైద్యశాలకు ఉండ్రాజవరం గ్రామా నికి చెందిన దాత బాయి రాం ప్రసాద్ ఐదు కుర్చీలు అందజే శారు. మంగళవారం వైద్యశాలలో మండల పశువైద్యాధికారి డాక్టర్ హరికృష్ణకు ఐదు కుర్చీలను అందజేశారు. దాత దాతృత్వాన్ని వైద్యాధికారి హరికృష్ణ అభినందించారు.

## చెరువులపై శాశ్వత హక్కు కల్పించాలి : రజక సంఘం జిల్లా అధ్యక్షులు కట్లయ్య




ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

గ్రామ గ్రామాన రజకచెరువులపై రజకులకు శాశ్వత హక్కు కల్పించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు చిలక పల్లి కట్లయ్య అన్నారు.కొవ్వలి గ్రామంలో జిల్లా రజక సంఘ అధ్యక్షులు చిలకలపల్లి కట్టయ్య అధ్యక్షతన, కొవ్వలి గ్రామ నూతన శ్రీ అంకమ్మ తల్లి రజక జన సంఘం జన సంఘం. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రజక సంఘం అధికార ప్రతినిధి సాంబశివరావు , ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు పట్టణ అధ్యక్షులు వై. నాగశేషు ఆధ్వర్యంలో నూతన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అధ్యక్షులుగా గోవాడ సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. సెక్రటరీగా గోవాడ దుర్గారావును ఎన్నుకున్నారు. ట్రెజరర్ గా గుళ్ళ పూడి శ్రీనివాసరావు అలియాస్ రమేష్ ను ఎన్నుకోవడం జరిగినది. జిల్లా రజక సంఘ జాయింట్ సెక్రెటరీగా గోవాడ శ్రీనివాసరావును జిల్లా సంఘంలోనికి తీసుకోవడం జరిగినది. అలాగే మిగిలిన మెంబర్లు అందరినీ కూడా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మొత్తం 50 మంది రజక కుటుంబాలు ఉండగా 40 కుటుంబాలు హాజరై పై కమిటీకి మద్దతు పలికారు. చిలకలపల్లి కట్లయ్య మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న రజక సంఘాలు కలిసి కట్టుగా ఉండాలని ఎటువంటి గొడవలకు తావివ్వకుండా అందరూ ఐక్యంగా ఉండి మనకు రావలసినటువంటి రాయితీలుకు గొడవలు పడకూడదని అందరూ ఐక్యంగా ఉండి మనకు రావలసినటువంటి రాయితీలు సాధించేందుకు ప్రతి ఒక్కరు పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ ఆధ్వర్యంలో కొవ్వలిలోని రజకుల అభివృద్ధికి కృషి చేయాలని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అలాగే నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీ ఆధ్వర్యంలో కొవ్వలిలోని రజకుల అభివృద్ధికి కృషి చేయాలని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చిలకలపల్లి అన్నారు. రజిత జన సంఘం గౌరవ అధ్యక్షులుగా గుళ్ళ పూడి వెంకటేశ్వరరావును, గోవాడ శ్రీ రాములు, వీరావల్లి సుబ్బారావు ను ఎన్నుకున్నారు.ఇంకా మిగిలిన మెంబర్స్ ను ఎన్నుకున్నారు.

## ట్రంప్ దిష్టి బొమ్మ దగ్ధం




ప్రజాభూమి ప్రతినిధి - జంగారెడ్డిగూడెం

పట్నంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మంగళవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు భారత దేశ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధానాలు అవలంబిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు దీనిపై కేంద్ర ప్రభుత్వం బిజెపి కనీసం ప్రశ్నించకపోవడం దారుణమని రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ. రవి విమర్శించారు కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు






ప్రజాభూమి ప్రతినిధి - జీలుగుమిల్లి

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోటిసంతకాలసేకరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో పేద ప్రజలకి అండగా అందవలసిన ప్రభుత్వ పథకాలు కూటమిప్రభుత్వంలో అందటంలేదని తెల్లంబాలరాజు తెలియజేశారు. పేద ప్రజలు అందవలసిన విద్య వైద్యం అనేది రాష్ట్రంలో కరువైందని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుందని ఈ కల్తీ మద్యం వల్ల ఎంతోమంది అమాయకులు చనిపోతున్నారు. అని రాష్ట్రం లో కబ్జాలు దౌర్జన్యాలు అనేవి విపరీతంగా పెరిగిపో యింది అని ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నాయి. ప్రజలు అండగా ఉండ వలసిన ప్రభుత్వం నిమ్మకు నీరుతున్నట్టు చూస్తుంది అని పేదవాడికి అందవలసిన మెడికల్ కాలేజీలు విద్య అనేది ప్రైవేటీక రణ చేయడం చాలా బాధాకరమని తెలియ జేశారు. ఈ ప్రైవేట్ కరణం చేయడం అనేది వెనక్కి తీసుకునే అంతవరకు మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు గ్రామస్థాయి నుంచి, నియోజకవర్గ స్థాయి నుంచి, జిల్లా స్థాయి నుంచి, రాష్ట్రస్థాయి నుంచి, ఈకోటి సంతకాల సేకరణ చేపట్టి ప్రజల తరఫున పోరాడి గవర్నర్‌కి అందజేస్తామని అన్నా రు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ చందాప్ర సాద్, జడ్పిటిసి మల్లం వసంత, వైస్ ఎంపీపీ సోమగాని శ్రీను, సెకండ్ వైస్ఎంపీ ఉప్పల లలితకుమారి, పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల రామ్ పండు, జిల్లా సెక్రెటరీ బోధ శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరి టోనీ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంతు వెంకట్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ములకాలబాబు, ఆకుల రవి, సత్తిబాబు, గ్రామస్థాయి, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో భూగర్భ జలాలు స్థాయిని పెంచాలి

- మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణం (అర్.ఆర్.ఆర్) పనులపై ప్రతిపాదనలు వెంటనే పూర్తి చేయాలి
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్




ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా

జిల్లాలో భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిమాణం (ఆర్ ఆర్.ఆ) పనులు, భూగర్భ జలాల పెంపు, తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, జిల్లాలో ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో భూగర్భ జలాల స్థాయి తక్కువగా ఉందని, భూగర్భ జలాల స్థాయి ని గణనీయంగా పెంచేలా ఇరిగేషన్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో భూగర్భ జలాలకు సంబంధించి జిల్లా భూగర్భ జలాల వివరాలతో కూడిన బులిటెన్‌ను ప్రతీ నెల రూపొందించాలన్నారు. జిల్లాలో మొత్తం1513 మైనర్ ఇరిగేషన్ చెరువులు ఉండగా, వాటిలో మొదటి దశలో 175 చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాల పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, అదేవిధంగా 100 సాగు, త్రాగు నీటి చెరువుల ఫిల్లింగ్‌నకు సంబంధించి ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి సమర్పించామన్నారు. మైనర్ ఇరిగేషన్ చెరువుల మరమ్మత్తులు, పునరుద్ధరణ, పునర్నిర్మాణాల పనులకు సంబంధించి రూపొందించాల్సిన ప్రతిపాదనలపై ప్రతీ వారం లక్ష్యాలను నిర్దేశించుకుని, ప్రతిపాదనలు రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. భూగర్భ జలాలపెంపు, సాగు, త్రాగునీటి చెరువుల నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇరిగేషన్ శాఖ ఎస్ఈ దేవ ప్రకాష్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ త్రినాధరావు, డ్వామా పీడీ సుబ్బారావు, భూగర్భ జల శాఖ డిడి పి . కోదండరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా దీపావళి వేడుకలు





ప్రజా భూమి ప్రతినిధి - దెందులూరు

గ్రామ గ్రామాన, ఇంటింటా వైభవంగా దీపావళి వేడుకలు జరిగాయి .దెందులూరు తాసిల్దార్ బి సుమతి, ఏలూరు తాసిల్దార్ గాయత్రి ప్రత్యేకంగా రంగవల్లులను వేసి వాటిలో దీపాలను అలంకరించారు. కుటుంబ సభ్యులు బంధువులు సమక్షంలో దీపావళి వేడుకలను జరుపుకున్నారు. తాసిల్దారులు సుమతి, గాయత్రి ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాభూమి
జనరల్ 14
బుధవారం 22, అక్టోబర్ 2025

# తిరుమల తరువాత తిరుమలలా.. వాడపల్లి వైభవం

- లక్షలాదిగా భక్తులు తరలివస్తున్న వాడపల్లి అభివృద్ధికి చేయూతనందించండి.
- దేవాదాయశాఖామంత్రి ఆనంతో చర్చించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు విజ్ఞప్తి.
- పలు అభివృద్ధి పనులకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

ఆత్రేయపురం - కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి అవసరమైన పనులు మంజూరు చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. మంగళవారం తాడేపల్లి లోని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి క్యాంప్ ఆఫీసులో ఆయనను కలుసుకొని పలు అంశాలపై చర్చించారు. తిరుమల తరువాత తిరుమలలా వాడపల్లి అభివృద్ధి చెందుతుందని ఆయన మంత్రి ఆనంకు తెలియజేశారు. ఏడు శనివారాల వెంకన్న దర్శనంతో ఆలయం శనివారం ఇల వైకుంఠాన్ని తలపిస్తుందని తెలిపారు. ఈ మధ్య ముగిసిన 13వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్న విషయాన్ని తెలియజేశారు. శనివారంతో పాటు మిగిలిన రోజుల్లోనూ భక్తుల రద్దీ అధికంగా ఉంటుందన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వెల్లువలా తరలివస్తున్న భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు, వాడపల్లిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం దేవాదాయ శాఖ నుంచి అనుమతులు త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. వాడపల్లి ఆలయ విశిష్టతను పురస్కరించుకొని స్వామివారి దర్శనం చేసుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయనకు ఆహ్వానం పలికారు. స్వామి వారి ప్రసాదం ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరావు, మైగపుల గురవయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బేబీ మీనాక్షమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా సెక్రెటరీ పొగాకు శ్రీను



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం నియోజకవర్గం మాజీ మంత్రి అమలాపురం పార్లమెంట్ కో ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ సతీమణి పినిపే బేబీ మీనాక్షమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పలగుప్తం మండలం ఎస్ యానం గ్రామానికి చెందిన జిల్లా సెక్రటరీ పొగాకు శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు లంకే శ్రీను, అడబాల సాయి, అడబాల సుభాష్, రేవు రాజేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలి

### డి.బ్లాక్ నందు పలు సమస్యలను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే గోరంట్ల






ప్రజా భూమి ప్రతినిధి-హుకుంపేట

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను అధికారులు విధిగా తనిఖీ చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. మంగళవారం హుకుంపేట పంచాయితీ డీ.బ్లాక్ నందు నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ పనులను మరియు పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇప్పటికే రూరల్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో ఆక్రమణలు తొలగించడం సహజమని, ఆ క్రమంలో డ్రైనేజీ నిర్మాణ పనులు కొంత జాప్యం అవుతాయని వివరించారు. నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా మురుగునీరు బయటకు పోయేందుకు వీలు లేక మురుగునీరు నిల్వ ఉండి ఇబ్బందులు పడుతున్నారని స్థానిక మహిళలు తెలుపగా, స్థానిక రైతులతో మాట్లాడి పనులు పూర్తి అయ్యే వరకు మురుగునీరు బయటకు పోయేందుకు సహకరించాలని సూచించారు. నెల రోజుల వ్యవధిలో మొత్తం పనులు పూర్తి అవుతాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి డ్రైనేజీ నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సర్వే చేసి వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో ఎటువంటి అలసత్వం వహించినా చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. తదుపరి, సాటిలైట్ సిటీ సి.బ్లాక్ నందు కళ్యాణ మండపం నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి.ఇ రవికుమార్, ఏ.ఈ సంపత్ కుమార్, వాసిరెడ్డి బాబి, పెండ్యాల రామకృష్ణ, గారపాటి నాగేశ్వరరావు, కొల్లి దుర్గాప్రసాద్, సోమేశ్వరరావు, హీరా సింగ్, చామాంద్రి నాని, ఏఎంసీ డైరెక్టర్ బైరెత్తి సరోజినీ, నిచ్చినకోళ్ల సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను, దారా అన్నవరం, పెంకే కోటేశ్వరరావు, బండారు సత్తిబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు సురేష్‌కి చిరు సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం స్థానిక విద్యానిధి స్కూల్లో గనిశెట్టి వెంకటేశ్వర రావు(బాబీ మాస్టర్), విద్యా సంస్థల చైర్మన్ ఏబీ నాయుడు మరియు స్కూల్ ప్రిన్సిపల్ తీగల మాధవి ఆధ్వర్యంలో ప్రముఖ సమాజ సేవకులు సురేష్ కి చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా బాబీ మాస్టర్ మాట్లాడుతూ ఒంటరిగా దాతల సహకారంతో కొన్ని వందల కుటుంబా లకి సహాయం చేస్తూ సమాజంలో పేరుకు పోయిన రుగ్మతలపై కూడా పోరాటం చేస్తున్న సురేష్ అభినందనీయుడు అన్నారు. నాయుడు మాట్లాడుతూ ఇంకా మంచి పనులు చేయాలని కొనియాడారు. సమాజంలో విలువల కోసం శ్రమిస్తున్న సురేష్‌ని మాధవి ఆశీర్వదించారు.

పశుసంవర్ధక రంగ అభివృద్ధి

## రైతు ఆదాయాన్ని పెంపొందించడంలో కీలకం

- జిల్లాలో గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో విస్తరించాలి
- కలెక్టర్ కీర్తి చేకూరి




ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

పశుసంవర్ధక రంగం అభివృద్ధి రైతు ఆదాయాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని గ్రామ స్థాయిలో బలంగా విస్తరించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ ప్రగతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి పశుసంవర్ధక శాఖ కార్యక్రమాల అమలు, మండలాల వారీగా సాధించిన పురోగతిని సమీక్షించి, అధికారులు లక్ష్యాలను సమయానుసారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గోకులం షెడ్ల లక్ష్యాలను సాధించేందుకు రైతుల నుండి దరఖాస్తులు సేకరించి, వాటి ప్రకారం మంజూరులు తీసుకోవాలని సూచించారు. బహు వార్షిక పశుగ్రాసాల లక్ష్యాలను సమయానికి సాధించాలని, కే పీ ఐ ఆధారంగా ప్రతి మండలంలోని పురోగతిని కూలంకశంగా సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంలో తెల్ల జాతి పశువుల ప్రాముఖ్యతను గుర్తించి, పశు ఆరోగ్య కార్యకర్తలు ( ఏ హెచ్ ఏ ) ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం పై పశు ఆరోగ్య కార్యకర్తలకు పూర్తి అవగాహన కలిగి ఉండేలా శిక్షణ, మార్గదర్శకాలు నిరంతరం ఇవ్వాలని సూచించారు. ప్రతి వారం నిర్వహించే జిల్లా సమీక్షల్లో ప్రకృతి వ్యవసాయంపై పశు ఆరోగ్య కార్యకర్తల అవగాహన స్థాయిని అంచనా వేసి, వారిని తగిన విధంగా ప్రోత్సహించాలని అధికారులని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. టి. శ్రీనివాసరావు, డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్లు డా. సుంకవల్లి సత్యనారాయణ (కొవ్వూరు), డా. మక్కెన వెంకటేశ్వరరావు (రాజమహేంద్రవరం), అలాగే సబ్‌డివిజనల్ ఏరియా వెటెరినరీ హాస్పిటల్స్ అసిస్టెంట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు తగవు

- కులాల మధ్య చిచ్చుకు అంబటి రాంబాబు, జక్కంపూడి రాజా కుయుక్తులు
- కాపు కార్పొరేషన్ చైర్మన్గా ఒక్క విద్యార్థికి కూడా చేయూతనివ్వని జక్కంపూడి రాజా
- మండిపడిన జనసేన రాజమండ్రి సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి -రాజమహేంద్రవరం

వైసీపీ నాయకులకు శవ రాజకీయాలు చేయడం వారికి వెన్నతో పెట్టిన విద్యే నని, ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్లో కులాల మధ్య చిచ్చుపెట్టడానికి మాజీమంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే, కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ జక్కంపూడి రాజా తదితరులు అనుచితంగా వ్యవహరిస్తున్నారని రాజమండ్రి సిటీ జనసేన ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ ధ్వజమెత్తారు. స్థానిక జనసేన సిటీ ఆఫీసులో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా బాగుండాలని కోరుకుని జన నాయకుడు, తమపార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని అన్నారు. కందుకూరులో రెండు కులాలకు చెందిన వ్యక్తుల మధ్య ఆర్థిక లావాదేవీలకు సంబంధించి జరిగిన వివాదాన్ని, హత్యను కులాల మధ్య చిచ్చుపెట్టడానికి అంబటి రాంబాబు, జక్కంపూడి రాజా ఇంకా శవ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితమితం చేసినా వైసిపి పార్టీకి బుద్ధిరాలేదని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్పైడర్ సినిమాలో సైకో విలన్ సూర్య క్యారెక్టర్ మాదిరిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్యారెక్టర్ ఉందని అనుశ్రీ విమర్శించారు. కాపు కార్పొరేషన్ చైర్మన్గా ఉన్నప్పుడు.. జక్కంపూడి రాజా ఏ ఒక్క విద్యార్థికైనా చేయూత ఇచ్చారా? ఒక విద్యార్థినైనా విదేశాలకు చదువు కోసం పంపించారా..?? అని నిలదీశారు. రాజకీయాల్లో బఫూన్ అంబటి రాంబాబు అని ఎద్దేవా చేశారు. ప్రజలు కూడా వైసీపీ నాయకుల నిజ స్వరూపాలు తెలుసుకోవాలని అనుశ్రీ సత్యనారాయణ కోరారు. మీడియా సమావేశంలో జనసేన నాయకులు, ఏపీ టూరిజం బోర్డు డైరెక్టర్ గంటా స్వరూపరాణి, జనసేన సిటీ ప్రెసిడెంట్ బుల్లియ్య, సిటీ ప్రధాన కార్యదర్శి గుణ్ణం శ్యామ్ సుందర్, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం చైర్మన్ వై.వి.డి.ప్రసాద్, విన్నా వాసు, వీరమహిళ గౌతమి, షాలిని, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరులకు ఘన నివాళులు అర్పించిన రావులపాలెం పోలీసు సిబ్బంది



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం - అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, రావులపాలెం సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రావులపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో టౌన్ సిఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో సిబ్బంది పోలీసు అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొని అమరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, ప్రజల శాంతి భద్రతల కోసం రాత్రింబగళ్లు కృషిచేసే ప్రతి పోలీసు సిబ్బంది అంకితభావానికి వందనం తెలుపుతున్నామని పేర్కొన్నారు. అమరుల త్యాగాల వల్లే నేడు సమాజంలో భద్రత స్థిరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు హాజరై పోలీసు అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## పూర్తి అయిన సిసి రోడ్డు



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలం రేఖపల్లి పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో పెండింగ్లో ఉన్న ఈ సీసీ రోడ్డుని పూర్తి అవడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, పెద్దలకు ముఖ్యంగా మీడియా మిత్రులకు పేరుపేరునా గొల్లగూడెం గ్రామ పెద్దలు మోడెం నరేష్ గొల్లగూడెం గ్రామ ప్రజల తరపున మంగళవారం వీరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. వీఆర్పురం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ సభ్యులు. మోడెం నరేష్, మోడెం రాజేష్, గొల్లగూడెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు.

## ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య అవార్డులు - 2026 దరఖాస్తుల ఆహ్వానం

ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం



కేంద్ర ప్రభుత్వం అందించే అత్యున్నత క్రీడా పురస్కారాలు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య అవార్డులతో పాటు రాష్ట్రీయ ఖేల్ ప్రోత్సాహన్ పురస్కారాలు 2026 సంవత్సరం కి గాను సంబంధించి అర్హులైన క్రీడాకారులు, కోచ్‌లు మరియు సంస్థలు తమ దరఖాస్తులను సమర్పించ వలసిందిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డి. ఎం. ఎం. శేషగిరి మంగళవారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదే శాల మేరకుఆసక్తిగల అభ్యర్థులు 2025 అక్టోబర్ 28 రాత్రి 11.59 గంటల లోపు కేంద్ర ప్రభుత్వ క్రీడా శాఖ అధికారిక వెబ్‌సైట్ https://dbtyas-sports.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలనీ తెలియ చేయడం జరిగింది. దరఖాస్తు విధానం, అర్హత నిబంధనలు మరియు ఇతర వివరాల కోసం పై పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు అని తెలిపారు.

## ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నేతలు ముదునూరి మురళీకృష్ణ రాజు శెట్టి బత్తుల కుమార్ రాజా



ప్రజా భూమి ప్రతినిధి-అన్నవరం

అన్నవరంలో రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో జరిగిన మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు జన్మదిన వేడుకల్లో పాల్గొని సుబ్బారావు దంపతులను ఘనంగా సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన వైసీపీ నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నవరం సర్పంచ్ శెట్టి బత్తుల కుమార్ రాజా అన్నవరం ఎంపీటీసీ దడాల సతీష్, అన్నవరం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు, అన్నవరం వైస్ సర్పంచ్ బొబ్బిలి వెంకన్నబాబు, నాయకులు కొన బాబ్జి, బలువు రాంబాబు,బొల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నోటీస్ గడువు ముగిసిన చర్యలేవి.....?

## ఐటీడీఏ పీవో కి కొక్కెరపాటి రవీంద్ర వినతి......

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండల పరిధిలోని మేజర్ పంచాయతీలో జరిగిన అవినీతిపై అధికారులు చేసిన దర్యాప్తు మేరకు అవినీతి జరిగిందని వాటికి సమాధానం చెప్పాలని గతంలో పనిచేసిన సెక్రటరీ సురేష్ కి ప్రస్తుత సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ కి వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని సంబంధిత శాఖ ఉన్నతాధికారులు నోటీసులు ఇవ్వడం జరిగింది. నోటీసులు గడువు ముగిసిన నేటికీ వారిపై ఎటువంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని, అవినీతిని జరిగి ఉంటే త్వరగా ఆ సొమ్మును బయటపెట్టి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని అవినీతికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని ఐటీడీఏ పీఓ కి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర వినతి పత్రం అందించడం జరిగినది అని వారు తెలియజేశారు.

## వైసీపీ యూత్ లీడర్ కరక రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

మండలంలోని మంగళవారం రోజు ఎమ్మెల్సీ అనంత బాబు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆదేశాల మేరకు మండల వైయస్ ఆర్ సిపి యూత్ లీడర్ కరక రాజ్ కుమార్ ఆధ్వర్యంలో యువతలో పార్టీ నీ బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ ఎవరికి ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నేను మీ వెంట ఉంటానని మాట ఇస్తూ సమావేశాన్ని ఉద్దేశిస్తూ యువనేత మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టాలని అలాగే ఈ మోసపూరిత మాటలు నమ్మవద్దని, ప్రభుత్వానికి ఈ ప్రభుత్వ నాయకులకు గ్రామాల్లో వచ్చి ప్రజలకు మేము ఇది చేస్తాం అని చెప్పి అర్హత ఉందా పేరుకి మాత్రం సూపర్ సిక్స్ సుపరిపాలన మాటలు తప్ప ఏమీ వారి చేతల్లో లేదు ఈ ప్రభుత్వ పథకాలు ఎలా ఉన్నాయంటే పేరు గొప్ప ఊరు దిబ్బ మీకు ప్రజల పైన చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా ప్రతి ఒక నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల యూత్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## గీతా పారాయణంలో ఉచితశిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు



గోపన్నపాలెంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో ఏనుగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత గీతా పారాయణం కార్య క్రమం ప్రారంభమైంది. కనకదుర్గమ్మ తల్లి ఆలయ కమిటీ మాట్లాడుతూ చిన్నారులకు ప్రాథమిక స్థాయి నుంచి ఆధ్యాత్మిక అభివృద్ధి పెంపొందించే లక్ష్యంతో రిటైర్డ్ తెలుగు టీచర్ గ్రంధి ప్రభాకర్ రావు స్వచ్ఛందంగా ఉచిత గీతా పారాయణం శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. గోపన్నపాలెం తో పాటు సమ్మె కు గ్రామాల్లో ఆసక్తిగల చిన్నారులు ఈ అవ కాశాన్నిసద్వినియోగంచేసుకోవాలని కోరారు.

## 4.50లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణకు పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్ళాలి



- ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏ ఒక్క రైతు ఇబ్బందులు పడకూడదు
- గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా చూడాలి
- పెదపాడు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీచేసిన జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ్

ప్రజాభూమిప్రతినిధి – పెదపాడు

పెదపాడు మండలం వట్లూరు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సత్యకృష్ణ మోడ్రన్ రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్లును మంగళవారం సంబంధిత అధికారులతో కలిసి, జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం జల్లెడ, ధాన్యం నాణ్యత, గోనె సంచులు, తేమ శాతం కొలిచే యంత్రాన్ని, డిజిటల్ వెయింగు స్కేల్ (తూనిక యంత్రాలు) ను పరిశీలించి, పనిచేసే విధానాన్ని స్వయంగా పరిశీలించి కొన్ని వివరాలను జిల్లా జాయింటు కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైసుమిల్లుకి వెళ్ళి మిల్లులో మిషనరీ డ్రయ్యర్లు , ధాన్యం నుండి బియ్యం తయారయ్యే యంత్రాలను స్వయంగా పరిశీలించారు. రైసుమిల్లు యజమాని ఆళ్ల సతీష్ చౌదరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు జిల్లాలో సుమారు 105 రైసు మిల్లులు ఉన్నాయని, అందరూ ధాన్యం కొనుగోలులో రైతు సోదరులకు మా సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి మరింత వేగవంతం చేసి ఏలూరు జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచేలా రైసు మిల్లర్స్ తరపున సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ యం.జె.అభిషేక్ గౌడ మాట్లాడుతూ, జిల్లాలో 4 లక్షల 50 వేలు మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణకు లక్ష్యం కాగా అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియకు పక్కా ఏర్పాట్లు చేశామని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని చిన్నచిన్న పొరపాట్లు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రతీ రోజు ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు నోటీసు బోర్డులో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. రైతులకు నుండి ధాన్యం సేకరించిన 24 గంటల్లోనే వారి ఖాతాకు నగదు జమ చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరించాలని, ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు, రైతులకు డబ్బుల చెల్లింపు విషయంలో అన్నదాతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఆరుగాలం శ్రమించి ధాన్యం పండించే రైతన్నలకు ఏటువంటి ఇబ్బందులు కలగనీయమని వద్దని సూచించామన్నారు. ధాన్యం సేకరణలో రైతుల ఇబ్బందులు సమస్యలను తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నెంబరు:7702003584, ఏలూరు జిల్లా టోల్ ఫ్రీ నెంబరు 18004256453 రైతులు తమ సమస్యలు, సూచనలు తెలియజేయాలని జిల్లా జాయింటు కలెక్టరు రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డియస్ వో విలియమ్స్, సివిల్ సప్లై జిల్లా మేనేజరు పి.శివరామమూర్తి, జిల్లా వ్యవసాయ శాఖ జేడి షేక్ హబీబ్ భాషా, డిసివో ఆరిమిల్లి శ్రీనివాసు, తహశీల్దారు ఏ.కృష్ణజ్యోతి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఇ.అనిల్ కుమారి, టెక్నికల్ అసిస్టెంట్లు, రెవిన్యూ, సచివాలయ ఉద్యోగులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి వాయుగుండం ముప్పు.. రాబోయే 24 గంటల్లో భారీ వర్షాలు

ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా



ఏపీ తీరానికి తీవ్ర వాయుగండం ముప్పు పొంచి ఉంది. నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం బలపడుతోంది. తీవ్ర వాయుగుండంగా మారిన తర్వాత దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీరానికి సమీపిస్తుందని ఐఎండీ అంచనా వేసింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండం మరింత విస్తరిస్తే తుఫాన్గా కూడా రూపాంతరం చెందే చాన్స్ కనిపిస్తోంది. మరోవైపు ఈనెల 26న అండమాన్ దగ్గర మరో అల్పపీడనం పుట్టేందుకు అనుకూలమైన వాతావారణం ఉంది. వీటి ప్రభావంతో దక్షిణ కోస్తాలో వచ్చే ఐదు రోజులు భారీ వర్షాలు, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలో మోస్తరు వానలు పడనున్నాయి. దక్షిణ కోస్తా జిల్లాలైన నెల్లూరు, తిరుపతితో పాటుగా రాయలసీమ జిల్లాలు అయిన చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో రాబోయే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా జిల్లా అయిన ప్రకాశంతో పాటుగా వైయస్సార్ కడప, సత్యసాయి జిల్లాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.రాబోవు ఐదు రోజుల్లో కోస్తా జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా జిల్లాల తీరానికి వెంబడి, ఆవల అనుకొని ఉన్న కొన్నిచోట్ల 35 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ఈనెల 23, 24 తేదీల్లో 50 నుండి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలుల వీచే అవకాశం ఉంది. మత్స్యకారులు సురక్షితం ప్రాంతాలకు చేరుకోవాలని, వేటకు వెళ్ళవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

## కొత్తపేట సబ్- డివిజన్ పరిధిలో ప్రజలకు కృతజ్ఞతలు తెలిసిన డీఎస్పీ



ప్రజాభూమి ప్రతినిధి – కొత్తపేట

కొత్తపేట – కొత్తపేట పోలీస్ సబ్–డివిజన్ పరిధిలో ఈ ఏడాది దీపావళి సందర్భంగా ప్రజలు నియమాలు పాటించి, ఎటువంటి ప్రమాదాలకు అవకాశం ఇవ్వకుండా శాంతి యుతంగా దీపావళి పండుగ జరిపినందుకు కొత్తపేట సబ్ డివిజన్ డిఎస్పీ సుంకర మురళీ మోహన్ స్థానీక ప్రజలను, పోలీసు సిబ్బందినీ అభినందించారు. అదేవిధంగా కొని తెచ్చిన దీపావళి మందులు ఏమైనా మిగిలి ఉంటే వాటిని నివాస ప్రాంతాల్లో పెట్ట వద్దని, అలా నిల్వ ఉంచడం వలన ఏదైనా జరగరాని ఉహించని ప్రమాదాలు జరిగే అవ కాశం ఉంటుందని తెలిపారు. సామాన్లు విక్ర యించే పర్మినెంట్, టెంపరరీ లైసెన్స్ దారు లు మిగిలిన సామాన్లు రెవిన్యూ అధికారుల ఉత్తర్వుల ప్రకారం సంబంధిత ప్రాంతాల్లో మాత్రమే భద్రపరుచుకోవాలని, అలాకాకుం డా పర్మిషన్ లేని ప్రాంతాల్లో నిల్వ ఉంచినట్ల యితే అలాంటిది మా దృష్టికి వస్తే గనుక అలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి







- నాలుగు రోడ్ల రహదారి ఆరు లైన్లుగా అభివృద్ధిపై సమీక్ష
- తూర్పు గోదావరి జిల్లా పరిధిలో 11 కి.మీ. పనులపై సమీక్ష
- సమీక్ష లో ప్రజా ప్రతినిధులు మెరుగైన సూచనలను చెయ్యడం జరిగింది
- ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి – రాజమహేంద్రవరం

రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి ప్రతిబింబమని, జాతీయ రహదారుల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపాదిత పనులను, గౌరవ ప్రజా ప్రతినిధులు వెల్లడించిన అంశాలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనకాపల్లి–అన్నవరం–దివాన్ చెరువు సెక్షన్ లోని ఎన్ హెచ్ 16 రహదారిని ఆరు లేన్ల పాక్షిక యాక్సెస్ నియంత్రిత హైవేగా విస్తరించే పనుల పురోగతిపై ఆమె సమీక్షించారు.ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఎ ఐ ), కన్సల్టెన్సీ సంస్థలు, జిల్లా అధికారులు, సంబంధిత విభాగాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పురంధరేశ్వరి మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రహదారి సామర్థ్యాన్ని పెంచే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. అనకాపల్లి – దివాన్ చెరువు సెక్షన్ 6–లేన్ల విస్తరణ ప్రాజెక్ట్ తూర్పు గోదావరి, కాకినాడ, అనకాపల్లి జిల్లాల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. రహదారుల ద్వారా పారిశ్రామిక, వాణిజ్య రంగాలు ఉత్సాహాన్ని పొందడంతో పాటు ప్రయాణ సమయం తగ్గి ఆర్థిక లాభాలు కలుగుతాయి" అని ఆమె పేర్కొన్నారు. 2027 పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, రహదారి పనులు వేగవంతం చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి సూచించారు. "పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలు పెరగనున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ప్రాజెక్టు పనులను సమయానికి పూర్తి చేయడం అత్యవసరం. జాప్యం లేకుండా భూసేకరణ, అనుమతుల మంజూరు, శాఖల సమన్వయాన్ని వేగవంతం చేయాలి" అని ఆమె పేర్కొన్నారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను, ప్రజా ప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకుని సమతుల్యమైన అలైన్‌మెంట్ తుది రూపు ఇవ్వాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అధికారులకు సూచించారు. ఆరవ రోడ్డు, జె ఎన్ రోడ్డు వద్ద అండర్ పాస్ రోడ్డు, ధవళేశ్వరం ప్రాంతంలో పనులు కోసం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొన్ని ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని ఎంపీ సమావేశంలో తెలియ చేశారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, "తూర్పు గోదావరి జిల్లా పరిధిలో సుమారు 11 కిలోమీటర్ల పొడవున ఈ జాతీయ రహదారి విస్తరించ నుందన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా, భూసేకరణ, పునరావాస ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేస్తాం అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. కృష్ణమూర్తి ప్రాజెక్ట్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రాజెక్ట్ మొత్తం 160.245 కి.మీ. పొడవున కొనసాగనుందని, ఇందులో తూర్పు గోదావరి జిల్లా భాగం రాజానగరం మండలం పరిధిలోని ఈస్ట్ గణుగూడెం, కలవచెర్ల, రాజానగరం, జగన్నాధపురం, వెంకటాపురం, నరేంద్రపురం, వెలుగుబండ గ్రామాల గుండా సాగుతుందని చెప్పారు. దివాన్ చెరువు వద్ద ప్రాజెక్ట్ ముగుస్తుందని, ప్రధాన జంక్షన్ల వద్ద ప్రమాద నివారణ చర్యల భాగంగా లైట్ వెహిక్యులర్ అండర్ పాస్‌లు, వాహన అండర్ పాస్‌లు, సురక్షిత క్రాసింగ్ మార్గాలు ప్రతిపాదించబడ్డాయని వివరించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణరెడ్డి సమావేశంలో చక్ర ద్వారబంధం, వెలుగుబండ ప్రాంతాలకు వెళ్ళే రహదారి మార్గాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు , నిర్మాణాల ప్రతిపాదనలు పై స్పష్టంగా ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. గామన్ బ్రిడ్జి నుంచి వచ్చే వాహనాలు రాజమండ్రిలో ప్రవేశించే క్రమంలో రాజానగరం, రాజమండ్రి వైపు ప్రత్యామ్నాయ రహదారి అనుసంధాన మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజానగరం నుంచి రాజమహేంద్రవరం కు సంబంధించిన జీరో పాయింట్, బ్లాక్ స్పాట్లు, కల్వర్ట్ పనుల నాణ్యత, మోరంపూడి ఫ్లైఓవర్ లైటింగ్, మ్యాజిక్ డ్రైన్స్ వంటి అంశాలపై కూడా దృష్టి సారించాలన్నారు. గౌరవ ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు పరిగణన లోనికి తీసుకుని పుష్కరాలకు ముందు అవసరమైన సదుపాయాలు పూర్తిచేయాలన్నారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు పనులు అత్యుత్తమ నాణ్యతతో పూర్తి చేయాలని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీ ఏ.వి. సుబ్బరాజు, జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, టెక్నికల్ మేనేజర్ వి.వి. రామకృష్ణ, సల్మాన్ అన్సారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే. భాస్కర్ రెడ్డి, మేనేజర్ గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ పి. శ్రీకాంత్, పిసిబి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎం. శంకరరావు, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్‌రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ ఆర్. సత్యనారాయణ, ఏపీ ట్రాన్స్‌కో ఎస్.ఈ. టి. తిలక్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎస్‌బివి రెడ్డి, ఎడి మైన్స్ బి. లక్ష్మీనారాయణ, పి.ఆర్. ఎస్.ఈ. బాలకృష్ణ, ఇతర శాఖల అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## టిడిపి మండల అధ్యక్షుడుకి ప్రెస్ క్లబ్ ద్వారా మీడియా మిత్రులు సన్మానం



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

మండలంలోని టిడిపి మండల అధ్యక్షుడు పదవికి హోరాహోరి పోటీలో మండల టిడిపి అధ్యక్ష పీఠం వరించిన యడవల్లి భాస్కర రావు కి మండల మీడియా మిత్రులు వారికి ఘనంగా దుశ్యాలువతో సన్మానించడం జరిగింది. అలాగే వారి కమిటీ మెంబర్స్ అయినా పోడియం అప్పారావు, చెలికాని ఉమామహేశ్వరరావు, వారిని కూడా దుశ్యాలవతో సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మీడియా మిత్రులకు మా ప్రభుత్వం నుండి గాని మా నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా మమ్మల్ని ఎప్పుడైనా మీరు అడగవచ్చు నిజాన్ని నిర్భయంగా రాసి తప్పులను ఎత్తి చూపాలని మీరు ఎత్తి చూపిన తప్పులను మేము సరి చేసుకోవాలని మీ ద్వారా ప్రజలకు మా నుండి మంచి పాలన అందించాలని మిమ్మల్ని మేము కోరుకుంటున్నాము అని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మీడియా మిత్రులు టిడిపి సీనియర్ నాయకులు పారి సోమయ్య, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం వచ్చినందున ప్రయాణికులు వాహన చోదకులు

- పోలీస్ వారి నియమ నిబంధనలను అనుసరించి వ్యవహరించాలి...
- నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించిన కఠిన చర్యలు తీసుకుంటాం..
- అన్నవరం ఎస్సై శ్రీహరి బాబు



ప్రజా భూమి ప్రతినిధి – అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా జరుగు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ఆటో డ్రైవర్లు బస్సు డ్రైవర్లు ప్రైవేటుగా దేవస్థానం వారు ఉచితంగా ఏర్పాటు చేసిన తుఫాన్ వెహికల్స డ్రైవర్స్ కు అన్నవరం దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు ఆధ్వర్యంలో అన్నవరం ఎస్సైశ్రీహరి బాబు సమావేశం నిర్వహించారు . ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం కార్తీక మాసం లో అన్నవరం దేవా స్థానానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి భక్తిశ్రద్ధలతో శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు, దర్శనాలు చేసుకుంటారు కాబట్టి వాహన చోదకులు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సు ఇన్సూరెన్స్ సంబంధిత డాక్యుమెంట్లు కలిగి ఉండాలన్నారు. అలాగే యూనిఫామ్ కూడా ధరించి ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలను అసలు నడపరాదని ఎస్ ఐ తీవ్రంగా హెచ్చిరించారు.అంతే కాక సత్యనారాయణ స్వామివారిని దర్శనం కోసం వచ్చిన భక్తుల పట్ల ప్రయాణికుల పట్ల గౌరవంగా మెలగాలి ట్రాఫిక్ సంబంధించిన నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలని తెలిపారు. దేవస్థానం వారు పెట్టిన నియమాలు పాటించి వారికీ పోలీస్ శాఖ కి సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతున్నా వెంటనే పోలీస్ కి సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు చేసే విధంగా అనిపించిన వారి గూర్చి తక్షణమే పోలీసు వారికి తెలియ చేయాలన్నారు. ఎవరైనా భక్తులు ప్రయాణికులు వారి యొక్క విలువైన వస్తువులు ఏమైనా ఆటోలో గానీ వాహనాలలో గాని బస్సులలో గాని మర్చిపోయిన ఎడల వారికి బాధ్యతగా అందజేయాలని చూసించారు. ఆ విషయాన్ని సంబంధిత వ పోలీసు వారికి తెలిపాలన్నారు. ఎక్కడ ఎటువంటి గొడవలు పడరాదన్నారని చూసించారు. నిర్ణయించిన పాసింజర్ల కన్నా ఎక్కువ మందిని ఆటోలలో ఎక్కించరాదని ఆయన హెచ్చిరెంచారు. పై సూచనలు పాటించి ఈ కార్తీకమాసంలో జరిగే ఈ ఉత్సవాలను జయప్రదం చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన లేకుండా రాంగ్ పార్కింగ్లు చేస్తూ ట్రాఫిక్ అంతరాయం కలిగించకుండా పోలీసు వారికి సహకరించాలని తెలిపారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి. శ్రీహరి రాజు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు సూచనల మేరకు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ శ్రీహరి బాబు తెలిపారు.

# చటర్జీ పురం ఆదివాసీలపై దాడులను ప్రజలంతా తీవ్రంగా ఖండించండి...

**ఆదివాసుల తోటలను ధ్వంసం చేసి వారి ఇళ్ళను కాల్చివేసిన నేరస్థులపై వెంటనే చర్యలు తీసుకోవాలి..**
**అడవి బిడ్డల కన్నీరు వారి కుటుంబాలను కాల్చక మానవు.**
**అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.. జనార్దన్**

ప్రజా భూమి ప్రతినిధి అనకాపల్లి

ఆదివాసీల తోటలను ధ్వంసం చేసి, వారి ఇళ్ళను కాల్చివేసిన నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలి. అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం ఎమ్ కే పట్నం రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 139 లోని 10 ఎకరాల భూముల్లో చటర్జీపురానికి చెందిన ఆదివాసీలు తరతరాలుగా సాగు అనుభవంలో ఉన్నారు. వారు సాగు చేస్తున్నట్టుగా రికార్డులో కూడా గతంలో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. గత 2022 సంవత్సరం నుండి ఈ భూమిపై కన్నువేసిన కొయ్యూరు మండలం జిల్లా పరిషత్ సభ్యుడు వార నూకరాజు ఈ భూముల నుండి సాగులో ఉన్న ఆదివాసీలను తొలగించడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు. 2022లోనే ఆదివాసీలు వారాన నూకరాజు, బిక్కవోలు మండలం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మల్లిడి రామిరెడ్డి లపై నర్సీపట్నం కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ఉంది. కేసు విచారణలో ఉంటుండగానే ఈ భూమిని మళ్లీడి రామిరెడ్డి నుండి కొనుగోలు చేసినట్టుగా వారా నుకరాజు రికార్డు సృష్టించాడు. రోలుగుంట మండలంలో తాసిల్దారుగా పనిచేసిన కొటారి వెంకటేశ్వరరావుకి పెద్ద ఎత్తున లంచాలు ఇచ్చి ఆదివాసిల పేర్లను రికార్డు నుండి తీయించి వేశాడు. 2023లో అదే ఆదివాసీలపై అదే కోర్టులో, అదే సర్వే నెంబర్లపై, మార్చి వేసిన రికార్డు చూపించి కొత్త కేసులు దాఖలు చేశాడు. అప్పటినుండి పదేపదే సాగులో ఉన్న ఆదివాసీలపై దాడులు చేస్తూ వస్తున్నాడు. 2023లో ఆదివాసీల పంటలను కిరాయి



గుండాలతో దాడి చేయించి ధ్వంసం చేశాడు. దీనిపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. 2025 లో కూడా నర్సీపట్నం, గొలుగొండ, కొయ్యూరు మండలాల నుండి కిరాయి మనుషులను సేకరించి రెండోసారి ఆదివాసి పంటలను ధ్వంసం చేశాడు. రోలుగుంట పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి ఏడు వాహనాలను జప్తు చేశారు. ఈనెల 9వ తేదీన ఎమ్ కే పట్నం గ్రామంలో రోలుగుంట తాసిల్దార్ నిర్వహించిన విచారణలో పాల్గొని, వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేసిన అధికారులను బండ బూతులు తిట్టాడు. 10వ తేదీన 20 మంది గూండాలను తీసుకొని వచ్చి చటర్జీపురం ఆదివాసీలను బెదిరించి వెళ్ళాడు. ఈరోజు అందరూ పండగ సందర్భంగా ఎవరి పనులలో వారు ఉంటుండగా మధ్యాహ్నం 12 గంటలకి 200 మంది వరకు కిరాయికి గూండాలను, తన కుటుంబ సభ్యులను వేసుకొని వచ్చి ఇద్దరు ఆదివాసి రైతులు పెంచుకున్న 3 ఎకరాల అరటి తోటను పూర్తిగా ధ్వంసం చేశాడు. అంతేకాక రెండు ఇళ్ళను తగలబెట్టించాడు. ఈ మొత్తం విధ్వంసకాండలో పాల్గొన్న వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఆదివాసీల సాగు అనుభవంలో ఉన్న భూముల నుండి వారిని దౌర్జన్యంతో నెట్టివేసి, వాటిని స్వాధీనం చేసుకొని



భారీ లాభాలకు అమ్ముకునే దళారీ ముఠాలు ఈరోజు పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. ఇందులో కొందరు గిరిజన ముసుగు వేసుకొని గిరిజనేతర భూమాఫియాకు ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. భూమి తప్ప మరే జీవనాధారం లేని ఆదివాసీలను బెదిరించి, దాడులు చేసి భూముల నుండి ఖాళీ చేయించడానికి అనకాపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు అవినీతిపరులైన రెవిన్యూ అధికారులు రికార్డులను రాత్రి మార్చేసి అలాంటి భూమాఫీయాకు తమ సహకారాన్ని అందిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి జిల్లాలో ఉన్న ఆదివాసి సాగు రైతుల వివరాలను సాగుబడి రికార్డులో నమోదు చేయించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే జనార్దన్ విజ్ఞప్తి చేసారు.



## ఆదర్శ ఉపాధ్యాయులుగా నరహరశెట్టి మాస్టారు

### ఆయనకు పాఠశాలే దేవాలయం, విద్యార్థులే దేవుళ్ళు

సఖినేటిపల్లి ప్రజా భూమి ప్రతినిధి

ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి క్రమశిక్షణ, సమయపాలన, అంకితభావం, సమన్వయం, నాయకత్వం, పోరాట పటిమ,నైపుణ్యాలతో, అందరి మన్ననలు పొందుతూ గత 40 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎందరో విద్యార్థుల భవిష్యత్ ను తీర్చిదిద్దిన నరహరశెట్టి సత్యనారాయణ మాస్టారు పేరు పొందారు.

**పాఠశాలే దేవాలయం, విద్యార్థులే దేవుళ్ళు :**

నరహరశెట్టి మాస్టారు ఏ పాఠశాల లో విధులు నిర్వహించిన పాఠశాలే దేవాలయం, విద్యార్థులే దేవుళ్ళు గా భావించి పాఠాలు భోదిస్తూ వుంటారు.ఈ విషయం ఆయన సేవలంధించిన పాఠశాల ప్రాంత ప్రజలే స్వయం గా వ్యాఖ్యాణిస్తున్నారంటే నరహరశెట్టి మాస్టారు గొప్ప తనాన్ని అర్థం చేసుకోవచ్చు.

**నరహరశెట్టి మాస్టారు పుట్టుపూర్వోత్తరాలు ఇలా ఉన్నాయి:**
**తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి**

గ్రామంలో శ్రీ. శే.నరహరశెట్టి సుబ్బారావు, అచ్యుతాంబ దంపతులకు 15-10-1963లో పుట్టిన రెండవ సంతానం నరహర శెట్టి సత్యనారాయణ మాస్టారు. పాఠశాల విద్య వరకు సఖినేటిపల్లిలోనూ, మలికిపురం ఏ ఎఫ్ డి టి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, బిఎస్సి డిగ్రీ నర్సాపురం వై ఎన్ ఎం కళాశాలలో, బి ఈ డి కాకినాడ సెంట్ మేరీస్ కళాశాల లో విద్యాభ్యాసం తర్వాత 11 - 7 - 19 86 లో గుడి మూల గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయ వృత్తి లో అరంగేట్రం చేసి సఖినేటిపల్లి, గొంది, అప్పన రాము లంక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించి చివరిగా హెచ్ఎంగా గొంది గ్రామంలో జడ్పీ హై స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయుడు హెూదాలో ఉద్యోగ విరమణ చేస్తున్నారు.ఎక్కడ

**పని చేసినా పాఠశాల అభివృద్దే లక్ష్యం:**

ఎంత ఎత్తు కెదిగిన ఒదిగి వుండే గొప్ప మన స్తత్వం కలిగిన నరహరశెట్టి సత్యనారాయణ మాస్టారు ఏ గ్రామంలో పాఠశాలలో విధులు నిర్వహించినప్పటికీ ఆ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి అంకితభావంతో పని చేస్తూ అందరి మన్ననలను పొందుతు, ఉపాధ్యాయులం



దరికీ స్ఫూర్తిగా నిలుస్తూ ఉంటారని అని ఆ ప్రాంత ప్రజలు చెప్పడం విశేషం. అదేవిధంగా ఆ యా పాఠశాలలో మౌలిక సౌకర్యాలు కల్పనకు, పాఠశాల భవనాలు అభివృద్ధికి దాతలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వం నిధులు అక్కడి స్థానిక ప్రజా ప్రతి నిధుల సహకారం తో మంజూరు చేయిస్తూ ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతుండే వారని పేరుగాంచారు. దీనికి ప్రతిఫలంగా 2003లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడమేనని నిదర్శనం అని ఉపాధ్యాయ వర్గాలు నుండి సమాచారం. తోటి ఉపాధ్యాయుల సంక్షేమం కూడా తన బాధ్యతగా భావించిన నరహరశెట్టి మాస్టారు ఎస్ టి యు యూనియన్ లో ఉద్యమ నేతగా ఇతర సంఘాలను కూడా కలుపు కుని పలు ఉద్యమాల్లో పాల్గొని సేవలందించడం గమనార్హం.

**కుటుంబ నేపథ్యం ఇలా::**

పశ్చిమగోదావరి జిల్లా చిట్టవరం గ్రామానికి చెందిన వడ్డే వారి ఆడపడుచు. వడ్డే హరిప్రియతో నరహరశెట్టి సత్యనారాయణ మాస్టారు వివాహం జరిగింది. నరహరశెట్టి సత్య నారాయణ మాస్టారు కుమారుడు నరహరశెట్టి వెంకట కృష్ణ స్వరూప్ కోడలు శ్రీజ, కుమార్తె తిక్కిరెడ్డి అరుణ లక్ష్మి భవాని, వెంకట నాగకృష్ణ వీరందరూ కూడా సాఫ్ట్వేర్ ఇంజనీర్లు కావడం విశేషం. నరహరిశెట్టి మాస్టారు ఐదుగురి అన్నదమ్ముల్లో సూరిబాబు, రాంబాబు లు కూడా ఉపాధ్యాయ వృత్తిలో స్థిర పడటం మరో విశేషం.

**31న ఉద్యోగ విరమణ సన్మాన సభ:**

40 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో విధులు నిర్వహించి అందరి మన్ననలు పొంది, ఆదర్శ ఉపాధ్యాయుడి గా పేరు పొందిన నరహరశెట్టి సత్యనారాయణ మాస్టారు, హరిప్రియ దంపతులకు ఈ నెల 31వ తేదీ తూర్పుగోదావరి జిల్లా సఖినేటిపల్లి మండలం గొంది గ్రామం జడ్పీ హైస్కూల్లో ఉద్యోగ విరమణ సందర్భంగా %శ్రీ%ఘనసత్కారం జరుగునుంది. ఈ సందర్భంగా జరిగే సభకు ఎమ్మెల్సీ పద్మరాజు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ సభలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందం, గ్రామ సర్పంచ్, పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, శిష్య బృందం, అధిక సంఖ్యలో హాజరు కానున్నారు.

## ఒంటిమిట్టలో పందుల స్వైర విహారం
## కార్యాచరణకు గ్రామ పంచాయతీ సిద్ధం

**- నాలుగు సార్లు నోటీసులు ఇచ్చినా పందుల యజమానులెవ్వరూ స్పందించకపోవడం ఆందోళనకరం పంచాయతీ సెక్రెటరీ**

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట గ్రామంలో పందుల స్వేచ్ఛానుసార సంచారం స్థానిక ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నది. పందులు ఇళ్ల చుట్టూ తిరుగుతూ ఇంట్లోకి ప్రవేశించే స్థితి ఏర్పడిన నేపథ్యంలో చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ సమస్యపై గత ఆరు నెలలుగా పలు పత్రికా ప్రకటనలు, పిజిఆర్ఎస్ ఫిర్యాదులు, వినతిపత్రాలు సమర్పించినా పందుల యజమానుల వైఖరి మారలేదని గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత యజమానులకు 1994 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం నాలుగు సార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ స్పందన లేకపోవడంతో, పోలీస్ ప్రొటెక్షన్ అందించాలని తీర్మానించబడింది.సర్పంచ్ కె. సుజాతమ్మ ఆమోదంతో, పందులు తరలించేందుకు పోలీసుల సహాయం కోరుతూ ఒంటిమిట్ట స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు కార్యదర్శి లేఖ రాశారు. ఇటీవలి కాలంలో పందులు పోలీస్ స్టేషన్ పరిసరాల్లోనూ సంచరిస్తుండటంతో సమస్య మరింత ఉద్ధృతమైంది.ఇక, పందుల యజమానులు కార్యదర్శిని బెదిరిస్తున్నారని, కొందరు దుష్ప్రచారానికి దిగుతున్నారని సమాచారం. ప్రజల క్షేమం కోసం కృషి చేస్తున్న నిష్కలంక అధికారిపై ఆరోపణలు తగలపెట్టడాన్ని గ్రామస్తులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## మసీదులో దొంగతనం - గ్రామమంతా ఉలిక్కిపాటు..

ప్రజా భూమి తొండూరు:

తొండూరు మండలం మల్లేల గ్రామంలో దుండగులు పట్టపగలే మసీదులో చోరీకి పాల్పడి గ్రామాన్ని ఉలిక్కిపడేలా చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఎవరూ లేని సమయంలో మసీదులోకి చొరబడి దుండగులు సుమారు రూ.30,000 నగదును అపహరించారు.చోరీ జరుగుతున్న విషయం స్థానికులకు తెలిసి వెంటనే స్పందించి నిందితులను వెంబడించి పట్టుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే తొండూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ ఘన మద్దిలేటి తెలిపారు. గ్రామంలో జరిగి గ్రామంలో జరిగిన ఈ ఘటన స్థానికులలో తీవ్ర చర్చకు దారి తీసింది.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### అలాంటి పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యత

ప్రజాభూమి, పులివెందుల



విధుల్లో ఎందరో పోలీసులు ప్రాణాలు అర్పించార ని, పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని, అలాంటి పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యత అని, దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరుల తో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీని పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంగా పాటించడం ద్వారా దేశవ్యాప్తంగా విధి నిర్వహణ లో ప్రాణత్యాగం చేసిన పోలీస్ సిబ్బందిని స్మరించు కుంటామన్నారు. పోలీస్ సిబ్బంది మన సమాజ భద్రతకు, రక్షణ కవచం లాంటివారు అన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దేశ సేవలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం అన్నారు. వారి సేవలు, నిబద్ధత భవిష్యత్ తరాల కు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి అన్నారు. ఇలాంటి అమరుల కుటుంబాలకు సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలి అని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ అమరవీరులకు ఆయన జోహార్లు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం చేసిన పని గంటల పెంపు, మహిళలకు నైట్ షిఫ్ట్ లు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**- ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి**

ప్రజాభూమి,కాకినాడ.

కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన పని గంటల పెంపు, మహిళలకు నైట్ షిఫ్ట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి డిమాండ్ చేశారు. మంగళవారం కాకినాడ సిటీ బుడం పేటలో షాపింగ్ మాల్ లో పనిచేసే మహిళా కార్మికులతో సమావేశం అయ్యారు అనంతరం ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాదేవి మాట్లాడుతూ షాపింగ్ మాల్స్ లో, మార్టుల లో , పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిరుద్యోగ శాతం పెరిగిపోవడం వలన మహిళలకు ఉద్యోగ భద్రత కరువైందన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయట్లేదు అని, వారాంతపు సెలవులు ఇవ్వట్లేదు అని, ఎమర్జెన్సీ పరిస్థితులలో సెలవు అడిగితే పనిలోంచి తీసేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. కార్మికులకు యూనియన్ పెట్టుకోవాలన్న ఆలోచన వచ్చిన వారిని వేధింపులకు గురి చేస్తున్నారని వాపోయారు. మహిళా కార్మికులు నయా బానిసలుగా మారిపోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం పని గంటల పెంపు, మహిళలకు నైట్ షిఫ్ట్ లు విధానం వస్తే ఇప్పటికే వెట్టిచాకిరి చేస్తున్న మహిళలు మరింత పని భారం పెరిగి, అనారోగ్య పాలవుతారని, అన్నారు. మహిళలకు పగలే రక్షణ లేదని, నైట్ షిఫ్ట్ లు వేస్తే మహిళలకు రక్షణ ఉండదు అన్నారు.మహిళలకు పని భద్రత కల్పించాలని,




పని ప్రదేశాల్లో వాష్ రూమ్ లు, విశ్రాంతి గదులు వంటి సౌకర్యాలు కల్పించాలని, కార్మికులకు పీ.ఎఫ్, ఈ.ఎస్.ఐ , మెటర్నిటీ లీవులు, బోనస్, వారాంతపు సెలవులు వంటి కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. షాపింగ్ మాల్స్ లో మహిళలు కూర్చుని పనిచేసే అవకాశం కల్పించాలని, కర్ణాటక ప్రభుత్వం మాదిరిగానే ఆంధ్రప్రదేశ్లో కూడా మహిళలకు నెలసరి సెలవులు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ హక్కుల అమలు కోసం, ఆరోగ్యాలు కాపాడుకోవడం కోసం శ్రామిక మహిళలు ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలకు హక్కులు అమలయింతవరకు నిరంతర పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాదా అపర్ణ, అని శెట్టి దేవి, గంటా సత్యవతి, వనము వేరవేణి, అప్పల నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఉద్యోగులను దగా చేస్తున్న ప్రభుత్వం

**- చంద్రబాబుది ఉద్యోగ వ్యతిరేక పాలన**
**- డీఏ బకాయిలను వడ్డీ లేకండా రిటైర్మంట్ సమయంలో తీసుకోవాలా?**
**- ఉద్యోగుల బకాయిలు రూ.34 వేల కోట్లు విడతల వారీగా ఇప్పటి నుంచే చెల్లించాలి**
**: ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**

ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు:



ఒకపక్క ఉద్యోగుల పొట్టగొడుతూ వారి సంపదను స్వాహా చేస్తున్న కూటమి ప్రభుత్వం వారిని ఉద్ధరించినట్టుగా ప్రచారం చేసుకుంటోందని, మొన్న దీపావళి సందర్భంగా రిలీజ్ చేసిన ఒక పెండింగ్ డీఏ కూడా మోసమేనని వైయస్సార్సీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మండిపడ్డారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ" దీపావళికి ముందు చంద్రబాబు ఉద్యోగులతో మాట్లాడి ప్రెస్‌మీట్ పెడితే ఏదో ఉద్ధరిస్తాడనుకుంటే నాలుగు పెండింగ్ డీఏల్లో ఒకే ఒక్కటి రిలీజ్ చేస్తామని చెప్పాడని అన్నారు. ఆ అరియర్స్‌ని కూడా రిటైర్మంట్ సమయంలో ఇస్తామని చెప్పి ఉద్యోగుల కడుపు మీద కొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఆర్సీ కమిషన్, ఐఆర్, రూ. 34 వేల కోట్ల పెండింగ్ బకాయిల గురించి ప్రస్తావించకుండానే చంద్రబాబు ప్రెస్‌మీట్ ముగించడం చూస్తే ఉద్యోగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అర్థమైందని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...

**- ఇచ్చిన ఒక్క డీఏ కూడా మోసమే**

ఉద్యోగులను ఉద్ధరించేసినట్టుగా రెండు రోజులుగా కూటమి ప్రభుత్వం విపరీతంగా ప్రచారం చేసుకుంటోంది. ఉద్యోగులకు డీఏ ధమాకా, దీపావళి బొనాంజా అంటూ ఎల్లో మీడియాలో ప్రచారం చేసుకుంటోంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఎన్నికల్లకు ఇచ్చిన హామీలు పక్కడపెడితే వారికి హక్కుగా దక్కాల్సినవే ఇవ్వకుండా ఒక డీఏ రిలీజ్ చేసి వారికి బిక్షం వేస్తున్నట్టు మట్లాడుతున్నారు. రెండు రోజుల క్రితం దీపావళికి ముందు నేరుగా సీఎం చంద్రబాబు ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలవడంతో ఈసారి ఉద్యోగుల హామీలన్నీ నెరవేరుస్తారని అనుకున్నారు. నాలుగు డీఏలు ఇవ్వడంతోపాటు పీఆర్సీ కమిషన్ వేస్తారు, పెండింగ్ అరియర్స్ రిలీజ్ చేస్తారని, 30 శాతం ఐఆర్ ఇస్తారని ఉద్యోగులంతా భావించారు. కానీ తీరా చూస్తే సీఎం చంద్రబాబు ప్రెస్‌మీట్ పెట్టి ఒకే ఒక్క డీఏ ఇచ్చేయడం చూసి ఉద్యోగులంతా నివ్వెరపోయారు. పీఆర్సీ కమిషన్ పైగానీ, ఐఆర్ పైగానీ, పెండింగ్ అరియర్స్ విషయంలో కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా చాలించాడు. ఇచ్చిన డీఏలోనూ ఉద్యోగులకు జరిగిన మోసమే కనిపిస్తోంది.

**- వైయస్ఆర్సీపీ అయిదేళ్ళ పాలనలో 11 డీఏలు**

వైయస్ జగన్ సీఎంగా ఉన్న ఐదేళ్లలలో ఆర్నెళ్లకు ఒక డీఏ చొప్పున 10 డీఏలు ఇవ్వడంతో పాటు గత చంద్రబాబు ప్రభుత్వం పెండింగ్ పెట్టిన డీఏ ను కూడా రిలీజ్ చేసి మొత్తం 11 డీఏలు ఇచ్చారు. మాజీ సీఎం వైయస్ జగన్ నాలుగు డీఏలు పెండింగ్ పెడితే అందులో ఒక డీఏ ఇస్తున్నట్టు చంద్రబాబు డీఏల విషయంలో పచ్చి అబద్ధాలు చెప్పాడు. 2024 లో జనవరి, జూన్ తోపాటు 2025 జనవరి జూన్ నెలల డీఏలు ఇవ్వాల్సి ఉందని చంద్రబాబే చెబుతున్నాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇవ్వాల్సిన డీఏలను కూడా జగన్ ఖాతాలో వేసి తప్పించుకోవాలని చూడటం హేయం. వైయస్సార్సీపీ హయాంలో ఒక డీఏ పెండింగ్ లో ఉండటానికి కూడా కారణం కేంద్ర ప్రభుత్వ జాప్యమే. సాధారణంగా కేంద్ర ప్రభుత్వం డీఏ రిలీజ్ చేసిన తర్వాత రాష్ట్రాలు ప్రకటించడం అనేది ఆనవాయితీ. ఆ ప్రకారం కేంద్రం జనవరి 2024లో రిలీజ్ చేయాల్సిన డీఏను మార్చి 6న ప్రకటించడంతో ఆ వెంటనే మార్చి 11న ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో ప్రకటించలేకపోయాం. 2024 జనవరి డీఏను ఇప్పుడు ప్రకటించారు. దానికి సంబంధించి డీఏ అరియర్స్ ని కూడా రిటైర్ అయ్యేటప్పుడు ఇస్తామనడం దారుణం. చంద్రబాబు తప్ప దేశంలో ఏ ప్రభుత్వం కూడా ఇలా చెప్పడం చూడలేదు. పైగా ఈ అమౌంట్‌ను పీఎఫ్ అకౌంట్ లో కూడా జమ చేస్తామని చెప్పకపోవడం దుర్మార్గం. ఇప్పుడు ఎంత బకాయి ఉందో ఆ మొత్తమే వడ్డీ కూడా లేకుండా 30 ఏళ్ల తర్వాత ఇస్తామని చెప్పడం ఉద్యోగులను దారుణంగా వంచించడమే. చంద్రబాబు తీసుకొస్తున్న ఇలాంటి కొత్త సంస్కృతితో ఉద్యోగుల జీవితాలు ఏమైపోతాయో ఆలోచించాలి. రిటైర్ అయిన ఉద్యోగుల డీఏల గురించి ఏమీ ప్రస్తావించడం లేదు.

**- పీఆర్సీ కమిషన్ ఊసే లేదు**

పీఆర్సీ కమిషన్ కాల పరిమితి ముగిసి ఇప్పటికే రెండేళ్ళ మూడు నెలలు గడిచిపోయింది. అయినా కొత్త పీఆర్సీ వేయలేదు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో పీఆర్సీ కోసం వేసిన కమిషన్‌ను కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడగానే, కమిషనర్ చైర్మన్‌తో రాజీనామా చేయించారు. తరువాత ఈరోజుకీ పీఆర్సీ కమిషన్ వేయడానికి కూడా చంద్రబాబుకి మనసు రావడం లేదు. ఈరోజు పీఆర్సీ కమిషన్ వేసినా దాని నివేదిక వచ్చి అమలు చేయడానికి కనీసం ఏడాది సమయం పడుతుంది. ఉద్యోగుల సంఘాల మీటింగ్‌లో పీఆర్సీ కమిషన్ వేస్తామని చెప్పకుండా తప్పించుకోవడం దుర్మార్గం కాదా? పీఆర్సీ వేయనప్పుడు ఐఆర్ ఇవ్వడం ఆనవాయితీ. కానీ రెండేళ్ళ మూడు నెలల కాలంలో ఐఆర్ కూడా ఇవ్వని దారుణ పరిస్థితిని చంద్రబాబు నేతృత్వంలో ఉద్యోగులు ఎదుర్కుంటున్నారు. కోవిడ్ వంటి పరిస్థితులున్నా సాకులు చెప్పి తప్పించుకోకుండా ఆరోజున వైయస్ జగన్ 23 శాతం పీఆర్సీ ఇచ్చి ఉద్యోగుల పక్షాన నిలిచారు. 27 శాతం ఇస్తామని చెప్పి 23 శాతమే ఇచ్చారని, ఇది రివర్స్ పీఆర్సీ అని ఆరోజున, ఎన్నికల సమయంలో కూడా చంద్రబాబు సహా కూటమి నాయకులు ప్రచారం చేసుకున్నారు. నాటి వైయస్సార్సీపీ ప్రభుత్వాన్ని హేళన చేసి మాట్లాడిన చంద్రబాబు అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా పీఆర్సీ ఎందుకు ఇవ్వలేదు. కనీసం కమిటీ కూడా వేయకపోగా వైయస్ జగన్ హయాంలో వేసిన కమిటీతో కుట్రపూరితంగా రాజీనామా చేయించారు.

**- రూ.34 వేల కోట్లకు ఉద్యోగుల బకాయిలు**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వైయస్ జగన్ ప్రభుత్వం దిగిపోయే నాటికి రూ.22 వేల కోట్లు ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలున్నాయని చంద్రబాబు గెలిచిన వెంటనే అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేశాడు. ఆ రూ.22 వేల కోట్లు దఫదఫాలుగా చెల్లిస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఉద్యోగుల ఓట్లతో గెలిచిన చంద్రబాబు, తీరా గెలిచాక వాటి ఊసే ఎత్తడం లేదు. చంద్రబాబు ఇచ్చిన శ్వేతపత్రంలో రూ.22 వేల కోట్లు బకాయిలు ఉన్నాయని చెప్పాడు. మొన్నటి ప్రెస్‌మీట్‌లో రూ.34 వేల కోట్ల అరియర్స్ ఉన్నాయని చెబుతున్నాడు. బకాయిలు చెల్లిస్తానని చెప్పి, ఏకంగా రూ. 12 వేల కోట్లు పెంచేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. ఇది మోసం కాదా? రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు ఏవైనా ఉంటే వెంటనే చెల్లిస్తారు. కానీ చంద్రబాబు మాత్రం 2027-28 లో 12 వాయిదాల్లో ఇస్తానని చెప్పడం వారిని వేధించడమే. పింఛన్ పై ఆధారపడి జీవించే వృద్ధులను కూడా వేధించడం న్యాయమా అని చంద్రబాబు ఆలోచించుకోవాలి. ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా కర్నాటక, తమిళనాడుతో పోల్చి చూపించి ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలి, ఉద్యోగుల జీతాలు తగ్గించుకోవాలని చంద్రబాబు హేళనగా మాట్లాడుతున్నాడు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు చేస్తున్న దుబారాను తగ్గిస్తే, ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గుతుంది. వాలంటీర్లకు జీతాలు పెంచుతానని చెప్పి, వారిని రోడ్డు పాలు చేశారు. సచివాలయ ఉద్యోగుల విషయంలోనూ కూటమి ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి మీకు అనవసరంగా జీతాలిస్తున్నామని సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి అనడం సరికాదు. పోలీసులకు 4 సరెండర్ లీవ్‌లకు గానూ ఒక్కదానికే అనుమతి ఇస్తూ, రెండు నెలల తరువాత రూ.105 కోట్లు విడుదల చేస్తాను అని చెప్పడం దారుణం. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని ఆదుకునేందుకు సీఎంగా వైయస్ జగన్ దానిని ప్రభుత్వపరం చేస్తే, దానిపైనా సీఎం చంద్రబాబు వక్రబాష్యం చెబుతున్నాడు.

# అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోండి

**-ఈ నెల 23తో ముగుస్తున్న గడువు**

**-మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ఈ నెల 23తో గడువు ముగుస్తోందని, ఇప్పటి వరకు అనధికార లేఅవుట్లు వేసిన వ్యక్తులు వెంటనే ఎల్.ఆర్.ఎస్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున సూచించారు. ఈ సందర్భంగా మంగళవారం కమిషనర్ మల్లికార్జున తన ఛాంబర్ లో ఏసిపి ఎం. చంద్రమ్మ, టిపిఓ అబ్దుల్ సత్తార్ లతో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. హిందూపురం పురపాలక సంఘ పరిధిలో దాదాపు 300 వరకు అనధికార లేఅవుట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు ఎల్ఆర్ఎస్ 3 కోసం 56 దరఖాస్తులు వచ్చాయన్నారు. మిగిలిన వ్యక్తులు ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోలేదన్నారు. ఆయా యజమానులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనధికార లేఅవుట్లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ పథకం సంబంధించిన గతంలో జారీ చేసిన జి.ఓ.యం. యస్.నెం. 10. యం. ఏ. యు. డి. (యం), తేదీ: 08-01-2020 ను జీఓను సవరిస్తూ జి. ఓ. యం. యస్. నెం. 134, యం. ఏ. యు. డి. (యం), తేదీ: 26-07-2025 ద్వారా అనధికార లేఅవుట్లను లేదా అందులో ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. వాటికి సంబంధించిన అర్హత 30.06.2025 లోపు రిజిస్టర్ అయిన ప్లాట్లు మాత్రమే రెగ్యులరైజ్ కు అర్హత ఉంటుందన్నారు. లేఅవుట్ లో కనీసం ఒక ప్లాట్ అప్పటికే క్రయవిక్రయాలు జరిగినట్లు ఉండాలని సూచించారు. అనధికార లేఅవుట్ల, ప్లాట్లు యజమానులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీని కోసం ప్రభుత్వం పలు రాయితీలు సైతం కల్పించిందన్నారు. దరఖాస్తు చేసుకొని అన్ని ఫీజులు చెల్లిస్తే 10 శాతం రాయితీ ఇవ్వడంతో పాటు ఓపెన్ స్పేస్, సివిల్ యు చార్జీలపై వర్తించదన్నారు. ఓపెన్ స్పేస్ అందుబాటులో లేక పోతే 50 శాతం రాయితీతో చెల్లించాల్సిన 14శాతంలో 7శాతం మాత్రమే చెల్లించాలన్నారు. వీటితో పాటు మరిన్ని రాయితీలను ప్రభుత్వం కల్పించిందన్నారు. అనుమతులు లేని లేఅవుట్ లో ఉన్న ఇంటి స్థలాల్లో జరిగే నిర్మాణాలకు పురపాలక సంఘం తరపున ఎటువంటి అనుమతులు ఇవ్వడం జరగదన్నారు. దీంతో పాటు అలాంటి వారిపై పురపాలక చట్టం మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీటికి సంబంధించిన పూర్తి సమాచారం కోసం మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళిక విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ను సంప్రదించాలని కమిషనర్ వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున



# దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి

## కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా హైదరాబాద్ లోని నివాసంలో, తన కుటుంబసభ్యులతో కలిసి దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. మంగళవారం ఉదయం తన నివాసంలో లక్ష్మిదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

# ఔషధ మొక్కల పెంపు.. ఉపాధి కోర్సులు

## విసితో చర్చించిన సీఈవో చంద్రశేఖర్



ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి(ఎస్వీయూ-తిరుపతి)

శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఔషధ మొక్కల పెంపు, హెర్బల్ చికిత్సలపై ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమో కోర్సుల ప్రారంభం దిశగా కసరత్తు మొదలైంది. ఈ మేరకు మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆవుల చంద్రశేఖర్ యూనివర్సిటీని సందర్శించారు. నూతన ఉపకులపతి ప్రొఫెసర్ టాటా నరసింహారావును కలిసి మర్యాదపూర్వకంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో విసితో పాటు ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు, బోటనీ విభాగం ప్రొఫెసర్లు ప్రొ. టి. విజయ, ప్రొ. జె. కామాక్షి, ఫైనాన్స్ ఆఫీసర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను చర్చించారు. విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే కోర్సుల ప్రారంభానికి వర్సిటీ అధికారులు సానుకూలతను వ్యక్తం చేశారు. రెండేళ్ల పీజీ కోర్సు, ఏడాది పీజీ డిప్లమా కోర్సులకు అవసరమైన సిలబస్ విషయం కూలంకషంగా చర్చించారు. ఎస్వీయూ ప్రాంగణంలో ఔషధ మొక్కల నర్సరీని పెంచడానికి రూ. 6.50 లక్షల నిధులను విడుదల చేసినట్లు బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ ప్రకటించారు. హెర్బల్ గార్డెన్ ఏర్పాటుకోసం తగిన ప్రతిపాదనలను పంపితే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించేందుకు వర్సిటీ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# జామియా మసీదు ముతవల్లిగా కెవిటి అస్లాం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం జామియా మసీద్ ముత్తవల్లిగా కేవీటి అస్లాం ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వక్ఫ్ బోర్డ్ ఇన్స్ పెక్టర్ గౌస్ మొద్దీన్ ఆధ్వర్యంలో జామియా మసీదు ముతవల్లిగా అస్లాం ఎంపికయ్యారని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా గౌస్ మొద్దీన్ మాట్లాడుతూ, అస్లాం 16 ఓట్లతో విజయం సాధించినట్లు తెలిపారు. త్వరలోనే జామియా మసీద్ పూర్తిస్థాయి కమిటీని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజీలు ముక్తియర్ ఆర్.మౌలానా, మాలిక్ మౌలానా, మాజీ ముత్తువల్లి, ఆర్ ఎం ఎస్ షఫీవుల్లా, సీఐ అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.



అస్లాంను అభినందిస్తున్న ముతవల్లిలు

# డి ఏ జీవో తక్షణం సవరించాలి - యుటిఎఫ్ డిమాండ్



ప్రజాభూమి, ధర్మవరం

ప్రభుత్వం జారీ చేసిన డిఏను తక్షణమే సవరించాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ధర్మవరం లోని యుటిఎఫ్ కార్యాలయంలో ప్రెస్ మీట్ లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు శిట్టిపి జయ చంద్రారెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక శాఖ జీవో నెంబర్ 60 ఉద్యోగులకు, జీవో నెంబర్ 61 పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఒక డి.ఏ ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో చర్చించే సందర్భంలో కనీసం ప్రస్తావనకు రాని అంశాలను డి ఏ జీవోలలో ప్రస్తావించడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా డి. ఎ. అరియర్స్ ను ఉద్యోగ విరమణ అనంతరం చెల్లిస్తామని చెప్పడం పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. సిపిఎస్ ఉద్యోగుల అరియర్స్ కు సంబంధించి ఈ జీవోలలో ఎక్కడ ప్రస్తావించలేకపోవడం సరికాదని తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి 2027 - 2028 ఆర్థిక సంవత్సరంలో 12 వాయిదాలలో బకాయిలు చెల్లిస్తామని చెప్పడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. నాలుగు పెండింగ్ డీ.ఏ.లను ఇవ్వవలసిన రాష్ట్ర ప్రభుత్వం ఒక డి. ఎ. మాత్రమే విడుదల చేసి ఆ డి.ఏ. చెల్లింపులు కూడా ఇంతటి గందరగోళానికి గురిచేయడం తగదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో 60, 61 లను తక్షణం సవరణ చేసి ఉద్యోగులకు డి.ఏ. అరియర్స్ వారి పిఎఫ్ ఖాతాలకు , సిపిఎస్ ఉద్యోగులు, పెన్షనర్లకు తక్షణం నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ నాయక్, ధర్మవరం పట్టణ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జింక హరికృష్ణ, సాయి గణేష్, యుటిఎఫ్ నాయకులు లక్ష్మయ్య, హెచ్. రామాంజనేయులు, నాగిరెడ్డి, ఆంజనేయులు, అమర్ నారాయణరెడ్డి, రాంప్రసాద్ ,బిల్లే రామాంజనేయులు, వెంకట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సురక్షా యాప్ తో స్కాన్ తర్వాతే మద్యం విక్రయాలు

## -ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఏపీ ఎక్సైజ్ శాఖ రూపొందించిన సురక్షా యాప్ ద్వారా బార్ కోడ్ ను స్కాన్ చేసిన తర్వాతే మద్యం విక్రయాలు జరపాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య బార్ అండ్ రెస్టారెంట్స్, మద్యం దుకాణదారులకు సూచించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య, ఏఈఎన్ ఎన్ ఫోర్స్ మెంట్ శ్రీరామ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్స్, మద్యం దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అమ్మకాలకు ఉన్న మద్యాన్ని సూరక్షా యాప్ ద్వారా స్కాన్ చేసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కల్తీ మద్యాన్ని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏపీ ఎక్సైజ్ సురక్షా మొబైల్ యాప్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ మొబైల్ యాప్ ద్వారా మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. విక్రయించే ప్రతి మద్యం సీసాను విధిగా స్కాన్ చేసి ఆ తర్వాతే విక్రయాలు చేయాలన్నారు. ఎక్కడ అయినా నకిలీ మద్యం అని అనుమానం వచ్చినప్పుడు, ఈ ఏపి ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్స్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే అసలైనదా, నకిలీదా అని తెలుస్తుందని, అనుమానం వస్తే వెంటనే యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని మద్యం సీసా పరిశీలన చేస్తే మద్యం బాటిల్ ఏ కంపెనీది, ఎక్కడ, ఎప్పుడు తయారు అయినది, అక్కడ నుండి ఏ మద్యం డిపో కు సరఫరా అయినది, అలాగే ఏ మద్యం దుకాణానికి సరఫరా అయింది తెలుస్తుందన్నారు. మద్యం కొనుగోలు దారులు ఖచ్చితంగా ఏపి ఎక్సైజ్ సురక్షా యాప్ ను డౌన్ లోడ్ చేసుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కల్తీ మద్యాన్ని విక్రయించినా, తయారు చేసినా పిడి యాక్టు కేసులను నమోదు చేస్తామన్నారు. దీంతో పాటు ఎవరైనా మద్యం తక్కువ ధరకు సరఫరా చేస్తామని వస్తే వారి వివరాలను అందించాలన్నారు. అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. అనంతరం రూరల్ మండలం తూమకుంట వద్ద ఉన్న చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బందికి కర్నాటక నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. విధులకు హాజరయ్యే సిబ్బంది సక్రమంగా విధులకు హాజరు కావాలన్నారు. విధుల్లో చురుకుగా ఉండి ప్రతిభ కనబరిస్తే ప్రశంస పత్రాలతో పాటు రివార్డులను అందిస్తామని తెలిపారు. వీరి వెంట స్థానిక సీఐ లక్ష్మి దుర్గయ్య, ఇతర సిబ్బంది పాల్గొన్నారు



# అమెరికా భారత్ పై విధించిన సుంకాలను విరమించుకోవాలి

**-ట్రంప్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిఐటియూ**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత్ అమెరికాకు పంపుతున్న వస్తువుల పైన 100 శాతం 150 శాతం పన్నులు విధించడం పట్ల భారతదేశంలోని వ్యవసాయ, వస్త్ర పరిశ్రమ, అక్వా పరిశ్రమ, వజ్ర పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయని, వెంటనే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను విరమించుకోవాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు జడ్పి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ లో నాయకులు నిరసన తెలిపి. ట్రంప్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఎగుమతి చేసే వస్తువులపైనా, ఉత్పత్తులపై అధిక శాతం సుంకాలను విధించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ప్రపంచ దేశాలను శాసిస్తూ పెత్తందారితనం చేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారతదేశంలో కూడా విషం కక్కుతున్నాడన్నారు. ఇది చాలదన్నట్లు అక్కడ చదువుకునే విద్యార్థుల పైన, ఉద్యోగాలు చేసే ఉద్యోగుల పైన ఇష్టానుసారంగా పన్నులు విధించి భారతదేశాన్ని తన చెప్పు చేతుల్లో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఇలాంటి చర్యలు ఇక చెల్లవని హెచ్చరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో చర్చించి ఇలాంటి చర్యలకు పాల్పడకుండా చూడాలని డిమాండ్ చేశారు. భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతి చేసే వస్త్రాలు, రొయ్యలు, చేపలు, వ్యవసాయ ఉత్పత్తులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను వెంటనే భారత ప్రభుత్వం ఖండించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ విఆర్ రాము, ప్రికాట్ బి స్పిన్నింగ్ మిల్ యూనియన్ కోశాధికారి నందీశ్వర, నాయకులు లక్ష్మయ్య, బైలప్ప, మారుతి, పరిగి మండలం సిఐటియూ కన్వీనర్ శివకుమార్, కెవిపిఎన్ జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధారెడ్డి, సిఐటియూ హిందూపురం పట్టణ కో కన్వీనర్ రామకృష్ణ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# జూదం ఆడితే కఠిన చర్యలు

## - ముగ్గురు అరెస్ట్ ...- రూ.10 లక్షలతో బైండోవర్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు జూదం పై ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు హిందూపురం డిఎస్పీ మహేష్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు హిందూపురం సబ్ డివిజన్ లో పలుచోట్ల జూదం జరుగుతుందని సమాచారం రాగా దాడులు కూడా నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా హిందూపురం మండలం చౌళూరు పంచాయితీ కారూడిపల్లిలో ముగ్గురు అరెస్ట్ చేసి రూ.10 లక్షలకు తహసిల్దార్ ఎదుట బైండోవర్ చేయించామని తెలిపారు. పరారైన వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని, జూదం ఆడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. జూదం ఆడడాన్ని వ్యసనంగా మార్చుకున్న వ్యక్తులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురయ్యే విధంగా చర్యలు ఉంటాయన్నారు. ఒక్కసారి జూదం ఆడుతూ పట్టుబడిన వారిని రూ. 10 లక్షలకు బైండోవర్ చేస్తే మరల తప్పు చేస్తే ప్రభుత్వానికి రూ.10 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని, లేనిపక్షంలో జైలుకు వెళతారని డి.ఎస్.పి మహేష్ స్పష్టం చేశారు. డివిజన్ వ్యాప్తంగా పేకాట జూదం పై ప్రత్యేకంగా ఉంచి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చంద్రబాబులో అప్పుడే ఓటమి భయం



**అందుకే 'వైకుంఠపాళి' ఆడొద్దంటూ ప్రజలతో మొర**

**అనంత ఎమ్మెల్యేల కనుసన్నల్లో ఎక్కడికక్కడ దోపిడీ రాజ్యం**

**అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దు**

**ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ చేయాలి**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**

**పామిడిలో 'కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం'**

**గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైవీఆర్ ఆధ్వర్యంలో 'రచ్చబండ'**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

"సాధారణ ఎన్నికలకు ఇంకా మూడున్నరేళ్లు ఉంది. కానీ అప్పుడే చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుంటోంది. అందుకే ఏ సమావేశం నిర్వహించినా వైకుంఠపాళి ఆడొద్దంటూ ప్రజలను వేడుకుంటున్నారు. ఏడాదిన్నరలోనే కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది'' అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజల పక్షాన వైఎస్ఆర్‌సీపీ పోరాటం చేస్తోందని, వైఎస్ జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి చంద్రబాబుకు గుబులు పట్టుకుంటోందన్నారు. గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మంగళవారం పామిడిలో కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం చేపట్టారు. ఇందులో భాగంగా కళ్యాణకట్టలో రచ్చబండ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలో తీసుకొచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో ఎంతో మంది ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారని తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్యానికి పెద్దపీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. వైసీపీ హయాంలో ప్రభుత్వ స్కూళ్లను బలోపేతం చేశామని, ఇంగ్లిష్ మీడియం తీసుకొచ్చామన్నారు. పేద పిల్లల చదువులకు అండగా ఉండడం కోసం 'అమ్మ ఒడి' పథకాన్ని అమలు చేశామన్నారు. రెండేళ్లు కోవిడ్ వెంటాడినా ఎక్కడా సంక్షేమ పథకాలు నిలిచిపోలేదని తెలిపారు. కరోనా సమయంలో ప్రైవేట్ ఆస్పత్రులు కూడా మూసేసిన పరిస్థితులు ఉండేవని, అలాంటి తరుణంలో ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేశామన్నారు. 2019 నాటికి రాష్ట్రంలో 11 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్యం, పేదలకు వైద్య విద్య చేరువచేయడం కోసం రూ.8 వేల కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారన్నారు. 2023–2024 నాటికే ఐదు మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యాయన్నారు. అసలు కళాశాలలే నిర్మించలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేశారని, కానీ ఇటీవల ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) ఈ కళాశాలల్లో పీజీ సీట్లు మంజూరు చేసిన విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలోనే పాడేరు, పులివెందుల కళాశాలలను కూడా పూర్తి చేసినట్లు చెప్పారు.

### టీడీపీ మద్దతుదారుల్లోనూ వ్యతిరేకత





ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై తెలుగుదేశం పార్టీ మద్దతు దారుల్లోనూ వ్యతిరే కత ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గత ఎన్నికల సమయంలో కూటమికి మద్దతు తెలిపిన వాళ్లు ఇప్పుడు చంద్రబాబు నిర్ణయా లను వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్‌సీపీ శ్రేణులు కోటి సంతకాల సేకరణను ఉద్యమంలా చేపట్టాలని, ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. నవంబర్ 20వ తేదీలోగా సంతకాల సేకరణ పూర్తి చేయాలని తెలిపారు. ఈనెల 28న నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ర్యాలీలను విజయవంత చేయాలన్నారు.

### గ్రామ స్థాయి నుంచి వైసీపీ బలోపేతం

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి సంస్థాగతంగా బలోపేతం చేస్తున్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమిస్తున్నట్లు చెప్పారు. వైసీపీలోని కార్యకర్తలంతా కుటుంబ సభ్యులేనని స్పష్టం చేశారు.

### ఎమ్మెల్యేల కనుసన్నల్లో దోపిడీ రాజ్యం

జిల్లాలో ఎక్కడ చూసినా ఎమ్మెల్యేల కనుసన్నల్లో దోపిడీ రాజ్యం కొనసాగుతోందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులు, అనుచరవర్గం డబ్బే పరమావధిగా వెళ్తున్నారని, ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారన్నారు. అధికార పార్టీ దౌర్జన్యాలకు ఎవరూ భయపడొద్దని స్పష్టం చేశారు. అంతకుముందుకు కోటి సంతకాల సేకరణ, పార్టీ సంస్థాగత నిర్మాణంపై పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి దిశానిర్దేశం చేశారు

# పోలీసు అమర వీరులకు ఘన నివాళి

- సేవా స్ఫూర్తి - సమాజ భద్రతకు ప్రతీకగా పోలీసుల త్యాగం
- మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి నరసింహా కిషోర్



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం అమరులైన పోలీసు సిబ్బందికి ఘన నివాళి అర్పిస్తూ రాజమహేంద్రవరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన పోలీస్ కమేమరేషన్ డే కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా పోలీసు అధికారి డి. నరసింహ కిషోర్ తదితరులు పాల్గొని అమరుల త్యాగాలకు పుష్పాంజలి ఘటించారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, "సమాజంలో శాంతి భద్రతలను కాపాడే కీలక బాధ్యత పోలీసులు నిర్వర్తిస్తున్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన 191 మంది అమరుల వీరోచిత సేవలను స్మరించుకోవడం గర్వకారణం. కుటుంబం కంటే ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే మీ సేవలు అమూల్యం. రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల పట్ల నిబద్ధతతో ఉంది," అని అన్నారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న లడక్ ప్రాంతంలో చైనా దాడుల సందర్భంగా సిఆర్పిఎఫ్ జవానులు ప్రాణత్యాగం చేశారు. ఆ సేవా స్ఫూర్తిని, వారి ప్రాణ త్యాగం ను స్మరించుకుంటూ నివాళులు అర్పించడం జరుగుతోందన్నారు. ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది ఆత్మ నిబద్ధతతో పనిచేయాలని, వారి కుటుంబ సభ్యుల సహకారం విలువైనదని గుర్తించాలి," అని తెలిపారు. సభాధ్యక్షులు ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, "దేశ భద్రత కోసం త్యాగం చేసిన అమరుల జ్ఞాపకార్థం నిర్వహించే ఈ కార్యక్రమం ప్రతి పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకం అన్నారు. మాదక ద్రవ్యాలు, సింథటిక్ డ్రగ్స్ వంటి సామాజిక సమస్యలను ఎదుర్కోవడంలో పోలీసు వ్యవస్థ మరింత కృషి చేయాలి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, అడిషనల్ ఎస్పీలు (అడ్మిన్) ఎన్.బి.ఎం. మురళి కృష్ణ, (లా అండ్ ఆర్డర్) ఏ.వి. సుబ్బరాజు, (ఏ ఆర్) ఎల్. చెంచి రెడ్డి, డీఎస్పీలు (ఎస్.బి) బి. రామకృష్ణ, (నార్త్ జోన్) వై. శ్రీకాంత్, (ఈస్ట్ జోన్) బి. విద్య, (సౌత్ జోన్) కిషోర్, (కొవ్వూరు) దేవకుమార్, (ఏ ఆర్) రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అమరులైన 191 మంది పోలీసుల పేర్లు చదివి వారికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి, ప్రత్యేక ఆహ్వానితులు, తదితరులు చివరగా స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు సమర్పించి గౌరవ వందనం సూచికగా నివాళులు అర్పించారు.



## హనుమంతుని తోకలా హంద్రీ-నీవా!

ప్రభుత్వాలు హంద్రీ-నీవా కాలువను హనుమంతుని తోకలా పెంచుకుంటూ పోతున్నాయే గాని,దాని లక్ష్యాన్ని,చేరుకోలేకపోతున్నాయి. పురాణాలలో హనుమంతు డు అతి బలాఢ్యుడు, తన తనకున్న అతీంద్రియ శక్తులతో ఎంత ఎత్తుకైనా పెరగగలడు,తన తోకను ఎంత పొడవైన పెంచగలడు,అయితే అతని దేహం ఎంత ఎత్తుకు పెరిగితే,అతని తోక ఎంత పొడవు పెరిగితే అంత బలంగా ఉండేవని, అందుకే అతను అనుకున్న లక్ష్యం నెరవేరేదని పురాణాలు చెబుతాయి.

అయితే హంద్రీ-నీవా ప్రాజెక్టు స్వరూపం,కర్నూలు జిల్లాలో గల హంద్రీ నదిని,చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం వద్ద గల నీవా నదిలోకి కలపడమే.అయితే ప్రభుత్వం మారినప్పుడల్లా పొడిగించుకుంటూ పోతున్నారు.మొదట బంగారుపాళ్యం నుండి కుప్పం,ప్రస్తుతం కుప్పం నుండి తిరుపతి జిల్లా కళ్యాణి డాం,వరకు,పొడిగిస్తున్నారు. కాలువను ఎంత దూరమైనా పొడిగించవచ్చు,కానీ దాని లక్ష్యం 6.25 లక్షల ఎకరాలకు సాగునీరు,33 లక్షల మంది జనాభాకు త్రాగునీరు,9 రిజర్వాయర్లు,300 చెరువులు నింపడం ఏదైతే ఉన్నదో అది నెరవేరాలంటే 75 టిఎంసిల నీరు వస్తే తప్ప సాధ్యం కాదు.

హంద్రీ-నీవా కేవలం వరద జలాలపై నిర్మించిన ప్రాజెక్టు, కనుక కృష్ణ గ్యారెంటీ వరదకాలం 60 రోజులలో 75 టీఎంసీ లు తెచ్చుకోగలగాలి, అయితే నేడు మూడు నెలలు గడుస్తున్నా 20 టీఎంసీలు కూడా తెచ్చుకోలేని పరిస్థితులలో,కాలవ పొడవు ను మాత్రం పెంచుకుంటూ పోవడం అంటే,నీళ్లు పారించడానికి కాదు కాంట్రాక్టర్లకు డబ్బులు పారించడానికే అని అర్థమైపోతుంది.

తాజాగా కూటమి ప్రభుత్వం తిరుపతి జిల్లాలోని కళ్యాణి డ్యాంకు కృష్ణా జలాలను తరలించేందుకు అవసరమైన పనులు చేపట్టడం కోసం 126.06 కోట్లతో అనుమతులు ఇచ్చి, హంద్రీ-నీవా రెండో దశ క్రింద నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి నారావారిపల్లె సమీపంలోని మూలపల్లి చెరువుకు, అక్కడనుండి నాలుగు గొలుసు కట్టు చెరువులను నింపి కళ్యాణి డాం కు తరలించే ఏర్పాటు చేసి,తిరుమలకు తాగునీరు, 1154.03 ఎకరాలకు సాగునీరు అందించడానికి, అని చెబుతున్న దాని వెనుక వారి అనుచర గణానికి లాభం చేకూర్చడం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. 2012లో ప్రారంభమైన మొదటి దశ ఆయకట్టుకే దిక్కులేకపోతే,రెండవ దశలో హనుమంతుని తోకలా పొడిగించు కుంటూ పోతున్న ఈ పథకానికి నీళ్లు ఎలా వస్తాయో చెప్పకుండా పనులు చేపట్టడం,కేవలం ప్రజలను మభ్యపెట్టి,తన అనుచర గణానికి ప్రభుత్వ ధనాన్ని దోచిపెట్టడమే.

**కె.వి రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు,**
**"వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక" అనంతపురం.**

## పురమిత్ర యాప్ ద్వారా మీ సమస్యను వెంటనే పరిష్కరించుకోవచ్చు : నగరపాలక కమిషనర్ ధ్యానచంద్ర



**ప్రజాభూమి ప్రతినిధి - విజయవాడ**

రాష్ట్ర ప్రభుత్వం పురమిత్ర యాప్ ని అందుబాటులోకి తెచ్చిందని, నగర ప్రజలు ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, నగరపాలక సంబంధిత సమస్యలను త్వరగా పరిష్కరించుకోవచ్చని, పురమిత్ర యాప్‌ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పురమిత్ర యాప్ ద్వారా ప్రజలు మున్సిపల్ సేవలు, ఫిర్యాదులు, పన్ను చెల్లింపులు, జనన, మరణ, వివాహ ధృవీకరణ పత్రాలు వంటి దాదాపు 122 పురపాలక సేవలు పొందవచ్చన్నారు. సమస్యలను ఫిర్యాదుతో పాటు ఫోటోలను కూడా అప్‌లోడ్ చేయవచ్చని తెలిపారు. వీది దీపాలు, చెత్త పేరుకుపోవడం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అంశాలపై ఫిర్యాదులు, సేవల కోసం దరఖాస్తు, వాటి పరిష్కార స్తితిని తెలుసుకోవానికి ట్రాకింగ్ కూడా ఉంటుందన్నారు. ఫిర్యాదులు, సేవల పరిష్కారానికి నిర్దేశిత గడువు ఉంటుందన్నారు. ఆస్తి పన్ను నీటి చార్జీలు, డి&ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, (డ్రైనేజి చార్జీలు, ఆస్తి పన్ను మ్యూటేషన్ ఫీజు, షాప్ లీజులు, అగ్రిమెంట్ ఫీజులు, అడ్వర్టైజ్మెంట్ ట్యాక్స్‌లను యాప్ ద్వారా ఇంటి వద్ద నుండే చెల్లించే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే వారం నుండి వార్డ్ సచివాలయాల వారిగా ప్రజలకు యాప్ డౌన్లోడ్, వినియోగంపై అవగాహన కల్లిస్తామని తెలిపారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ సాధించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ వీరోచిత పోరాటంతో 1943 అక్టోబర్ 21 న అధికారికంగా ప్రకటించుకున్న భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయం వద్ద అర్పిసి అధినేత మేడా శ్రీనివాస్ సారథ్యంలో అత్యంత ఘనంగా నేతాజీ సాధించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకను జరుపుకున్నారు. ముందుగా జాతీయ జండాను మేడా శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం భారతదేశం కోసం నేతాజీకి వెన్ను దన్నుగా నిలిచి ఆత్మ బలిదానానికి సిద్దపడిన యోధురాలు నీరా ఆర్యాను స్వాతంత్ర్యం అనంతరం భారతదేశం కోసం పాకిస్తాన్ జైల్లో చిత్రహింసలు అనుభవించి దేశం కోసం ప్రాణాలు విడిచిన రవీంద్ర కౌశిక్ లన స్మరించుకున్నారు. నేతాజీని స్ఫూర్తిగా తీసుకుని ఎందరో ఆత్మబలిదానాలతో సాధించుకున్న స్వాతంత్ర్యం దినం 1943,అక్టోబర్ 21 తేది అని , ఈ రోజునే నేతాజీ సారథ్యంలో అధికారికంగా భారతీయ పాలన అధికారం లోకి వచ్చిందన్నారు. ఈ రోజు భారతీయుల వీరోచిత పోరాటాలకు , నేతాజీ గుండె ధైర్యానికి బ్రిటిష్ పాలకులు భయపడి పారిపోయిన గొప్ప రోజు నేటి రోజు . అప్పటి కొంతమంది భారతీయ బ్రిటిష్ వారి మోచేతుల నీళ్లు త్రాగిన ఆ నాటి కాంగ్రెస్ అధినేతలు భారతీయుల ప్రాణ త్యాగాలతో నేతాజీ ప్రకంపనలతో సాధించిన స్వాతంత్రియాన్ని ఎలాగైనా మరుగున పెట్టాలి అని బ్రిటిష్ వారితో కుట్రలు సాగించి ఈ వీరోచిత దినం ను చరిత్ర పుటల్లో కనుమరుగయ్యే విధంగా కుట్రలు చేసారు . నేతాజీ పేరు బ్రిటిష్ వెన్నులో వణుకు పుట్టించిన కారణంగా ఆ నాటి కాంగ్రెస్ నేతలుగా వున్న గాంధీ - నెహ్రూ లే స్వాతంత్ర్యం భారతీయులకు రావటానికి కారణం అని బ్రిటిష్ వారి రికార్డులలో తప్పును ఒప్పుగా నమోదు చేయించారు . నేటికి సాధించు కున్నటువంటి స్వాతంత్ర్యం ను విస్మరిస్తు గాంధీ - నెహ్రూ లు ప్రకటించిన స్వాతంత్ర్య దినం ను వేడుకగా జరుపుకుంటున్నాము . సాధించుకున్నటువంటి స్వాతంత్ర్యం ను మరిచిపోతున్నాము. ఇక నుండి ప్రతి భారతీయుడు నేతాజీ సారథ్యంలో పూర్తి స్వేచ్ఛను సాధించుకున్న రోజు అక్టోబర్ 21 న స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోవాలని , ప్రభుత్వం కూడా ఈ వాస్తవ వీరోచిత చరిత్రను గుర్తించి స్వాతంత్ర్య వేడుక దినంగా ప్రకటించాలి. ఈ రోజునే సెలవు దినంగా ప్రకటించాలని, నేతాజీ స్ఫూర్తితో భారతీయులు అందరు దేశం కోసంమే బ్రతకాలి , దేశం కోసమే మరణించాలి అనే ఉగ్గు పాలను జన్మతః బిడ్డలకు తల్లిదండ్రులు ఊపిరిగా నింపాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. యావత్ అఖండ భారతదేశం లోనే తొలిసారిగా నేతాజీ సారథ్యంలో సాధించుకున్న వాస్తవ స్వాతంత్ర్య దినోత్సవాన్ని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరుపుకుంటున్నందుకు మిక్కిలి సంతోషంగా వుందని , ఈ ఘటన రాబోవు చరిత్ర పుటల్లో నిలిచిపోతుందని , ఈ వీరోచిత స్వాతంత్ర్య దినం 82 ఏళ్ల అననంతరం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి లో జరుపుకుంటున్న ఈ చారిత్రిక అంశం ప్రపంచ చరిత్రలో లిఖించ బడుతుందనటంలో ఏ మాత్రం సందేహమే లేదు . రాజకీయాలకు అతీతంగా ప్రతి భారతీయుడు ఈ గొప్ప దినం ను స్వాతంత్ర్య దినంగా ఆచరించాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మన భారత పౌరులను కోరారు . అనంతరం బ్రిటిష్ వారిని గజ గజ లాడించిన భారతీయ యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటం వద్ద గౌరవ అంజలి ఘటించి పౌర వందనాలు సమర్పించారు . వందేమాతర గీతాలాపనతో దేశ భక్తిని చాటుకున్నారు . దేశం కోసం బ్రిటిష్ వారితో అంతిమ పోరాటం సాగించి స్వేచ్ఛను ప్రసాదించిన ఆ మహా యోధుడు మరణం ఒక మిస్టరి. ప్రజల హృదయాల్లో నేటికి జీవించి ఉన్నటువంటి ఒక మహా నేత సుభాష్ చంద్ర బోస్ . యావత్ ప్రపంచంలోనే వుండరు . నేతాజీ వంటి మరో పోరాట యోధుడు నేటికి లేరని , నేతాజీ భారతీయుల ప్రతిష్టకు ఐ కాన్ కు మించిన ఐ కాన్ వంటివారు . భారతదేశ చరిత్రలో నేతాజీ తో పాటుగా ఎందరో దేశం కోసం ప్రాణాలు అర్పించి బ్రిటిష్ వాళ్ళను ప్రాణ భయంతో పారిపోయేలా చేసారని, ఆ నాటి కాంగ్రెస్ వాళ్ళ కుట్రలతో ఆ పోరాట యోధుల చరిత్రను , వారి పేర్లను చరిత్ర పుటల్లో లేకుండా చేసారు . ఆ నాడు బ్రిటిష్ వారు మన పౌరులపై ఆధిపత్యం చెలాయిస్తే , గాంధీ , నెహ్రూలు మతోన్మాద చర్యలకు అగ్గి రాజేసి బ్రిటిష్ వారి కుట్రలకు పరోక్షంగా సహకరించరనే ఆరోపణలు బలంగా ఉండేవి . నేతాజీ మరణం సహజం కాదనేది యదార్థం అని మెజార్టీ భారతీయుల విశ్వాసం అని ఆయన కన్నీటి పర్యాంతం అయ్యారు . అనంతరం పార్టి సెక్యులర్స్ , శ్రేణులు సాధించుకున్న స్వాతంత్ర్య దినోత్సవ దినం గొప్పతనంను స్మరించుకుని స్వీట్లు పంచుకున్నారు. భారతీయుల త్యాగాలను చర్చించుకున్నారు. ఈ చారిత్రిక భారత స్వాతంత్ర్య వేడుకలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ పెండ్యాల కామరాజు , కాసా రాజు , డి వి రమణమూర్తి , లంక దుర్గా ప్రసాద్ , బర్ల ప్రసాద్, ఎమ్ డి హుస్సేన్ , దుద్దే సురేష్ , వర్ధనపు శరత్ కుమార్ , వాడపల్లి జ్యోతిష్, గుడ్ల సాయి దుర్గా ప్రసాద్ , బసా సోనియా , కొల్లి సత్యనారాయణ, ద్వాదశి శ్రీనివాసరావు, కాకర ప్రసాద్ , దోషి నిషాంత్ , వల్లి శ్రీనివాసరావు, యఱ్ఱా బాల మురళి కృష్ణ , చల్లా సాంబశివరావు , ఖండవల్లి శ్రీనివాసరావు , కూరాకుల నాగమణి , మీసాల హైమావతి , మాసా అప్పాయమ్మ, నాగూరు దుర్గ , వాసంశెట్టి శిరీషా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనియున్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు


- కొత్తపేట నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని వినతి
- సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

రావులపాలెం - రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి పేషీలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మంగళవారం కలిశారు. కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి నిమిత్తం చేపట్టాల్సిన పలు కార్యక్రమాల గురించి ఆయనకు వివరించారు. ఆయా అభివృద్ధి పనులకు అనుమతులు, నిధులు మంజూరు చేయాలని కోరారు. సెంట్రల్ డెల్టాకు ఆయువుపట్టు, కోనసీమకు భాగ్య ప్రదాయిని అయిన లొల్ల లాకుల పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు. డివిజనల్ కార్యాలయాలైన ఆర్డీవో కార్యాలయం, డిఎల్డీవో కార్యాలయంతో పాటు పలు డివిజనల్ కార్యాలయాలు, కోర్టు భవనాలతో కూడిన కొత్తపేటలో డివిజనల్ ఆఫీసెస్ కాంప్లెక్స్ నిర్మాణానికి మార్కెట్ యార్డ్ కమిటీ స్థలాన్ని కేటాయించాలని కోరారు. కొత్తపేట తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. రావులపాలెం జాతీయ రహదారి నుంచి కోనసీమ తిరుమల వాడపల్లి వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఎమ్మెల్యే బండారు వినతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే బండారు తెలిపారు.

## చటర్జీ పురం ఆదివాసీలపై దాడులను ప్రజలంతా తీవ్రంగా ఖండించండి



- ఆదివాసుల తోటలను ధ్వంసం చేసి వారి ఇళ్లను కాల్చివేసిన నేరస్థులపై వెంటనే చర్యలు తీసుకోవాలి
- అడవి బిడ్డల కన్నీరు వారి కుటుంబాలను కాల్చక మానవు
- అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.. జనార్ధన్
- ఆదివాసీల తోటలను ధ్వంసం చేసి, వారి ఇళ్లను కాల్చివేసిన నేరస్తులను వెంటనే అరెస్టు చేయాలి

**ప్రజా భూమి ప్రతినిధి - అనకాపల్లి**

అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం ఎమ్ కే పట్నం రెవిన్యూ గ్రామం సర్వే నెంబర్ 139 లోని 10 ఎకరాల భూముల్లో చటర్జీపురానికి చెందిన ఆదివాసీలు తరతరాలుగా సాగు అనుభవంలో ఉన్నారు. వారు సాగు చేస్తున్నట్టుగా రికార్డులో కూడా గతంలో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. గత 2022 సంవత్సరం నుండి ఈ భూమిపై కన్నువేసిన కొయ్యూరు మండలం జిల్లా పరిషత్ సభ్యుడు వార నూకరాజు ఈ భూముల నుండి సాగులో ఉన్న ఆదివాసీలను తొలగించడానికి అనేక ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు. 2022లోనే ఆదివాసీలు వారాన నూకరాజు, బిక్కవోలు మండలం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మల్లిడి రామిరెడ్డి లపై నర్సీపట్నం కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో ఉంది. కేసు విచారణలో ఉంటుండగానే ఈ భూమిని మళ్లీడి రామిరెడ్డి నుండి కొనుగోలు చేసినట్టుగా వారా నుకరాజు రికార్డు సృష్టించాడు. రోలుగుంట మండలంలో తాసిల్దారుగా పనిచేసిన కొటారి వెంకటేశ్వరరావుకి పెద్ద ఎత్తున లంచాలు ఇచ్చి ఆదివాసిల పేర్లను రికార్డు నుండి తీయించి వేశాడు. 2023లో అదే ఆదివాసీలపై అదే కోర్టులో, అదే సర్వే నెంబర్లపై, మార్చి వేసిన రికార్డు చూపించి కొత్త కేసులు దాఖలు చేశాడు. అప్పటినుండి పదేపదే సాగులో ఉన్న ఆదివాసీలపై దాడులు చేస్తూ వస్తున్నాడు. 2023లో ఆదివాసీల పంటలను కిరాయి గుండాలతో దాడి చేయించి ధ్వంసం చేశాడు. దీనిపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. 2025 లో కూడా నర్సీపట్నం, గొలుగొండ, కొయ్యూరు మండలాల నుండి కిరాయి మనుషులను సేకరించి రెండోసారి ఆదివాసి పంటలను ధ్వంసం చేశాడు. రోలుగుంట పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి ఏడు వాహనాలను జప్తు చేశారు. ఈనెల 9వ తేదీన ఎమ్ కే పట్నం గ్రామంలో రోలుగుంట తాసిల్దార్ నిర్వహించిన విచారణలో పాల్గొని, వాస్తవాలు చెప్పడానికి ప్రయత్నం చేసిన అధికారులను బండ బూతులు తిట్టాడు. 10వ తేదీన 20 మంది గూండాలను తీసుకొని వచ్చి చటర్జీపురం ఆదివాసీలను బెదిరించి వెళ్ళాడు. ఈరోజు అందరూ పండగ సందర్భంగా ఎవరి పనులలో వారు ఉంటుండగా మధ్యాహ్నం 12 గంటలకి 200 మంది వరకు కిరాయికి గూండాలను, తన కుటుంబ సభ్యులను వేసుకొని వచ్చి ఇద్దరు ఆదివాసి రైతులు పెంచుకున్న 3 ఎకరాల అరటి తోటను పూర్తిగా ధ్వంసం చేశాడు. అంతేకాక రెండు ఇళ్ళను తగలబెట్టించాడు. ఈ మొత్తం విధ్వంసకాండలో పాల్గొన్న వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాము. ఆదివాసీల సాగు అనుభవంలో ఉన్న భూముల నుండి వారిని దౌర్జన్యంతో నెట్టివేసి, వాటిని స్వాధీనం చేసుకొని భారీ లాభాలకు అమ్ముకునే దళారీ ముఠాలు ఈరోజు పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. ఇందులో కొందరు గిరిజన ముసుగు వేసుకొని గిరిజనేతర భూమాఫియాకు ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. భూమి తప్ప మరే జీవనాధారం లేని ఆదివాసీలను బెదిరించి, దాడులు చేసి భూముల నుండి ఖాళీ చేయించడానికి అనకాపల్లి జిల్లాలో పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొందరు అవినీతిపరులైన రెవిన్యూ అధికారులు రికార్డులను రాత్రి మార్చేసి అలాంటి భూమాఫీయాకు తమ సహకారాన్ని అందిస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి జిల్లాలో ఉన్న ఆదివాసి సాగు రైతుల వివరాలను సాగుబడి రికార్డులో నమోదు చేయించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే జనార్దన్ విజ్ఞప్తి చేసారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh,Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677